సంపుటి 6, సంచిక 14

జనవరి 16-31, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్




భారత ఎన్నికల సంఘం

## సుసంపన్న ప్రజాస్వామ్యానికి బలమైన పునాది

ఒక మనిషి, ఒకటే ఓటు, ఒకటే విలువ అనే రాజ్యాంగబద్ధమైన సంకల్పంతో భారత ఎన్నికల సంఘం ప్రజా భాగస్వామ్యాన్ని, విశ్వాసాన్నికూడగట్టడం ద్వారా ప్రజాస్వామ్య ఆత్మను శక్తిమంతం చేస్తోంది.

ఇ-కాపీ కోసం



# 'వికసిత్ భారత్' సంకల్పం తప్పకుండా నెరవేరుతుంది

*ప్రతీ నెలా చివరి ఆదివారం నాడు ఆకాశవాణిలో ప్రసారం అయ్యే "మన్ కీ బాత్" కార్యక్రమం సమాజ సంక్షేమానికి చెందిన కీలకమైన అంశాలను ప్రజలతో చర్చించేందుకు చక్కని అవకాశం కల్పిస్తోంది. నూతన శక్తి, సరికొత్త ఆలోచనలు, అసంఖ్యాకమైన ఉత్తేజిత కథనాలతో "మన్ కీ బాత్" దేశ ప్రజలందరినీ అనుసంధానం చేస్తోంది. డిసెంబర్ 28వ తేదీన ప్రసారం అయిన 129వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2025 సంవత్సరంలో సాధించిన విజయాలపై చర్చించారు. 2026 సంవత్సరంలో "కొత్త ఆశలు, నూతన సంకల్పాలతో ముందుకు సాగేందుకు దేశం సిద్ధంగా ఉంది" అని కూడా ఆయన చెప్పారు.*

- **భారతీయులకు గర్వకారణం:** 2025 సంవత్సరం భారతీయులుగా గర్వపడే అనేక క్షణాలను మనందరికీ అందించింది. జాతీయ భద్రత నుంచి క్రీడా రంగం వరకు, సైన్స్ లేబరేటరీల నుంచి ప్రపంచంలోని భారీ వేదికల వరకు ప్రతీ చోటా భారత్ తనదైన బలమైన ముద్ర వేసింది.

- **ఆపరేషన్ సిందూర్:** ఈ ఏడాది "ఆపరేషన్ సిందూర్" ప్రతీ ఒక్క భారతీయునిలోనూ దేశం పట్ల గర్వాన్ని ఇనుమడింపచేసింది. నేటి భారతదేశం భద్రత విషయంలో రాజీ పడబోదన్న విషయం ప్రపంచం స్పష్టంగా వీక్షించింది. "ఆపరేషన్ సిందూర్" సమయంలో భరతమాతపై ప్రేమ, భక్తి భావాలకు సంబంధించిన చిత్రాలు దేశంలోని ప్రతీ మారుమూల ప్రాంతంలోనూ కనిపించాయి..

- **యాంటీ బయోటిక్స్:** ఐసిఎంఆర్ (భారత వైద్య పరిశోధనా మండలి) ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. న్యుమోనియా, యుటిఐ వంటి పలు వ్యాధులకు యాంటీ బయోటిక్స్ సమర్థవంతంగా పని చేయడంలేదని నిరూపితమైనట్టు ఆ నివేదికలో తెలిపింది. ప్రజలు యాంటీ బయోటిక్స్‌ను విచక్షణారహితంగా వినియోగించడమే ఇందుకు కారణమని స్పష్టం చేసింది. వాటిని వైద్యుల సలహాకు అనుగుణంగా మాత్రమే వినియోగించాలి.

- **యువజన శక్తి:** నేడు ప్రపంచం యావత్తు భారతదేశం వైపు ఎంతో ఆశతో చూస్తోంది. మనకు గల యువజన శక్తే ప్రపంచం అంత ఆశలతో భారత్ వైపు చూడడానికి పెద్ద కారణం. సైన్స్, నవకల్పనలు, టెక్నాలజీ వ్యాప్తి రంగాల్లో మనం సాధించిన విజయాలు ప్రపంచ దేశాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

- **స్మార్ట్ ఇండియన్ హాకథాన్ :** నేడు దేశంలో యువతకు తమ ప్రతిభను ప్రదర్శించగల అవకాశాలెన్నో ఉన్నాయి. యువత తమ సామర్థ్యాలు, ఆసక్తి మేరకు ప్రతిభను ప్రదర్శించగల అనేక వేదికలు సిద్ధం అవుతున్నాయి. అలాంటి వేదికల్లో ఒకటి "స్మార్ట్ ఇండియన్ హాకథాన్". ఆలోచనలను కార్యాచరణలో పెట్టడంలో ప్రతిభను ప్రదర్శించగల మరో మాధ్యమం ఇది.

- **సోలార్ ప్యానెల్ :** మోయిరంగ్‌థెమ్ సేఠ్ జీవించిన మణిపూర్‌లో భారీ విద్యుత్ సమస్య ఒకటుంది. దానికి పరిష్కారంగా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకోవాలంటూ మోయిరంగ్‌థెమ్ ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారం పుణ్యమా అని నేడు సోలార్ పవర్ వందలాది ఇళ్లకి అందుబాటులోకి వచ్చింది. నేడు పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం రూ.75,000 నుంచి 80,000 వరకు సహాయం అందచేస్తోంది.

- **కాశీ తమిళ సంగమం:** ఈ ఏడాది వారణాసిలో జరిగిన "కాశీ తమిళ సంగమం"లో తమిళం నేర్చుకోడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని కింద వారణాసిలోని 50కి పైగా పాఠశాలల్లో "తమిళం నేర్చుకో-తమిళ కరకలం" పేరిట ప్రత్యేక ప్రచారోద్యమం నిర్వహించారు.

- **పార్వతీ గిరి:** స్వాతంత్ర్య సమర యోధురాలు శ్రీమతి పార్వతీ గిరి శతజయంత్యుత్సవాలు ఒడిశాలో 2026 జనవరిలో జరుగుతున్నాయి. 16 సంవత్సరాల వయసులోనే ఆమె క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. పార్వతీ గిరి తన జీవితాన్ని సమాజ సేవకు, గిరిజన సంక్షేమానికి అంకితం చేశారు. ఆమె అనేక అనాథ శరణాలయాలు ఏర్పాటు చేశారు. స్ఫూర్తిదాయకమైన ఆమె జీవితం ప్రతీ ఒక్క తరానికి మార్గదర్శకంగా నిలుస్తుంది.

- **లేస్ కళ:** ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం జిల్లాకు చెందిన లేస్ కళ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నబార్డ్ ఉమ్మడిగా లేస్ కళలో నిష్ణాతులైన కళాకారులకు కొత్త డిజైన్లు నేర్పడంతో పాటు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాయి. వారికి కొత్త మార్కెట్లు అందుబాటులోకి తెస్తున్నాయి.

- **కచ్ రణోత్సవ్ :** ఈ ఏడాది కచ్ రణోత్సవ్ ఫిబ్రవరి 20 వరకు కొనసాగుతుంది. వైవిధ్యభరితమైన జానపద సంస్కృతి, జానపద సంగీతం, జానపద నృత్యాలు, హస్తకళలు ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. శ్వేత రాన్ ఆఫ్ కచ్ వీక్షణం ఒక అనుభూతిని అందిస్తుంది.

- **వికసిత్ భారత్:** "వికసిత్ భారత్" పట్ల తమ విజన్‌ను తెలియచేస్తూ ప్రజలు పంపే పలు సందేశాలు ప్రతీ నెలా నాకు చేరుతూ ఉంటాయి. ప్రజల నుంచి అందే సలహాలు, ఈ దిశలో వారి ప్రయత్నాలు చూస్తుంటే ఆ నమ్మకం మరింత పటిష్ఠం అవుతోంది. ఇలాంటి సందేశాలన్నీ నాకు అందడాన్ని బట్టి "వికసిత్ భారత్" తప్పనిసరిగా సాకారం అవుతుందనిపిస్తోంది. రోజురోజుకీ ఆ నమ్మకం మరింత శక్తిమంతంగా పెరుగుతోంది.

*మన్ కీ బాత్ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 14 | జనవరి 16-31, 2026



సంపాదకులు
**ధీరేంద్ర ఓఝూ**
**ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,**
**పత్రికా సమాచార కార్యాలయం,**
**న్యూఢిల్లీ**

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
**సంతోష్ కుమార్**

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
**పవన్ కుమార్**

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
**అఖిలేష్ కుమార్**
**చందన్ కుమార్ చౌదరి**

లాంగ్వేజ్ ఎడిటర్లు
**సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)**
**రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)**
**నదీమ్ అహ్మద్ (ఉర్దూ)**

సీనియర్ డిజైనర్
**ఫూల్ చంద్ తివారీ**

డిజైనర్స్
**అభయ్ గుప్తా**
**సత్యమ్ సింగ్**




13 భాషల్లో అందుబాటులో ఉన్న
'న్యూ ఇండియా సమాచార్'
చదవటానికి ఈ కింది లింక్ క్లిక్
చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను
చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...




**ముఖపత్ర కథనం**

భారత్ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు...అత్యంత శక్తిమంతమైనది కూడా. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే సర్వోన్నతం. పౌరుల ఓటు హక్కు ద్వారానే ఇది నిర్ణయం అవుతుంది. ఈ నేపథ్యంలో నిర్దిష్ట కాలపరిమితిలో ఓటర్ల జాబితాలు ప్రక్షాళన చేయడం లేదా విధానాలు, కార్యకలాపాల ద్వారా ఎన్నికల వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడం తప్పనిసరి. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి ప్రజాస్వామ్యాన్నిసాధికారం చేయడం, ఎన్నికల సంస్కరణల ద్వారా ప్రజాస్వామ్యాన్ని సుసంపన్నం చేయడం ఒక నిరంతర ప్రక్రియ. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో ప్రతిపాదించిన "ఒక వ్యక్తి, ఒకే ఓటు, ఒకటే విలువ" సిద్ధాంతమే నేటి, రేపటి సంస్కరణలకు పునాది. |10-29

**ప్రధానమంత్రి ప్రత్యేక వ్యాసం**




2025 సంవత్సరంలో సాధించిన విజయాలపై లింక్డ్ ఇన్ పోస్టులో తన భావాలను పంచుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ | 6-9




ఈశాన్యం నుంచే భారతదేశ భవిష్యత్తుకు నవోదయం వస్తుందని అస్సాం నేల నుంచి చెప్పిన పిఎం మోదీ... |38-40


**సంక్షిప్త సమాచారం.** |4-5

**ఎంఎన్ఆర్ఇజిఎ సరికొత్త రూపం : వికసిత్ భారత్-జి రామ్ జి బిల్లు.**
నూతన ఉపాధి హామీ బిల్లును ఆమోదించిన పార్లమెంట్. |30-33

**కుమార్తె సాధికారత : సుసంపన్న, అభివృద్ధి చెందిన భారత్.**
ఆడబిడ్డ జన్మ ఒక వేడుక, భారం కాదు. |34-35

**సాంప్రదాయిక ఔషధం : తీవ్ర అనారోగ్యాలకు ఒక పరిష్కారం.**
ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండో సదస్సులో పిఎం మోదీ ప్రసంగం. |36-37

**కేంద్ర కేబినెట్ నిర్ణయాలు : ఢిల్లీ మెట్రో మరింత విస్తరణ.**
మహారాష్ట్ర, ఒడిశాలలో కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు కూడా ఆమోదముద్ర. |41

**పశ్చిమ బెంగాల్ పురోగతికి కొత్త ఉత్తేజం**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రూ.3,200 కోట్ల విలువైన బహుమతులు అందించిన పిఎం మోదీ |42-43

**స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తిని అందించిన నేతాజీ**
పరాక్రమ్ దివస్ : కృతజ్ఞతాపూర్వకమైన జాతి అర్పించిన నివాళి |44-45

**ఆత్మ గౌరవం, ఐక్యత, సేవల చిహ్నం**
లక్నోలో రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను ప్రారంభించిన పిఎం మోదీ |46-47

**వీర్ బాల్ దివస్ : అసాధారణ సాహసం, ప్రతిభ చూపిన యువతకు సత్కారం**
పిఎం రాష్ట్రీయ బాల పురస్కారాలు ప్రదానం చేసిన రాష్ట్రపతి |48-49

**సురక్షిత, స్వచ్ఛ, బలమైన భవిష్యత్తుకు పునాది**
అణు ఇంధనం : శాంతి బిల్లు-2025కి పార్లమెంట్ ఆమోదం |50-52

**రాళ్లకు జీవం పోసిన కళాకారుడు**
నివాళి : ప్రఖ్యాత శిల్పి రామ్ వన్ జీ సుతార్ కన్నుమూత |53

**3 దేశాలు, ఒకటే సందేశం : సహకారం, అభివృద్ధి, విశ్వాసం**
జోర్డాన్, ఇథియోపియా, ఒమన్‌లలో పిఎం మోదీ పర్యటన |54-58

**వ్యక్తిత్వం : మునీశ్వర్ చంద్ర దావర్**
నిరుపేద రోగుల రక్షకుడు |59

**ప్రపంచ పుస్తక ప్రదర్శన : సైనికుల శౌర్యం, జ్ఞానానికి సత్కారం**
పిఎం యువ మెంటర్‌షిప్ పథకం మూడో దశ కోసం 43 మంది యువ రచయితల ఎంపిక |60



**Published & Printed by :** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Printed at :** JK Offset Graphics Pvt. Ltd., B-278, Okhla Ind. Area Phase-I, New Delhi-110020.
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail :** response-nis@pib.gov.in, **RNI No. :** DELTEL/2020/78829

# సంపాదకీయం...

# జాతీయ ఓటర్ల దినోత్సవం
## సజీవ ప్రజాస్వామ్య శక్తి

**నమస్కారం,**

భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సమయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చారిత్రక ప్రసంగం చేస్తూ ప్రాచీన కాలం నుంచి భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ ఏ విధంగా వికసించిందో వివరించారు. మనది ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం కావడంతో పాటు అత్యంత వైవిధ్యభరితమైనది, సరికొత్తది, సమ్మిళితమైనది, సునిశితమైనది కావడం 140 కోట్ల మంది పౌరులకు గర్వకారణం. మన రాజ్యాంగంలోని ఈ స్వభావం దేశంలో జరిగే ఎన్నికల్లో ప్రతిబింబిస్తుంది. దేశంలో స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో నిజాయతీగా ఎన్నికలు నిర్వహించడం భారత ఎన్నికల సంఘం రాజ్యాంగ విధి. ఏడు దశాబ్దాలకు పైబడిన ప్రయాణంలో ఈ బాధ్యతను అది ఎంతో విజయవంతంగా నిర్వర్తించింది. భారతదేశాన్ని గణతంత్రంగా ప్రకటించడానికి ఒక్క రోజు ముందే ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేయడాన్ని బట్టి దాని ప్రాధాన్యత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. ఓటు హక్కు సర్వోన్నతమైనదిగా నాడు డాక్టర్ అంబేద్కర్ భావించారు.

ఓటు హక్కు అనేది దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది గనుక ఏ ప్రజాస్వామ్యంలో అయినా దానికి అత్యున్నత పవిత్రత ఉంటుంది. అందుకే ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు మెరుగుపరచడం తప్పనిసరి. అందుకు అనుగుణంగా ఓటర్ జాబితాను క్రమం తప్పకుండా నవీకరిస్తూ ప్రక్షాళన చేయడం కూడా అవసరం.

76 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నికల సంఘం సంస్కరణల అమలులో కీలక పాత్ర పోషించింది.టెక్నాలజీని వినియోగించడం ద్వారా వ్యవస్థను ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేస్తూ ఓటింగ్పై ప్రజా చైతన్యాన్ని పెంచింది. అందుకే ప్రపంచంలోని పలు దేశాలు నేడు భారత ఎన్నికల వ్యవస్థ, నిర్వహణ నుంచి పాఠాలు నేర్చుకుంటున్నాయి. భారత ప్రజాస్వామ్యం ప్రపంచ సమాజానికి నూతన ప్రమాణాలు నెలకొల్పుతూ ఉంది. ఈ ప్రయాణంలో అటు భారతీయ ఓటర్లు, ఇటు ఎన్నికల సంఘం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం, ప్రామాణికతలో కొత్త బెంచ్మార్కు నెలకొల్పుతున్నారు. భారత ఎన్నికల సంఘం నిర్భీతిగా పని చేస్తూ, నిష్పాక్షిక నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ. మన ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్యాన్ని సంరక్షించే సంస్థగా కూడా చెప్పవచ్చు.

జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం ఒక ప్రత్యేక సందర్భంతో అనుసంధానమై రావడం యాదృచ్ఛికమే. అదే రోజున అంతర్జాతీయ ప్రజాస్వామ్య, ఎన్నికల సహాయక సంస్థ సభ్య దేశాల కౌన్సిల్ (ఇంటర్నేషనల్ ఐడియా) అధ్యక్ష పదవిని భారత్ చేపడుతోంది. ఇది మనకి ఒక పెద్ద విజయం. ఈ నేపథ్యంలో స్వతంత్ర భారతదేశంలో ఎన్నికల సంఘం ప్రయాణాన్ని ఈ సంచికలో కవర్ స్టోరీగా ప్రచురిస్తున్నాం.

వ్యక్తిత్వ విభాగంలో పేద రోగుల సంరక్షకుడు మునీశ్వర్ చంద్ర దావర్ గురించి చదవండి. అణు ఇంధనానికి సంబంధించిన శాంతి బిల్లు-2025; వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (విబి- జీ రామ్ జీ) బిల్లు, 2025; ప్రఖ్యాత శిల్పి రామ్ వన్జీ సుతార్కు నివాళి, కేంద్ర కేబినెట్ నిర్ణయాలు ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు. అంతే కాదు...2025 ఏ రకంగా సంస్కరణల సంవత్సరం అన్న అంశంపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వ్యాసం, రాష్ట్ర ప్రేరణా స్థల్ ప్రారంభంతో సహా గత 15 రోజుల్లో ఆయన పాల్గొన్న వివిధ కార్యక్రమాల వివరాలు కూడా ఈ సంచికలో ఉన్నాయి.

ఇక లోపలి కవర్ పేజీపై మన్ కీ బాత్, వెనుక కవర్ పేజీపై రామ్సార్ స్థలాలుగా ప్రకటించిన రాజస్థాన్లోని అల్వార్ సమీపంలో ఉన్న సిలిసేర్ సరస్సు, ఛత్తీస్గఢ్లో బిలాస్పూర్ సమీపంలో ఉన్న కోప్రా జలాశయ వివరాలు ప్రచురించాం.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***

(ధీరేంద్ర ఓఝా)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్




### నేను డిజిటల్ వెర్షన్ అనుసరిస్తూ ప్రతీ వ్యాసం ఆసక్తిగా చదువుతాను

నా పేరు రాము వర్మ. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్‌లో ఎంఏ పూర్తి చేశాను. నేను న్యూ ఇండియా సమాచార్ పత్రికను డిజిటల్‌గా చదువుతూ ఉంటాను. ప్రతీ ఒక్క వ్యాసం ఎంతో జాగ్రత్తగా చదువుతాను. అది అద్భుతమైన పత్రిక అని నేను గ్రహించాను. దీని ద్వారా ఎప్పటికప్పుడు తాజా సమాచారం నాకు అందుతూ ఉంటుంది.

**bjpramu27@gmail.com**

### మహిళా సాధికారతలో ఎనలేని వేగంతో దేశం స్వయం-సమృద్ధం అవుతోంది

ఇంధనం, ఆరోగ్యం, ఇన్నోవేషన్, వ్యవస్థాత్మక సంస్కరణలు వంటి రంగాల్లో కేంద్రప్రభుత్వం విశేషమైన కృషి చేస్తూ ఉండడం భారతీయులందరికీ గర్వకారణం. ఈ కృషి దేశాన్ని స్వయం-సమృద్ధం చేస్తోంది. జాతీయ భద్రత, మహిళా సాధికారతలో వేగవంతమైన పురోగతి చోటు చేసుకుంటోంది. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం కావాలన్న సంకల్పంతో దేశం పురోగమిస్తోంది. ప్రతీ పక్షం రోజులకు ఒకసారి తాజా సమాచారం అందిస్తున్నందుకు న్యూ ఇండియా సమాచార్‌కు ధన్యవాదాలు.

**bhagwan.sel@gmail.com**

### అత్యంత విశ్వసనీయ సమాచారం అందుతోంది

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక క్రమం తప్పకుండా అందుకుంటున్నాను. ఇతరత్రా ఎక్కడా లభించని అత్యంత కచ్చితమైన సమాచారం న్యూ ఇండియా సమాచార్ అందిస్తోంది. పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులకు న్యూ ఇండియా సమాచార్ ఎంతో ఉపయోగకరమైన పత్రిక. దీని డిజైన్ కూడా చాలా ఆకర్షణీయంగా ఉంది.

**-సంజయ్ మాలవీయ**
**akhiri.aghat@gmail.com**

### ప్రభుత్వ పథకాల్లో ప్రతీ కోణాన్ని వివరిస్తుంది

నా పేరు కుమార్ చెల్లప్పన్. మాది కేరళ. నేను ఒక జర్నలిస్టుని. న్యూ ఇండియా సమాచార్ క్రమం తప్పకుండా చదువుతూ ఉంటాను. భారత ప్రభుత్వ పథకాల గురించిన సమగ్ర సమాచారం ఈ పత్రికలో ఉంటుంది. భారతదేశ పురోగతిపై ఇది విశ్వాసాన్ని పునరుద్ధరింపచేస్తుంది. మనకు గల పరిజ్ఞానాన్ని మరింతగా పెంచే బహుముఖీన సమాచారం ఈ పత్రిక అందిస్తుంది.

**kumarchellappan@gmail.com**

### కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పథకాల గురించిన సమాచారం అందుకోగలుగుతున్నాను

నేను కోచిలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్నాను. చాలా కాలం నుంచి న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదువుతున్నాను. ఈ పత్రిక ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పథకాలకు సంబంధించి తాజా సమాచారం తెలుసుకోగలుగుతున్నాను.

**advsreenaths@gmail.com**

**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నెం-1077, సూచన భవన్, CGO కాంప్లెక్స్, న్యూఢిల్లీ -110003**
**e-Mail: response-nis@pib.gov.in**

*ప్రతి శనివారం-ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి 3:15 వరకు ఆల్ ఇండియా రేడియో FM గోల్డ్‌లో న్యూ ఇండియా సమాచార్ వినడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి.*

## సంక్షిప్త సమాచారం




### సరికొత్త రూపంతో ఆవిష్కరించిన తొలి జెన్ జడ్ పోస్టాఫీస్

భారతదేశంలో పోస్టాఫీసుల స్వరూపం పూర్తిగా మారిపోతోంది. జెన్ జడ్ పోస్టాఫీసులే ఈ మార్పునకు చక్కని ఉదాహరణ. ఈ కార్యాలయంలో తపాలా సేవలు యువతరానికి ఆకర్షణీయమైనవిగాను, నవ్య అనుభూతిని కల్పించేవిగాను ఉంటాయి. ఇక్కడ విద్యార్థులు లేఖలు, పార్శిళ్లు,స్పీడ్ పోస్ట్ పంపించుకోవడం మాత్రమే కాదు... ఉచిత వై-ఫై, క్యుఆర్ కోడ్ ఆధారిత బుకింగ్ వంటి డిజిటల్ సేవలతో అనుసంధానం కాగలుగుతారు. కేఫ్ తరహాలో ఉండే ఇంటీరియర్లు, క్యుఆర్ కోడ్ ఆధారిత చెల్లింపులు, ఆధునిక వసతులతో భారత తపాలా శాఖ జెన్ జడ్ పోస్టాఫీసులను యువతరం అభిరుచులు అర్థం చేసుకుని వారి కోర్కెలకు దీటుగా తీర్చిదిద్దింది.

దేశవ్యాప్తంగా విభిన్న కళాశాలల ప్రాంగణాల్లో జెన్ జడ్ థీమ్ తో ఆధునిక పోస్టాఫీసులు ప్రారంభించేందుకు ఒక ప్రాజెక్టును చేపట్టింది. ఈ క్రమంలో తొలి పోస్టాఫీసును ఐఐటి, ఢిల్లీ ప్రాంగణంలో ప్రారంభించారు. ఇక్కడ విద్యార్థులకు వై-ఫై, క్యుఆర్ కోడ్ ఆధారిత బుకింగ్ సదుపాయం, గ్రాఫిటీ ఆర్ట్, స్మార్ట్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. సరికొత్త, ఉత్సాహవంతమైన వాతావరణంలో పోస్టల్ సేవలతో ఈ పోస్టాఫీసులు యువతరాన్ని అనుసంధానం చేస్తాయి. అత్యాధునిక సదుపాయాలతో కూడిన ఇలాంటి పోస్టాఫీసులను ఇప్పటికే ఢిల్లీ విశ్వవిద్యాలయం, ఐఐటి గాంధీనగర్, ఎయిమ్స్-వాయుపూర్లలో తెరిచారు. త్వరలోనే సాంప్రదాయాన్ని, టెక్నాలజీని నిరంతరాయంగా అనుసంధానం చేస్తూ మరో 46 కళాశాల ప్రాంగణాల్లో ఇలాంటి పోస్టాఫీసులు ప్రారంభించనున్నారు.

### ఎర్ర రోడ్లు, హరిత లక్ష్యం : దేశంలోనే తొలి టేబుల్-టాప్ రెడ్ మార్కింగ్



దేశంలో హైవే నెట్వర్క్ వేగంగా విస్తరిస్తోంది. ఇందుకు దీటుగా కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ అధీనంలోని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏ ఐ ) మౌలిక వసతుల అభివృద్ధిని పునర్నిర్వచిస్తోంది. ఇందులో భాగంగానే మధ్యప్రదేశ్లోని వీరాంగనా దుర్గావతి టైగర్ రిజర్వ్ మీదుగా సాగే జాతీయ రహదారి-45పై సునిశితమైన ఘాట్, అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులు అధికంగా సంచరించే 25 అండర్ పాస్ల మీదుగా పోయే 12 కిలోమీటర్ల నిడివిలో రోడ్డు భద్రతా చర్యగా టేబుల్-టాప్ రెడ్ మార్కింగ్ చేశారు. తద్వారా రోడ్ ఇంజనీరింగ్..మానవ భద్రత, వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో దేనితోనూ రాజీ పడకుండా అన్నింటి మధ్య సమతూకాన్ని ఏ విధంగా సాధించవచ్చునన్నది నిరూపించింది. ఎన్ హెచ్ ఏ ఐ తీసుకున్న ఈ చొరవతో ఎన్ హెచ్-45 దేశంలోని తొలి వన్యప్రాణి-రక్షణ గల హైవేగా రూపాంతరం చెందింది.

దుబాయ్లోని షేక్ జయేద్ రోడ్డు స్ఫూర్తితో ఎన్ హెచ్ ఏ ఐ ఒక జాతీయ రహదారిపై దేశంలోనే తొలిసారిగా టేబుల్-టాప్ రెడ్ మార్కింగ్ చేసింది. ప్రమాదకరమైనవిగా ప్రత్యేకంగా గుర్తించిన జోన్లలో రోడ్డు ఉపరితలంపై థెర్మోప్లాస్టిక్ రెడ్ లేయర్ను 5 ఎంఎం మందంలో వేశారు. ప్రకాశవంతంగా కనిపించే ఈ ఎర్ర చారలున్న మార్గంలోకి రాగానే తాము వేగ నియంత్రణ గల, వన్యప్రాణి సంరక్షిత కారిడార్లోకి ప్రవేశించామన్న సంకేతం డ్రైవర్లకు అందుతుంది. ఈ ప్రాంతంలో ఉపరితలం కొద్దిగా పైకి లేచి ఉండడంతో పాటు శ్రవణ సంకేతాలు కూడా ఇవ్వడం వల్ల డ్రైవర్లు వాహనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడానికి, సడెన్ బ్రేక్లను నివారించేందుకు వాహన వేగాన్ని సహజసిద్ధంగానే తగ్గిస్తారు.

## భారీ విజయం...

## అత్యంత బరువైన ఉపగ్రహ ప్రయోగం

ఇటీవల మన దేశం నిర్వహించిన ఎల్‌వీఎం3-ఎం6 ఉపగ్రహ ప్రయోగం భారత అంతరిక్ష కార్యక్రమం చరిత్రలోనే అతి పెద్ద విజయం. ఈ ఎల్‌వీఎం3-ఎం6-బ్లూ బర్డ్ బ్లాక్-2 ఒక వాణిజ్య ప్రయోగం. భారత భూభాగం నుంచి ఇంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించి, దిగువ అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టడం ఇదే ప్రథమం. అమెరికాకు చెందిన ఈ "బ్లూ బర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహం" ఆ సిరీస్‌లోని నవతరం ఉపగ్రహాల్లో మొదటిది. అది అంతరిక్షం నుంచి మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను నేరుగా మొబైల్ ఫోన్లకు అందచేస్తుంది. దీన్ని అంతరిక్షంలోకి పంపిన భారతీయ ఉపగ్రహ వాహక నౌక బరువు 640 టన్నులు కాగా ఎత్తు 43.5 మీటర్లు. ఇది 4,200 కిలోల బరువున్న పేలోడ్‌ను జియో స్టేషనరీ ట్రాన్స్‌ఫర్ కక్ష్యలోకి మోసుకుపోగలుగుతుంది. ఇది ఎల్‌వీఎం3 శ్రేణిలో ఆరో రాకెట్. ఇంతకు ముందు ఈ రాకెట్ చంద్రయాన్-2, చంద్రయాన్-3 ప్రయోగాలను; రెండు వన్ వెబ్ మిషన్లను విజయవంతంగా ప్రయోగించింది.

ఈ ప్రయోగం అనంతరం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఒక సందేశం ఇస్తూ "ఈ ఎల్‌వీఎం3-ఎం6 విజయం భారత అంతరిక్ష యాత్రలో ఒక గర్వకారణమైన క్షణం. ఇప్పటి వరకు భారత భూభాగం నుంచి ప్రయోగించిన అతి బరువైన ఉపగ్రహం ఇదే. ఈ ప్రయోగంలో భాగంగా ఎల్‌వీఎం3-ఎం6 అమెరికాకు చెందిన బ్లూ బర్డ్ బ్లాక్-2ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇది భారీ ఉపగ్రహాల ప్రయోగంలో భారతదేశం శక్తిని పటిష్ఠం చేస్తుంది. వాణిజ్యపరంగా ఉపగ్రహాల ప్రయోగ మార్కెట్లో భారతదేశం సామర్థ్యాలను మరింత పెంచుతుంది. ఈ విజయం మన ఆత్మనిర్భర్ భారత్ ప్రయత్నాలకు కూడా లభించిన విజయం. కష్టించి పని చేసే మన అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు హృదయపూర్వక అభినందనలు. అంతరిక్ష రంగంలో భారతదేశం నిరంతరాయంగా నూతన శిఖరాలు అధిరోహిస్తూనే ఉంది" అని పేర్కొన్నారు.




"ప్రగతి" 50వ సమావేశం

## రూ.85 లక్షల కోట్ల విలువ గల ప్రాజెక్టుల్లో వేగం పెంచిన ప్రగతి



**గత దశాబ్ది కాలంలో భారతదేశం పాలనా సంస్కృతిలో విశేషమైన పరివర్తన సాధించింది. సకాలంలో నిర్ణయాలు తీసుకుని, సమర్థవంతమైన సమన్వయం సాధించి, జవాబుదారీతనాన్ని నిర్దేశించినట్టయితే ప్రభుత్వ పనితీరులో వేగం సహజసిద్ధంగానే పెరుగుతుంది. దీని ప్రభావం పౌరుల జీవితాల్లో నేరుగా కనిపిస్తుంది.**

**నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

నవభారతంలో ఇక ప్రాజెక్టులు జాప్యం కావడం లేదా పట్టాలు తప్పడం జరగదు. నిర్దేశిత గడువు కన్నా ముందుగానే అవి పూర్తవుతాయి. ఈ కృషిలో భాగంగానే క్రియాశీల పరిపాలన, సకాలంలో ప్రాజెక్టుల అమలు కోసం ఏర్పాటు చేసిన ఐసిటి ఆధారిత బహుళ నమూనా వేదిక ప్రగతి 50వ సమావేశానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ డిసెంబర్ 31వ తేదీన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అయిదు రాష్ట్రాల్లో రూ.40,000 కోట్లకు పైబడిన విలువ గల 5 కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. గత దశాబ్ది కాలంలో రూ.85 లక్షల కోట్ల పైబడిన విలువ గల ప్రాజెక్టుల వేగం పెంచడానికి ప్రగతి సహాయపడింది. 2014 సంవత్సరంలో ఏర్పాటైన నాటి నుంచి ప్రగతి 377 ప్రాజెక్టులను సమీక్షించింది. ఈ ప్రాజెక్టుల అమలుకు అవరోధంగా ఉన్న 3,162 సమస్యలను గుర్తించగా 2,958 సమస్యలను (94%) పరిష్కరించారు. తద్వారా ప్రాజెక్టుల అమలులో జాప్యాలు తగ్గించడంతో పాటు వ్యయాల పెరుగుదలను, సమన్వయ వైఫల్యాలను కూడా నిలువరించింది. భారతదేశం వేగంగా పురోగమిస్తున్న కొద్ది ప్రగతి ఆవశ్యకత కూడా మరింతగా పెరిగిందని పిఎం మోదీ అన్నారు. సంస్కరణల వేగాన్ని కొనసాగించేందుకు, అమలును శక్తిమంతం చేసేందుకు ప్రగతి తప్పనిసరి. సర్వసమగ్రమైన, భవిష్యత్-సంసిద్ధతతో కూడిన పాఠశాల విద్యకు పిఎం-శ్రీ పథకం జాతీయ స్థాయి ప్రమాణం కావాలని ప్రధానమంత్రి శ్రీ మోదీ పేర్కొన్నారు. ఫలితాల ఆధారితంగాను, మౌలిక వసతులే ప్రధానంగాను దీని అమలు ఉండాలి. పిఎం-శ్రీ పథకాన్ని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. ప్రగతి తదుపరి దశ కోసం పిఎం మోదీ "సరళంగా సంస్కరించండి, ఫలితం సాధించే లక్ష్యంతో పని చేయండి, ప్రభావవంతమైన పరివర్తన తీసుకురండి" అనే మంత్రాన్ని ఉపదేశించారు. ●



# 2025 సంస్కరణల సంవత్సరం

*అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్న సంకల్పం సాకారం చేసుకునే బాటలో పయనిస్తున్న భారత్ 2025 సంవత్సరంలో విశేషమైన విజయాలు సాధించింది. 2025 సంవత్సరం సాంస్కృతిక పునరుజ్జీవాన్ని వీక్షించింది. ఆర్థిక రంగానికి కొత్త ఉత్తేజం అందించింది. వ్యవసాయ పురోగతి, మహిళా సాధికారత; పేదలు, యువత అభ్యున్నతి; సైన్స్‌లో పురోగతి, సాగరతీర అభివృద్ధి, అంతర్గత భద్రత సాధించింది. ప్రపంచ యవనికపై కొత్త గుర్తింపు పొందింది. 2025 సంవత్సరంలో అభివృద్ధి వారసత్వంగా, జాతి నిర్మాణం మార్గదర్శక సిద్ధాంతంగా లభించాయి. 11 సంవత్సరాల నిరంతర అభివృద్ధి అనంతరం 2025 సంవత్సరంలో విశేషమైన సంస్కరణలు చోటు చేసుకున్నాయి. ఈ సంవత్సరం సాధించిన విజయాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లింక్డ్ ఇన్‌లో ప్రచురించిన వ్యాసంలో వివరించారు...*

ప్రపంచం దృష్టిని ఆకర్షించే కేంద్రంగా దేశం మారింది. ప్రజల నవ్య దృక్పథమే ఇందుకు కారణం. నేడు ప్రపంచం యావత్తు ఒక రకమైన ఆశ, విశ్వాసంతో భారతదేశాన్ని చూస్తోంది. విభిన్న రంగాల్లో చోటు చేసుకున్న, జాతి వృద్ధి సామర్థ్యాన్ని ఉత్తేజితం చేసే నవ తరం సంస్కరణల అండతో భారతదేశం పురోగతిలో అందుకున్న వేగాన్ని ప్రపంచం ప్రశంసిస్తోంది. భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్ ఎక్కిందని నేను పలువురితో చెబుతూ ఉంటాను.

ఈ ఎక్స్‌ప్రెస్‌కు ప్రధాన చోదకశక్తి మన జనాభా.. ప్రత్యేకించి యువతరం, ప్రజల్లోని అసాధారణ సంకల్ప బలం.

గత 11 సంవత్సరాల్లో ఏర్పడిన పునాదిని ఆసరా చేసుకుని, జాతీయ స్థాయిలో నిరంతర ఉద్యమంగా చేపడుతున్న సంస్కరణలను మరింత ముందుకు నడిపిస్తున్న సంవత్సరంగా 2025 సంవత్సరం ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది. మేం సంస్థలను ఆధునీకరించాం. పాలనను సరళం చేశాం. దీర్ఘకాలిక, సమ్మిళిత వృద్ధికి పునాదులు పటిష్ఠం చేశాం.

మరింత పెద్దదైన ఆకాంక్ష, వేగవంతమైన అమలు, మరింత లోతైన పరివర్తన లక్ష్యంతో మేం నిర్ణయాత్మకంగా ముందడుగేశాం. పౌరులు ఆత్మగౌరవంతో జీవించడం, ప్రగాఢమైన నమ్మకంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నవకల్పనలు చేయడం; స్పష్టత, విశ్వాసంతో సంస్థలు పని చేయడం లక్ష్యాలుగా సంస్కరణలు సాగాయి.

***దేశంలో చేపట్టిన సంస్కరణలకు కొన్ని ఉదాహరణలు నేనిక్కడ ప్రస్తావిస్తున్నాను.***

సంస్కరణలు సాగిన కోణమే కాదు...వాటిలో అంతర్లీనంగా ఉన్న తత్వం కూడా 2025 సంవత్సరంలో చేపట్టిన సంస్కరణలను విశిష్టమైనవిగా నిలిపింది. ఆధునిక




### జిఎస్‌టి సంస్కరణ

- స్వచ్ఛమైన రెండు శ్లాబ్‌ల పన్ను విధానం అమలు - 5%, 18%.
- గృహస్తులు, ఎంఎస్ఎంఇలు, వ్యవసాయదారులు, కార్మిక ప్రాధాన్య రంగాలపై భారం తగ్గింపు.
- వివాదాలు తగ్గించి, అందరూ నిబంధనలకు కట్టుబడి పన్నులు చెల్లించేలా చూడడం ప్రధాన లక్ష్యం.
- ఈ సంస్కరణతో వినియోగదారుల సెంటిమెంట్, డిమాండు ఉత్తేజితం. పండుగల సీజన్‌లో పెరిగిన విక్రయాలు.

### చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు ఉత్తేజం

- రూ.100 కోట్ల టర్నోవర్ వరకు చిన్న పరిశ్రమలుగా గుర్తిస్తూ "చిన్న కంపెనీల" నిర్వచనం విస్తరణ.
- కంపెనీలపై నిబంధనల భారం, దానితో ముడిపడిన వ్యయాల తగ్గింపు.

### మధ్యతరగతికి భారీ ఊరట

- దేశ చరిత్రలోనే తొలి సారిగా రూ.12 లక్షల వార్షికాదాయం వరకు ఆదాయపు పన్ను తొలగింపు.
- కాలం చెల్లిపోయిన ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆధునికం, సరళమైన ఆదాయపు పన్ను చట్టం-2025.
- ఈ సంస్కరణలన్నింటితో భారతదేశం పారదర్శకమైన, టెక్నాలజీ ఆధారిత పన్ను వ్యవస్థలోకి అడుగు.




### బీమా రంగంలోకి 100% ఎఫ్‌డిఐ

- భారత బీమా రంగ కంపెనీల్లోకి 100% ఎఫ్‌డిఐకి అనుమతి.
- బీమా వ్యాప్తికి, ప్రజల భద్రతకు ఉత్తేజం కల్పించే సంస్కరణ.
- బీమా రంగంలో పోటీ పెరగడంతో పాటు ప్రజలకు అందుబాటులోకి మరిన్ని బీమా ఎంపికలు, మెరుగైన సేవల లభ్యత.



## సాగర తీర, సాగర వనరుల సుస్థిర వినియోగ (బ్లూ ఎకానమీ) సంస్కరణలు

- ఒకే ఒక్క పార్లమెంట్ సెషన్-వర్షాకాల సమావేశాల్లో సాగర వనరులకు సంబంధించి అయిదు చారిత్రక చట్టాలకు ఆమోదం : లాండింగ్ చట్టం-2025; సాగర జలాల్లో వస్తు రవాణా బిల్లు-2025; మర్చంట్ షిప్పింగ్ బిల్లు-2025; భారతీయ పోర్టుల బిల్లు-2025.
- ఈ సంస్కరణలతో డాక్యుమెంటేషన్, వివాదాల పరిష్కారం సరళం కావడంతో పాటు లాజిస్టిక్ వ్యయాలు తగ్గుతాయి.
- కాలం చెల్లిపోయిన 1908, 1925, 1958 చట్టాల స్థానంలో కొత్త చట్టాలు.

### సెక్యూరిటీల మార్కెట్ సంస్కరణ:

- పార్లమెంట్‌లో సెక్యూరిటీల మార్కెట్ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారు. సెబి పాలనా విధానాలను మెరుగుపరచడంతో పాటు ఈ బిల్లు ఇన్వెస్టర్ల రక్షణను పెంచుతుంది. నిబంధనల భారాన్ని తగ్గించి వికసిత్ భారత్ కోసం టెక్నాలజీ ఆధారిత సెక్యూరిటీల మార్కెట్ అభివృద్ధికి దోహదపడుతుంది.
- నిబంధనల భారం, దాని ద్వారా ఏర్పడే వ్యయాల భారం తగ్గడం వల్ల నిధులు పొదుపు అవుతాయి.

### జన్ విశ్వాస్...నేరాలు మోపే శకం అంతం:

- కాలం చెల్లిపోయిన వందలాది చట్టాలు రద్దు
- రిపీలింగ్ అండ్ అమెండ్‌మెంట్ బిల్లు-2025 సహాయంతో 71 చట్టాల ఉపసంహరణ

### వ్యాపార సౌలభ్యానికి ఉత్తేజం:

- సింథటిక్ ఫైబర్, యార్న్, ప్లాస్టిక్స్, పాలిమర్లు, బేస్ మెటల్స్ విభాగాల్లో 22 క్యుసిఓల ఉపసంహరణ. విభిన్న రకాల ఉక్కు, ఇంజనీర్డ్ వస్తువులు, విద్యుత్, అల్లాయ్ వస్తువులు; విస్తృతమైన పారిశ్రామిక, వినియోగ ప్రాధాన్యత గల తక్షణ వినియోగానికి అందుబాటులో ఉండే వస్తువుల విభాగంలోని 53 క్యుసిఓల రద్దు
- దీని వల్ల భారత్ నుంచి దుస్తుల ఎగుమతులు పెరుగుతాయి. పాదరక్షలు, ఆటోమొబైల్స్ వంటి భిన్న రంగాల్లో ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయి. వినియోగ ఎలక్ట్రానిక్స్, సైకిళ్లు, ఆటోమోటివ్ ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి.

### చారిత్రక కార్మిక సంస్కరణలు:

- కార్మిక చట్టాలకు కొత్త రూపం ఇవ్వడం ద్వారా 29 చట్టాలను విలీనం చేసి నాలుగు ఆధునిక కోడ్‌లుగా వర్గీకరించారు.
- కార్మికుల ప్రయోజనాలు కాపాడుతూ వ్యాపార వ్యవస్థను ఉత్తేజితం చేసే కార్మిక వ్యవస్థను భారత్ సృష్టించింది..
- న్యాయబద్ధమైన వేతనాలు, సకాలంలో వేతన చెల్లింపులు, సరళమైన పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, కార్యస్థలాల భద్రతకు ఈ సంస్కరణలు ప్రాధాన్యం ఇస్తాయి.
- కార్మిక శక్తిలో మరింతగా మహిళా భాగస్వామ్యానికి భరోసా ఇస్తాయి.
- కాంట్రాక్టు కార్మికులు సహా అవ్యవస్థీకృత రంగాల కార్మికులందరినీ ఇఎస్ఐసి, ఇపిఎఫ్ఓ చట్టాల పరిధిలోకి తేవడం ద్వారా కార్మిక శక్తి కవరేజి పెరిగింది.

### భారత ఉత్పత్తులకు వైవిధ్యభరితమైన, విస్తృత మార్కెట్లు :

- న్యూజిలాండ్, ఒమన్, బ్రిటన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల వల్ల పెట్టుబడులు పెరిగి మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. స్థానిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో విశ్వసనీయమైన. పోటీ సామర్థ్యం గల భాగస్వామిగా భారతదేశం స్థానం పటిష్ఠం అవుతుంది.
- స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, లీసెన్‌స్టీన్ సభ్యదేశాలుగా గల యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ఎఫ్‌టిఏ అమలులోకి వచ్చింది. అభివృద్ధి చెందిన యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలతో భారతదేశం కుదుర్చుకున్న తొలి ఎఫ్‌టిఏ ఇది..



## అణు ఇంధన సంస్కరణలు

- భారత స్వచ్ఛ-ఇంధన, టెక్నాలజీ యానంలో పరివర్తితమైన అడుగు శాంతి చట్టం.
- అణు శాస్త్రం, టెక్నాలజీ సురక్షితంగా, భద్రంగా, బాధ్యతాయుతంగా విస్తరించేందుకు అవసరమైన శక్తిమంతమైన వ్యవస్థ ఏర్పాటుకు భరోసా.
- నేటి ఏఐ యుగంలో డేటా సెంటర్లు, ఆధునిక తయారీ, హరిత హైడ్రోజెన్, హై టెక్నాలజీ పరిశ్రమల నుంచి  పెరుగుతున్న ఇంధన డిమాండును తట్టుకోగల సామర్థ్యం భారత్‌కు సమకూరుతుంది.
- ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఆహార భద్రత, పరిశ్రమలు, పరిశోధన,  పర్యావరణ సుస్థిరత రంగాల్లో అణు టెక్నాలజీలు శాంతియుతంగా వినియోగించడాన్ని ప్రోత్సహిస్తుంది. సమ్మిళిత వృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదలకు మద్దతు ఇస్తుంది.
- ప్రైవేటు రంగ భాగస్వామ్యం, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధికి బాటలు తెరుస్తుంది. సరికొత్త టెక్నాలజీలు, కొత్త తరం ఇంధన సొల్యూషన్లలో భారత యువతకు అవకాశాలు పెంచుతుంది.
- భారతదేశంతో భాగస్వాములయ్యేందుకు, పెట్టుబడిలు పెట్టేందుకు, నవ అన్వేషణల్లో భాగస్వాములు కావడానికి; స్వచ్ఛమైన, స్థిరమైన, భవిష్యత్ ఇంధన అవసరాలకు ఉపయోగకరమైన ఇంధన వ్యవస్థ నిర్మాణానికి ఇన్వెస్టర్లు, ఇన్నోవేటర్లు, సంస్థలకు ఇది చక్కని అవకాశం గల సమయం.

## గ్రామీణ ఉపాధి హామీలో చారిత్రక సంస్కరణ

- వికసిత్ భారత్-జి రామ్ జి చట్టం-2025 రోజ్‌గార్ గ్యారంటీ ఫ్రేమ్‌వర్క్ ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతుంది.
- గ్రామీణ మౌలిక వసతులు, జీవన వసతులను పటిష్ఠం చేసే వ్యవస్థల్లో వ్యయాలు పెరిగేందుకు ఇది సహాయకారి అవుతుంది.
- గ్రామీణ పనులను అధికాదాయ, మెరుగైన ఆస్తుల కల్పన వనరులుగా తీర్చి దిద్దడం దీని లక్ష్యం.

## విద్యా సంస్కరణలు

- పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టారు.
- ఉన్నత విద్యకు ఒక, ఏకీకృత రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేస్తారు.
- యుజిసి, ఏఐసిటిఇ, ఎన్‌సిటిఇ వంటి వ్యవస్థలన్నింటి స్థానంలో వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ ఏర్పాటు చేస్తారు.
- ఇన్నోవేషన్, పరిశోధనకు ఉత్తేజం కల్పిస్తూ సంస్థల స్వయం ప్రతిపత్తిని పటిష్ఠం చేస్తారు.



ప్రజాస్వామ్యానికి గల వాస్తవ స్ఫూర్తితో మా ప్రభుత్వం ఆధిపత్యం కన్నా సహకారానికి అగ్ర ప్రాధాన్యం ఇచ్చింది. నియంత్రణల కన్నా సౌలభ్యానికి పెద్ద పీట వేసింది.

చిన్న వ్యాపారులు, యువ వృత్తి నిపుణులు, రైతులు, కార్మికులు, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవిక సమస్యలను గుర్తించి వారి పట్ల కరుణతో ఈ సంస్కరణలు రూపొందించాం. కొన్ని దశాబ్దాలుగా ఆధిపత్యమే మూలంగా సాగిన ఆర్థిక ధోరణులకు స్వస్తి పలికి... పౌరుల సౌలభ్యానికి పెద్ద పీట వేస్తూ పరస్పర విశ్వాసంతో సాగే వ్యవస్థను నిర్మించే దిశగా గత దశాబ్ది కాలంలో సాగిన కృషిని వేగవంతం చేయడం ఈ సంస్కరణల లక్ష్యం.

సుసంపన్న, స్వయం-సమృద్ధ భారత నిర్మాణం ఈ సంస్కరణల ప్రధాన ధ్యేయం. వికసిత్ భారత్ నిర్మాణమే మన అభివృద్ధి యానానికి మూలస్తంభం. రాబోయే సంవత్సరాల్లో కూడా మేం ఈ సంస్కరణల అజెండాను కొనసాగిస్తాం. భారతదేశ వృద్ధి కథనంతో మరింత లోతైన అనుబంధం ఏర్పరచుకోవాలని దేశంలోను, విదేశాల్లోను ఉన్న ప్రతీ ఒక్కరినీ నేను అభ్యర్థిస్తున్నాను.

***భారతదేశంపై విశ్వాసాన్ని కొనసాగించండి. మా ప్రజలపై ఇన్వెస్ట్ చేయండి.***

*ప్రధానమంత్రి వ్యాసం కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

భారత ఎన్నికల సంఘం

# భారత ప్రజాస్వామ్యం

# ఓటర్లు.. సంస్కరణలు.. భవిష్యత్తు



ప్రపంచంలో అతిపెద్ద, అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశం భారత్. పౌరుల ఓటు హక్కు పునాదిగాగల ఈ ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే సర్వోన్నతం. కాబట్టి, ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం లేదా విధానాలు, కార్యక్రమాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నికల వ్యవస్థను మరింత సమర్థంగా రూపుదిద్దడం అవసరం. ఇది ఎన్నికల సంస్కరణల ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం, సుసంపన్నం చేయగల నిరంతర ప్రక్రియ. ఆ మేరకు గత దశాబ్దాల కృషి ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తిమంతం, సుసంపన్నం చేసింది. ఇప్పుడిక దేశం 'వికసిత భారత్' స్వప్న సాకారం దిశగా పయనిస్తున్న సమయాన రాజ్యాంగ పరిషత్తో బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్ఘాటించిన 'ఒక వ్యక్తి -ఒక ఓటు-ఒకే విలువ' సూత్రం వర్తమాన-భవిష్యత్ సంస్కరణలకు ప్రాతిపదికగా ఉంటుంది...

**ఈ నెల 25వ తేదీన దేశం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకున్న సందర్భంగా 2026 సంవత్సరం మన ముందు మరో గర్వకారణ ఘట్టాన్ని ఆవిష్కరించింది. అదేమిటంటే- అంతర్జాతీయ ప్రజాస్వామ్య-ఎన్నికల సహాయ సంస్థ (ఇంటర్నేషనల్ ఐ డి ఈ ఏ ) సభ్య దేశాల మండలి అధ్యక్ష పదవిని భారత్ ఈ ఏడాది చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రజలకు సాధికారత కల్పన సహా ఓటింగ్ ప్రక్రియకు నిరంతర, సమర్థ, ఆధునిక రూపమివ్వడంలో సాంకేతిక పరిజ్ఞాన సామర్థ్యం కీలక పాత్ర గురించి తెలుసుకుందాం.**



మన దేశంలో రాజకీయ ప్రక్రియకు, ప్రభుత్వ ఏర్పాటుకు మాత్రమే ఎన్నికలు పరిమితం కాదు. ఎన్నికల ప్రక్రియను ఘనతర ప్రజాస్వామ్య పర్వంగా, వాస్తవిక వేడుకగా ప్రజలు పరిగణిస్తారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్- ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు వంటిది. అలాంటి మన దేశం ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంది. అయితే, ఈ ఏడాది దీనికో ప్రత్యేకత ఉంది. అదేమిటంటే- అంతర్జాతీయ ప్రజాస్వామ్య-ఎన్నికల సహాయ సంస్థ (ఇంటర్నేషనల్ 'ఐ డి ఈ ఏ ') సభ్య దేశాల మండలి అధ్యక్ష పదవిని భారత్ చేపట్టింది. రెండు దశాబ్దాల తర్వాత దేశంలో నేడు ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతోంది. ఎన్నికల సంస్కరణలపై ప్రజాస్వామ్య ఆలయమైన పార్లమెంటు ప్రత్యేక చర్చ చేపట్టింది. అన్నింటికన్నా ముఖ్యంగా- స్వాతంత్ర్య శతాబ్ది నాటికి వికసిత భారత్ కల నెరవేర్చుకునే దిశగా దేశం పయనిస్తోంది. ఈ ప్రజాస్వామ్య ప్రస్థానాన్ని సుసంపన్నం చేయడంలో భారత ఎన్నికల సంఘానిది కీలక పాత్ర.

దేశంలోని కోట్లాది ప్రజలు ఓటు హక్కు సద్వినియోగం ద్వారా తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో నిజమైన స్ఫూర్తికి ఇదే ప్రతీక. మన అద్భుత ప్రజాస్వామ్య సౌధానికి పునాది ఇదే. స్వాతంత్ర్యం తర్వాత పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పాలన వ్యవస్థగా భారత్ స్వీకరించింది. ఈ వ్యవస్థలో సార్వత్రిక వయోజన ఓటు హక్కు ఆధారంగా ప్రతినిధులు ఎన్నికవుతారు. కాబట్టే, రాజ్యాంగ రూపకర్తలు ఎన్నికల సంఘానికి ఎనలేని ప్రాధాన్యమిచ్చారని దాని ఆవిర్భావమే స్పష్టం చేస్తుంది. రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి రాగా, దీనికి ఒక రోజు ముందే... అంటే- 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఉనికిలోకి వచ్చింది. నిష్పక్షపాత, పటిష్ఠ ఎన్నికల వ్యవస్థతోనే శక్తిమంతమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని రాజ్యాంగ రూపకర్తలకు తెలుసు. అందుకే, వారు ఎన్నికల సంఘాన్ని అత్యంత కీలక సంస్థగా వారు పరిగణించారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులు సహా లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్ర శాసనసభలు-శాసన మండళ్లకు ఎన్నికల నిర్వహణ అధికారాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఎన్నికల సంఘానికి కల్పించింది. తదనుగుణంగా 1950 జనవరి 25 నుంచి ఇప్పటిదాకా 18 లోక్‌సభ ఎన్నికలు, 400కుపైగా శాసనసభ ఎన్నికల నిర్వహణ ద్వారా ఎన్నికల సంఘం తన ప్రాధాన్యాన్ని రుజువు చేసుకుంది.

## సుసంపన్న ప్రజాస్వామ్య సంప్రదాయం

ప్రపంచ ప్రజాస్వామ్యానికి భారత్ నేడు ధ్రువతారగా మార్గనిర్దేశం చేస్తోంది. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ప్రభుత్వ ఏర్పాటులో పౌరుల క్రియాశీల, ప్రత్యక్ష భాగస్వామ్యానికి 'ఎన్నికలు' ఒక ప్రతీక. అంతర్జాతీయ సమాజం ఇప్పుడు మన దేశాన్ని ప్రపంచంలోని అత్యంత పటిష్ఠ ప్రజాస్వామ్య దేశాలలో ఒకటిగా పరిగణిస్తోంది. ఈ గుర్తింపు లభించడంలో స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యాంగ సంస్థగా భారత ఎన్నికల సంఘం కీలకపాత్ర పోషించింది. నిజానికి, భారత గణతంత్ర చరిత్ర ఎంతో ఘనమైనది. స్వాతంత్ర్యం తర్వాత వేల ఏళ్ల గణతంత్ర సంప్రదాయ

## ప్రజాస్వామ్యం

### భారత ప్రజాసామ్యంలో పెరుగుతున్న మహిళా భాగస్వామ్యం

దేశంలో మహిళా ఓటర్ల సంఖ్య (1952-2024)

| ఎన్నికల సంవత్సరం | మహిళా ఓటర్ల సంఖ్య |
|---|---|
| 1952 | - |
| 1957 | 9.21+ |
| 1962 | - |
| 1967 | - |
| 1971 | 13.06+ |
| 1977 | 15.41+ |
| 1980 | 17.06+ |
| 1984-85 | 19.23+ |
| 1989 | 23.68+ |
| 1991-92 | 24.25+ |
| 1996 | 28.27+ |
| 1998 | 28.91+ |
| 1999 | 29.57+ |
| 2004 | 32.19+ |
| 2009 | 34.22+ |
| 2014 | 39.70+ |
| 2019 | 43.85+ |
| 2024 | 47.63+ |

(ఓటర్ల సంఖ్య మిలియన్లలో)



# ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల కసరత్తు-2024

**97.79** కోట్ల నమోదిత ఓటర్లు

**743** రాజకీయ పార్టీలు

**10.2** లక్షల పోలింగ్ స్టేషన్లు

**1.5** కోట్ల పోలింగ్ అధికారులు-భద్రత సిబ్బంది

**55** లక్షల ఈవీఎంలు

## లోక్‌సభ .. రాష్ట్ర శాసనసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టానికి ఆమోదం

భారత ప్రజాస్వామ్యంలో మహిళల భాగస్వామ్యం ఓటింగ్లోనే కాకుండా నాయకత్వం పరంగానూ ఇనుమడిస్తోంది. ఈ మేరకు 1957 నాటి రెండో సార్వత్రిక ఎన్నికల బరిలోని అభ్యర్థులలో మహిళలు కేవలం 3 శాతం కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 10 శాతం పెరిగింది. అలాగే, తొలి లోక్‌సభ లో 22 మంది, రెండో లోక్‌సభ లో 27 మంది మహిళా సభ్యులు ఉండగా - 17వ లోక్‌సభ లో 78, 18వ లోక్సభలో 75 మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో 'నారీ శక్తి వందన్ అధినియమ్' (మహిళా రిజర్వేషన్ చట్టం) 2023లో ఆమోదం పొందింది. తద్వారా లోక్‌సభ రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్ లభిస్తుంది. ఇక రాజ్యసభలో 1952 నాటికి మొత్తం సభ్యులలో మహిళా సభ్యుల సంఖ్య 15 కాగా, ప్రస్తుతం 42కు పెరిగి, మొత్తం సభ్యులలో 17 శాతానికి చేరింది. మరోవైపు పంచాయతీ రాజ్ సంస్థలలో సుమారు 14.5 లక్షల మంది మహిళా ప్రతినిధులు ఎన్నికయ్యారు. ఇది మొత్తం ప్రతినిధులలో సుమారు 46 శాతం కాగా, ప్రపంచంలోనే దీనికి ఎంతో ప్రత్యేకత ఉంది. దేశంలోని 21 రాష్ట్రాల్లోగల పంచాయతీరాజ్ సంస్థలలో 33 శాతం రిజర్వేషన్ అమలులో ఉన్నప్పటికీ, వారు 50 శాతం గెలుచుకోవడం విశేషం.



ఆయా లోక్‌సభ ఎన్నికలలో నమోదిత ఓటర్లు ఎందరు?

| ఎన్నిక | ఓటర్ల సంఖ్య | ఓటింగ్ |
|---|---|---|
| మొదటిది | 17.32+ | 45.67% |
| రెండోది | 19.36+ | 47.74% |
| మూడోది | 21.63+ | 55.42% |
| నాలుగోది | 25.02+ | 61.04% |
| ఐదోది | 27.41+ | 55.27% |
| ఆరోది | 32.11+ | 60.49% |
| ఏడోది | 35.62+ | 56.92% |
| ఎనిమిదవది | 40.03+ | 64.01% |
| తొమ్మిదోది | 49.89+ | 61.95% |
| 10వది | 51.15+ | 55.88% |
| 11వది | 59.25+ | 57.94% |
| 12వది | 60.58+ | 61.97% |
| 13వది | 61.95+ | 59.99% |
| 14వది | 67.14+ | 58.07% |
| 15వది | 71.69+ | 58.21% |
| 16వది | 83.40+ | 66.44% |
| 17వది | 91.15+ | 67.40% |
| 18వది | 97.79+ | 65.79% |

(ఓటర్ల సంఖ్య మిలియన్లలో)

స్ఫూర్తితో రూపొందిన రాజ్యాంగం ప్రజాస్వామ్య విలువలను ఇనుమడింపజేసింది. అందుకేనేమో... ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడటంపై ఆందోళన వ్యక్తమవుతున్నా భారత్లో ప్రజాస్వామ్యం మరింత బలం పుంజుకుంటోంది. వైశాలి, కపిలవస్తు, మిథిల సంప్రదాయాల నేపథ్యంలో ఏదో ఒక్క వర్గానికి లేదా వంశానికి పాలనపై గుత్తాధిపత్యం ఉండరాదనే వాస్తవాన్ని భారత్ ఆకళింపు చేసుకుంది. ప్రజాస్వామ్యంలో జన సంకల్పమే సర్వోన్నతం. విజ్ఞులైన ఓటర్లే ఎన్నికల ప్రక్రియకు వెన్నెముకగా నిలుస్తారు.

**అక్రమంగా దేశంలో ప్రవేశించిన వలసదారులలో ఏ ఒక్కర్నీ ఓటు వేయనివ్వం. ఇది మా విధానం- అలాగే అటువంటి వారిని గుర్తించడం, ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడం, దేశం నుంచి బహిష్కరించడం తథ్యం. రాజ్యాంగ ప్రక్రియ ద్వారా అటువంటి వ్యక్తులను గుర్తించి, జాబితా నుంచి తొలగించడమేగాక దేశం నుంచే బహిష్కరిస్తాం.**

**అమిత్ షా,** *కేంద్ర హోంశాఖ మంత్రి (లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా)*

ఒక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారత్ తన ప్రస్థానం ప్రారంభించడానికి ఒక రోజు ముందే భారత ఎన్నికల సంఘం ఉనికిలోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ సామర్థ్యం పెంపు దిశగా ఎన్నికల సంఘం నిర్విరామంగా చర్యలు తీసుకుంటోంది. బలమైన ఎన్నికల వ్యవస్థకు రూపమివ్వడం ద్వారా భారత ఎన్నికల సంఘం యావత్ ప్రపంచానికీ ఆదర్శంగా నిలిచింది.

ఓటు హక్కు కోసం ఒకనాడు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ముమ్మర పోరాటం చేయాల్సి వచ్చింది. వయోజన ఓటు హక్కును ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థ విజయానికి మూలస్తంభంగా భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడైన ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ అభివర్ణించారు. అభివృద్ధి చెందిన దేశాలలో అగ్రగామి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా పరిగణనలోగల అమెరికాలో ప్రజల దశాబ్దాల పోరాటం, వెనుకంజ వేయని సాహసం, దీక్ష ఫలితంగానే అందరికీ ఓటు హక్కు లభించింది. అదేవిధంగా బ్రిటన్లోనూ ఓటు హక్కు కోసం మహిళలు సుదీర్ఘంగా పోరాడాల్సి వచ్చింది. అయితే, స్వతంత్ర భారత్లో 21 ఏళ్లు నిండిన పౌరులందరికీ ఆదినుంచీ ఓటు హక్కు లభించింది. అనంతర కాలంలో ఓటింగ్ వయసును 18 ఏళ్లకు తగ్గించారు. విద్యార్హత, జాతి, మతం కులం వంటి వివక్షకు తావులేకుండా, ధనిక-పేద తేడా చూపకుండా మహిళలు, పురుషులందరికీ ఓటు హక్కు దఖలు పడింది. అంతేకాదు.. ప్రతి వ్యక్తి ఓటుకూ సమాన విలువ ఉంటుంది. ఇక మహిళలకు ఓటు హక్కుపై ప్రపంచవ్యాప్త ఉద్యమాల దృక్కోణంలో చూస్తే భారత రాజ్యాంగ సార్వజనీన స్వభావం పూర్తిగా అవగతమవుతుంది.

అమెరికా వంటి దేశానికి 1776లో స్వాతంత్ర్యం లభించినా, మహిళలు తమ ఓటు హక్కు కోసం 144 ఏళ్లు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇక భారత ఆదర్శంగా స్వీకరించిన పార్లమెంటరీ వ్యవస్థగల ఇంగ్లాండ్లో 1918లో... అందునా 30 ఏళ్లు దాటిన మహిళలకు మాత్రమే ఓటు హక్కు లభించింది. అటుపైన పదేళ్ల సంఘర్షణ తర్వాత 1928లో మహిళలందరికీ ఓటు హక్కు దక్కింది. కానీ, ఆ దేశాలకు భిన్నంగా స్వాతంత్ర్యం పొందిన తొలినాటి నుంచే భారత మహిళలు ఓటు హక్కు పొందారు. ఈ అంశంపై ఆనాడు రాజ్యాంగ పరిషత్లో చర్చ దారితప్పడం గమనించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జోక్యం చేసుకుంటూ- రాబోయే రోజుల్లో స్వాతంత్ర్యం పొందే దేశాలు సార్వత్రిక ఓటు హక్కుపై భారత్ను ఆదర్శంగా తీసుకునేలా మన నిర్ణయం ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు మాత్రమేగాక 'ఒక వ్యక్తి-ఒక ఓటు-ఒకే విలువ' సూత్రం పాటిస్తే, ప్రపంచంపై అది విస్తృత ప్రభావం చూపగలదని చెప్పారు. ఆనాడు బాబాసాహెబ్ రాజ్యాంగ పరిషత్లో ఈ మాట అన్నప్పుడు- 'కుటుంబ పెద్ద ఎలా చెబితే అలా ఓటేసే

## ఎన్నికలు

### మొత్తం 18 లోక్‌సభ ... 400కుపైగా శాసనసభ ఎన్నికలను నిర్వహించిన ఎన్నికల సంఘం

ఎన్నికల సంఘం ఏర్పాటయ్యాక ఈ 75 ఏళ్లలో 18 సార్వత్రిక, అనేక రాజ్యసభ, 400కుపైగా శాసనసభ ఎన్నికలు సహా రాష్ట్రపతి పదవికి 16, ఉప రాష్ట్రపతి పదవికి 17 వంతున ఎన్నికలను నిర్వహించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం- ఓటరు జాబితాల తయారీ సహా పార్లమెంటుకు, ప్రతి రాష్ట్ర శాసనసభతోపాటు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులకు... ఎన్నికల నిర్వహణ భారత ఎన్నికల సంఘం బాధ్యత. ఈ మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 నుంచి 329 వరకు ఎన్నికల సంఘం స్వరూపం, అధికారాలు, విధులు-బాధ్యతలను నిర్వచిస్తాయి.



# అంతర్జాతీయ పాత్ర

## ప్రపంచ స్థాయిలో భారత ఎన్నికల సంఘం కీలక భూమిక




దేశంలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహిస్తున్న భారత ఎన్నికల సంఘం ప్రపంచవ్యాప్త ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియల బలోపేతంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. ఆ మేరకు ఎన్నికల నిర్వహణ రంగంలో ప్రపంచ అగ్రగామిగా అవతరించింది.

'ఇంటర్నేషనల్ ఐ డి ఈ ఏ 'లో భారత్ కు 1995 నుంచి వ్యవస్థాపక సభ్యత్వం ఉంది. ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థల బలోపేతానికి ఈ సంస్థ కృషి చేస్తుంది. దీనికి ఈ సంవత్సరం (2026) భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ చైర్మన్గా వ్యవహరిస్తారు. ఈ ఏడాది కాలంలో "సార్వజనీన, శాంతియుత, పటిష్ఠ, సుస్థిర ప్రజాస్వామ్యం"పై సంస్థ దృష్టి సారిస్తుంది. అలాగే 'ఇండియా ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్' (ఐఐఐడీఈఎం) ద్వారా ఎన్నికల నిర్వహణ అనుభవాలను భారత్ ప్రపంచంతో పంచుకుంటుంది.

### ఎన్నికల విధుల్లో పాల్గొనే 142 దేశాల సిబ్బందికి శిక్షణ

ప్రపంచంలోని 28 దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థలు సహా 3 అంతర్జాతీయ సంస్థలతో భారత ఎన్నికల సంఘం ఒప్పందాలు కుదుర్చుకుంది. తదనుగుణంగా 2011 జూన్లో ఏర్పాటైన 'ఐఐఐడీఈఎం' గడచిన 15 ఏళ్లలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల ద్వారా 142 దేశాల నుంచి వచ్చిన సుమారు 3170 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. మరోవైపు ఈజిప్ట్, నేపాల్, భూటాన్, శ్రీలంక, రష్యా, కజకిస్థాన్, వెనిజువెలా, మెక్సికో, నమీబియా, గినీ వంటి దేశాలకు పరిశీలకులను, నిపుణులను పంపింది..

మహిళలకు ఓటు హక్కు ఎందుకు?' అని ఒకరు ప్రశ్నించారు. అప్పుడు బాబాసాహెబ్ స్పందిస్తూ- "అది అపోహ మాత్రమే... భారత మహిళలు వివేచనగల వారు కాబట్టి, వారి భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది" అని విశ్వాసం ప్రకటించారు. నేడు ప్రతి ఎన్నికల్లోనూ పోలింగ్ కేంద్రాల వద్ద పురుషులకన్నా మహిళలు పెద్ద సంఖ్యలో బారులు తీరడం ఇందుకు నిదర్శనం.

### ప్రత్యేక విస్తృత సవరణ: ప్రక్షాళనకు ప్రాతిపదిక

ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) అంటే ఏమిటి? ఎవరైనా ఓటరు మరణిస్తే వారి పేరును జాబితా నుంచి తొలగించాలి. అలాగే 18 ఏళ్లు నిండిన యువజనం పేర్లను చేర్చాలి. అంతేకాకుండా ఒకటికన్నా ఎక్కువ చోట్ల ఓటర్లుగా నమోదైన వారి పేర్లు సహా విదేశీ పౌరుల పేర్లను జాగ్రత్తగా తొలగించాలి. ఈ విస్తృత సవరణ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితా ప్రక్షాళన సాగుతుంది. పట్టణీకరణ వేగంతోపాటు విద్య, ఉపాధి కోసం వలసలే కాకుండా ఇతరత్రా సామాజిక-ఆర్థిక

**ఎన్నికల జ్ఞాపకాలు**

### ఏనుగుల నుంచి రక్షణకు ప్రత్యేక బృందాలు

మేఘాలయలోని 55 సల్మాన్పడా పోలింగ్ కేంద్రం వద్ద 2014 లోక్సభ ఎన్నికల నాటి ఉదంతమిది. ఈ ప్రాంతంలో ఏనుగుల సంచారం అధికం. అందువల్ల పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు రక్షణ కల్పించే అంశంపై అటవీశాఖ అధికారులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఆ తర్వాత 19 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏనుగుల కదలికలు ఎక్కువగా ఉన్నందున వాటివల్ల ఎలాంటి ముప్పు రాకుండా అటవీ సిబ్బందితో 5 బృందాలను మోహరించారు.



**ఒక దేశం-ఒకే ఓటరు జాబితా'తోపాటు 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' పైనా చర్చ కొనసాగాలి. ఈ విధంగా సంభాషణ సాగినందువల్ల రెండు వైపులా అభిప్రాయాలు ముందుకొచ్చినపుడు దానిపై చర్చకు వీలుంటుంది. తద్వారా మాత్రమే అత్యుత్తమ పరిష్కారం లభిస్తుంది. కాబట్టి, అవరోధాలేవీ లేకుండా ఈ చర్చ నిరంతరం కొనసాగాలి. ఇదే ఉత్తమ ప్రజాస్వామ్య పథం..**

**-నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*

మార్పుల ఫలితంగా పౌరుల నివాస ప్రదేశాలుతరచూ మారిపోవడం సహజం. కాబట్టి, వారెక్కడ నివసిస్తున్నారో నిర్ధారించుకోవడం అనివార్యం. ఎందుకంటే- తాము నివసించే ప్రదేశంలో... అంటే- కొత్త నియోజకవర్గంలో వారు పేరు నమోదు చేసుకుంటారు. కానీ, పాత నియోజకవర్గ పరిధిలో తొలగించుకోరు. దీనివల్ల ఒకే వ్యక్తి అనేక ప్రదేశాల్లో ఓటరుగా నమోదయ్యే అవకాశం ఉంటుంది. ఇక అక్రమ వలసలు బెడదగా మారిన నేటి ప్రజాస్వామ్య పరిస్థితుల్లో ఓటర్ల జాబితా సవరణ అత్యావశ్యకం. కాబట్టే, దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాపై 'ఎస్ఐఆర్' ప్రక్రియ నిర్వహించే చట్టబద్ధ, రాజ్యాంగపరమైన హక్కు ఎన్నికల సంఘానికి ఉందని ఇటీవలే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

దేశంలో ఎన్నికల సంస్కరణలకే కాకుండా 'ఎస్ఐఆర్' నిర్వహణకూ రాజ్యాంగ సభలో బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాట ప్రాతిపదికగా నిలుస్తుంది. "రాజకీయాల్లో మనం ఒక వ్యక్తి-ఒక ఓటు-ఒకే విలువ సూత్రాన్ని సమర్థిస్తాం" అని ఆనాడు ఆయన స్పష్టం చేశారు. నేటి ఎన్నికల సంఘం ఆలోచన కూడా ఇదే. ఒక వ్యక్తికి ఒకే ఓటు.. దాంతోపాటు సమాన విలువ కూడా ఉండాలి. అంటే- బాబాసాహెబ్ మాట ప్రకారం- అనర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండరాదు... అర్హుల పేర్లను తొలగించరాదు. దేశవ్యాప్తంగా ఇప్పుడు నిర్వహిస్తున్న 'ప్రత్యేక ఎన్నికల సవరణ' (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ఈ సూత్రమే పునాది. ఈ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా నుంచి అర్హుల పేరు తొలగింపు తగదు... అదే సమయంలో అర్హులు తమ ఓటు హక్కును కోల్పోరాదు... అనర్హులను చేర్చరాదు. ఈ సూత్రం ఆధారంగానే ఎన్నికల సంఘం నిర్దిష్ట వ్యవధికి అనుగుణంగా 'ఎస్ఐఆర్' ప్రక్రియను నిర్వహిస్తుంది.

## ఎన్నికల కమిషనర్ల నియామకానికి కొత్త నిబంధనలు

దేశ సర్వోన్నత న్యాయస్థానం సూచన మేరకు ఎన్నికల కమిషనర్ల నియామకానికి ఒక ప్రక్రియ రూపొందింది. దీనికి అనుగుణంగా పార్లమెంటు ఉభయ సభలు 2023 డిసెంబరులో ప్రధాన కమిషనర్ సహా ఇతర కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం-2023కు ఆమోదం తెలిపాయి. దీంతో మునుపటి 'ఎన్నికల కమిషన్ (ఎన్నికల కమిషనర్ల సేవా నిబంధనలు, విధులు) చట్టం-1991 రద్దయింది. కొత్త చట్టం మేరకు నియామక బృందంలో (సెర్చ్ కమిటీ ప్యానెల్) ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి, ప్రతిపక్ష నేత (గుర్తింపు పొందిన పక్షం లేకపోతే) అతిపెద్ద పక్ష నాయకుడు సహా ముగ్గురు సభ్యులుంటారు. ఈ బృందం ఒక పేరును ఖరారు చేశాక, రాష్ట్రపతి ఆమోద ముద్ర అనంతరం నియామక ప్రక్రియ పూర్తవుతుంది. కొత్త చట్టం రాకముందు, ప్రభుత్వ సిఫారసుపై రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమిస్తే, సంప్రదాయకంగా వారిలో అత్యంత సీనియర్ను ప్రధాన ఎన్నికల కమిషనర్గా ఎంపికయ్యే వారు.






# భారత్లో ఎన్నికల వ్యవస్థ పరిణామం

- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గడచిన ఏడు దశాబ్దాలుగా ఎన్నికల ప్రజాస్వామ్య ప్రధాన ప్రోత్సాహకర్తగా కొనసాగుతోంది. దేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందిన తర్వాత సార్వత్రిక వయోజన ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రాతినిధ్య ప్రభుత్వ ఎన్నికల నిర్వహణ కోసం సార్వత్రిక ఎన్నికల ప్రణాళిక రూపకల్పన, నిర్వహణను తన అగ్ర ప్రాథమ్యాలలో ఒకటిగా నిర్దేశించుకుంది.
- దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య స్థాయిని ప్రకటించుకోవడానికి ఒక రోజు ముందే.. అంటే- 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం అధికారికంగా ఉనికిలోకి వచ్చింది.
- కాలక్రమంలో అవసరాలకు అనుగుణంగా ఏకసభ్య లేదా బహుళ సభ్య సంస్థగా పనిచేసే అధికారాన్ని రాజ్యాంగం ఎన్నికల సంఘానికి కల్పించింది. ఈ నేపథ్యంలో 1950 మార్చి 21న తొలి ప్రధాన ఎన్నికల కమిషనర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఎన్నికల సంఘంలో ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్తో పాటు మరో ఇద్దరు కమిషనర్లు- డాక్టర్ సుఖ్బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సభ్యులుగా ఉన్నారు.



| | |
|---|---|
| 1950 | **ఎన్నికల సంఘం అధికారికంగా ఏర్పాటు.** |
| 1989 | **ఎన్నికల సంఘం 1989 అక్టోబరు 16న త్రిసభ్య సంస్థగా మార్పు.** |
| 1990 | **ఎన్నికల సంఘం 1990 జనవరి 1న మళ్లీ ఏకసభ్య సంస్థగా మార్పు.** |
| 1993 | **ఎన్నికల సంఘం 1993 అక్టోబరు 1న తిరిగి త్రిసభ్య సంస్థగా మార్పు.** |

రాజ్యాంగ చట్టం ప్రకారం- ఆర్టికల్ 324 కింద ఓటర్ల జాబితా తయారీ బాధ్యత ఎన్నికల సంఘానిదే. రాజ్యాంగ సభ స్వయంగా ఈ సంస్థకు సదరు అధికారాలు కట్టబెట్టింది. అంటే- విశ్వసనీయ ఓటర్ల జాబితా నిర్వహణ ఎన్నికల సంఘానికి రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యం. ఈ మేరకు ఓటర్ల జాబితా రూపకల్పన, లోక్సభతోపాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, మార్గనిర్దేశం, నియంత్రణాధికారం ఎన్నికల సంఘానికి సంక్రమించాయి. అలాగే ప్రజాప్రతినిధుల చట్టం-1950, ఓటర్ల నమోదు నిబంధనలు-1960 (ఆర్ఈఆర్) ద్వారా మరిన్ని అధికారాలు ఈ రాజ్యాంగ సంస్థకు దఖలు పడ్డాయి. మరోవైపు ఏదైనా ఇతర చట్టం కింద అనర్హులు కాని,

## కమిషనర్ల పదవీకాలం 6 సంవత్సరాలు

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, ఇద్దరు కమిషనర్లకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి హోదాతో సమానంగా జీతభత్యాలుంటాయి. ముగ్గురికీ సమాన నిర్ణయాధికారం ఉంటుంది... ఏదైనా అంశంపై ఏకాభిప్రాయం రాకపోతే ఓటు ద్వారా తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రధాన, మిగిలిన ఇద్దరు కమిషనర్లు 6 సంవత్సరాలు లేదా 65 ఏళ్లు.. ఏది ముందైతే దాని ప్రకారం పదవిలో కొనసాగుతారు.

## ఎన్నికల జ్ఞాపకాలు

### పేరు చెప్పడానికి తిరస్కరించిన మహిళలు

దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రతినిధులు గ్రామగ్రామానికీ వెళ్లి ఎన్నికల సమాచారం, ఇతర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా అపరిచితులకు తమ పేరు చెప్పబోమంటూ గ్రామీణ మహిళలు తిరస్కరించారు. తమను ఒక వ్యక్తి భార్య, తల్లి, కుమార్తె, సోదరి లేదా వితంతువుగా నమోదు చేసుకోవాల్సిందిగా సిబ్బందికి చెప్పారు. దీంతో తొలి సార్వత్రిక ఎన్నికల సమయాన ఓటర్ల జాబితా నుంచి 28 లక్షల పేర్లు తొలగించాల్సి వచ్చింది.



*దేశంలో తొలి లోక్‌సభ ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య 17.32 కోట్లు కాగా, 2024 ఎన్నికల నాటికి 97 కోట్లు దాటింది. ఓటర్ల సంఖ్య ఐదు రెట్లకుపైగా పెరిగిన నేపథ్యంలో ఇప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం), ఓటర్లకు ఓటు ధ్రువీకరణ యంత్రాలు (వీవీప్యాట్) లేనిదే దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు.*

నిర్దిష్ట తేదీన 18 ఏళ్లు నిండిన భారత పౌరులందరికీ ఓటరుగా నమోదు చేసుకునే హక్కు ఉంటుందని ఆర్టికల్ 326 నిర్దేశిస్తుంది. అంతేగాక,దీని పరిధిలోని 16, 19 సెక్షన్లు సహా ప్రజాప్రాతినిధ్య చట్టం-1950 కూడా ఓటరు నమోదుకు ప్రాథమిక అర్హత ప్రమాణాలను నిర్దేశిస్తుంది. అవేమిటంటే: దరఖాస్తుదారు భారత పౌరుడై... మానసికంగా ఆరోగ్యవంతుడై ఉండాలి. నిర్దిష్ట తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, సంబంధిత నియోజకవర్గ నివాసిగా ఉండాలి. ఈ విధంగా అర్హుల పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడటం ఎన్నికల సంఘం రాజ్యాంగ బాధ్యత. ఓటరు జాబితా కచ్చితత్వం, సమగ్రత పరిరక్షణ సహా స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఇదెంతో కీలకం. ఓటరు జాబితా నుంచి అనర్హులతోపాటు నకిలీల నమోదు తొలగింపుతో పారదర్శకతకు భరోసా లభిస్తుంది... ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది.

ఓటర్ల నమోదు నిబంధనలు-1960లోని నిబంధన 21 ప్రకారం- ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ లేదా సంక్షిప్త సవరణ చేపట్టాలి. ఈ ప్రక్రియను ఏడాదిలో 4 దఫాలు నిర్వహించి, తదనుగుణంగా జాబితాను సవరిస్తారు. ఓటరు జాబితా సమగ్ర సవరణపై రాజ్యాంగం ఎన్నికల సంఘానికి సంపూర్ణ అధికారాన్నిచ్చింది. దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్' నిర్వహణ ఇదే తొలిసారి కాదు... ఇంతకుముందు కూడా చాలాసార్లు కొనసాగిన ప్రక్రియ. సంక్షిప్త సవరణ ఒక సాధారణ నవీకరణ మాత్రమే కాగా, 'ఎస్ఐఆర్' ఒక సమగ్ర ప్రక్రియ. ఇందులో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) ఇంటింటికీ వెళ్లి ఓటరు గణన చేపడతారు. దేశంలో 1952 నాటి తొలి సార్వత్రిక ఎన్నికలకు ముందు అదే ఏడాదిలో మొట్టమొదటి 'ఎస్ఐఆర్' నిర్వహించారు. మలి సవరణ 1957లో, మూడో సవరణ 1961లో, నాలుగో సారి 1965-66లో నిర్వహించారు. అనంతరం 1983-84, 1987-89, 1992, 1993, 1995 సంవత్సరాల్లో నిర్వహించారు. అటుపైన 2002, 2003లో నిర్వహించాక గడచిన రెండు దశాబ్దాల్లో ఒక్కటి కూడా నిర్వహించ లేదు. సుదీర్ఘ విరామం అనంతరం అత్యంత సమగ్ర 'ఎస్ఐఆర్' 2025-26లో కొనసాగుతోంది.

ఈ నిరంతర సంస్కరణాత్మక కార్యక్రమాలతోపాటు ఎన్నికల సంఘం ఆవిర్భావం నేపథ్యంలో ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని కేంద్ర చట్టం-న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ చెప్పారు. ఆ రోజున దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు, విదేశీ ప్రతినిధులతో ఎన్నికల సంఘం ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాల్లో భారత ఎన్నికల వ్యవస్థను, సంఘాన్ని, దాని ఎన్నికల

## శ్యామ్ శరణ్ నేగి



### శ్యామ్ శరణ్ నేగి స్వతంత్ర భారత తొలి ఓటరు

**స్వతంత్ర భారత తొలి ఓటరు శ్యామ్ శరణ్ నేగి 70 సంవత్సరాలకు పైగా కాలంలో నిరంతరాయంగా ఓటు వేశారు. చివరగా తన జీవిత చరమాంకంలో 2022 నవంబరు 2న పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి కర్తవ్యం నిర్వర్తించారు. మొత్తం 34 సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న శ్యామ్ శరణ్ నేగి చివరి ఓటు వేసిన మూడు రోజులకు.. అంటే 2022 నవంబరు 5న హిమాచల్ ప్రదేశ్‌లోని కిన్నౌర్ పరిధిలోగల పూర్వికుల గ్రామం 'కల్పా'లో కన్నుమూశారు. అప్పుడు ఆయన వయసు 106 సంవత్సరాలు!**

# ఎన్నికల కమిషన్ అమలు చేసిన సంస్కరణలు

***దేశంలో ప్రజాస్వామ్య బలోపేతం, ఓటర్ల సౌలభ్యం పెంపు దిశగా మాత్రమే కాకుండా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు భరోసా ఇస్తూ ఇటీవలి సంవత్సరాల్లో 30కి పైగా సంస్థాగత, పాలనాపరమైన, సాంకేతిక సంస్కరణలను ఎన్నికల సంఘం అమలు చేసింది...***

- బీహార్లో రెండు దశాబ్దాల తర్వాత ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాను సవరణ చేపట్టి, అనర్హ ఓటర్ల తొలగింపుతోపాటు అర్హులందరి ఓటు హక్కుకు భరోసా కల్పించారు.
- ఆన్లైన్ వేదికల ద్వారా ఓటర్లకు సేవా ప్రదానాన్ని డిజిటలీకరించారు. దీనివల్ల ఓటర్లు తమ పేరు జోడింపు.. తొలగింపు లేదా సరిదిద్దడం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. తద్వారా ఈ ప్రక్రియ సులభం కావడమేగాక సమయం కూడా ఆదా అవుతుంది.
- ఇక 18వ లోక్సభ ఎన్నికల్లో తొలిసారిగా 85 ఏళ్లు దాటిన వారితోపాటు దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం కల్పించారు. ఈ మేరకు పోలింగ్ అధికారులు బ్యాలెట్ బాక్సులతో ఇళ్లకు వెళ్లారు.
- సాధారణంగా 'ఈవీఎం'లలో ఓట్ల లెక్కింపు ప్రారంభానికి ముందే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తవుతుంది. అయితే, లెక్కింపు కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ముగిశాక మాత్రమే ఈవీఎం/వీవీపాట్ రెండో రౌండ్ లెక్కింపు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.
- పోలింగ్ రోజున ఓటర్ల సౌలభ్యం కోసం పోలింగ్ స్టేషన్ల వద్ద మొబైల్ ఫోన్ భద్రపరిచే సౌకర్యంతోపాటు రద్దీ తగ్గింపు నిమిత్తం ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో గరిష్ఠ ఓటర్ల సంఖ్య 1,200కు పరిమితం.
- ఒకే సంఖ్యతో పలువురు వ్యక్తులకు గుర్తింపు కార్డుల జారీ సమస్య పరిష్కారం.
- ఓటరు సమాచార స్లిప్ రూపకల్పనలో మార్పుల వల్ల ఓటరు సీరియల్ నంబర్, పార్ట్ నంబర్ మరింత స్పష్టంగా తెలుస్తాయి. అభ్యర్థుల గుర్తింపు, స్పష్టత కోసం 'ఈవీఎం'లపై వారి కలర్ ఫోటోల ఏర్పాటు.
- దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ సంబంధిత నిబంధనలను పాటించని, గుర్తింపు లేని 808 నమోదిత రాజకీయ పార్టీలను రెండు దశల్లో జాబితా నుంచి తొలగించారు.
- 'బీఎల్ఓ'లకు ప్రామాణిక ఫొటో గుర్తింపు కార్డులు జారీ సహా వారి గౌరవ వేతనం రెట్టింపు. అలాగే 'బీఎల్ఓ' పర్యవేక్షకులు, పోలింగ్-కౌంటింగ్ సిబ్బంది, సీఏపీఎఫ్, నిఘా బృందాలు, సూక్ష్మస్థాయి పరిశీలకులందరి గౌరవ వేతనం పెంపు.

*ఎన్నికల సంఘం ఆవిర్భావాన్ని స్మరించుకుంటూ ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. ఈ మేరకు దేశంలోని రాజకీయ పార్టీలు, విదేశీ ప్రతినిధులతో ఎన్నికల సంఘం ఒక వేడుక నిర్వహిస్తుంది. ఇలాంటి కార్యక్రమాల్లో భారత ఎన్నికల వ్యవస్థను, సంఘాన్ని, దాని ఎన్నికల నిర్వహణ సామర్థ్యాన్ని విదేశీ ప్రతినిధులు సదా ప్రశంసిస్తూనే ఉంటారు.*

## ఎన్నికల జ్ఞాపకాలు

### 1952లో బ్యాలెట్ పెట్టెలకు పుష్పాలంకరణ

దేశంలో 1952 నాటి తొలి సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటింగ్ పూర్తయ్యాక బ్యాలెట్ పత్రాలతో నిండిన కొన్ని పెట్టెలను పూలతో అలంకరించి, సింధూరం పూశారు. ఎన్నికల వేళ బ్యాలెట్ పెట్టెను లేదా పత్రాలను పూజనీయమైనవిగా ప్రజలు పరిగణించారని దీన్నిబట్టి స్పష్టమవుతోంది. అంతేకాకుండా చాలా పెట్టెలలో బ్యాలెట్ పత్రాలతో పాటు అభ్యర్థుల విజయం ఆకాంక్షిస్తూ రాసిన చీటీలు, సినిమా తారల చిత్రాలు, నాణేలు, కరెన్సీ నోట్లు వంటివి అనేకం దర్శనమిచ్చాయి!



## సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజాస్వామ్య వేడుకలో పారదర్శకత ఇనుమడింపు

***ఓటరు సౌలభ్యంతోపాటు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెంపు దిశగా ఎన్నికల సంఘం అనేక సాంకేతిక చర్యలు చేపట్టింది. దీంతో ఓటింగ్ ప్రక్రియ సరళం, సురక్షితం, విశ్వసనీయంగా రూపొందింది...***



- పౌరుల భాగస్వామ్యం పుంపు, మరింత పారదర్శకత దిశగా ఎన్నికల సంఘం సమాచార సాంకేతిక (ఐటీ) అనువర్తనాల వినియోగాన్ని పెంచింది.

- ఎన్నికల ఫలితాలు ప్రకటించాక ఈవీఎం మెమరీ/మైక్రో కంట్రోలర్ తనిఖీ, ధ్రువీకరణ నిమిత్తం సాంకేతిక, పాలనపరమైన ప్రామాణిక ప్రక్రియ (ఎస్‌ఓపీ)లు రూపొందాయి.



- నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల సమాచార సత్వర ప్రదానం కోసం ఇండెక్స్ కార్డులతోపాటు గణాంక నివేదికల తయారీ ప్రక్రియను సరళీకరించారు.

- **ఈసీఐనెట్ ప్లాట్‌ఫామ్:** ఓటర్లు, ఇతర భాగస్వాముల కోసం 40కిపైగా అనువర్తనాలు, వెబ్సైట్లను అనుసంధానిస్తూ సమీకృత డిజిటల్ వేదిక 'ఈసీఐనెట్'ను ప్రారంభించారు.




- ఓటింగ్ ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్కాస్టింగ్.

- ఫారం '17సి', ఈవీఎం డేటా మధ్య వ్యత్యాసం కనిపించే ప్రతి సందర్భంలో 'వీవీప్యాట్' లెక్కింపు ద్వారా కచ్చితత్వం నిర్ధారణ.

- మరణ నమోదు డేటా ఏకీకృతం చేయడం ద్వారా నమోదిత మరణాలపై ఎన్నికల నమోదు అధికారులకు సకాలంలో సమాచారం లభ్యమవుతుంది.

- ఓటరు జాబితా నవీకరణ తర్వాత 15 రోజుల్లోగా గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తయ్యేలా ప్రతి దశలో సంక్షిప్త సందేశాల (ఎస్సెమ్మెస్) ద్వారా అప్రమత్తత కోసం కొత్త 'ఎస్‌ఓపీ' అమలు.

### ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన నివేదన కోసం 'సి-విజిల్ అప్లికేషన్' సువిధ పోర్టల్



ఆన్లైన్ నామినేషన్లు, అనుమతులు తదితరాలపై రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు వివిధ సౌకర్యాలను ఈ పోర్టల్ కింది విధంగా అందుబాటులో ఉంచుతుంది:

- అభ్యర్థులు ఆన్లైన్ నామినేషన్ అఫిడవిట్లు దాఖలు చేయడం కోసం ఈ పోర్టల్ ప్రారంభమైంది.




- **అభ్యర్థి అనుమతుల మాడ్యూల్:** అభ్యర్థులు, రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థి ప్రతినిధులు సువిధ పోర్టల్లోని అనుమతుల మాడ్యూల్ ద్వారా సమావేశాలు, ప్రదర్శనలు, లౌడ్ స్పీకర్లు, తాత్కాలిక కార్యాలయాల ఏర్పాటు వగైరాలకు అనుమతి కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేయవచ్చు.

- అభ్యర్థుల నేర చరిత్ర సమాచారం కోసం "మీ అభ్యర్థి గురించి తెలుసుకోండి" (నో యువర్ క్యాండిడేట్) పేరిట అనువర్తనాన్ని ఎన్నికల సంఘం రూపొందించింది.



- **ఓటరు సేవల పోర్టల్:** పౌరులకు సమాచారం దిశగా ఒక పోర్టల్ (https://voters.eci.gov.in/) ఏర్పాటైంది. ఇందులో ఓటర్లు జాబితాలో పేరు చూసుకోవడంతోపాటు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే కార్డులలో దిద్దుబాట్ల కోసం కూడా ఆన్లైన్ దరఖాస్తు చేయవచ్చు. సమితి స్థాయి, ఓటరు నమోదు అధికారుల ఫోన్ నంబర్లు తెలుసుకోవచ్చు. ఓటరు సహాయ కేంద్ర మొబైల్ అనువర్తనం ద్వారా ఫోన్లోనే ఇలాంటి కొన్ని పనులను పూర్తిచేసుకోవచ్చు.







- **దివ్యాంగుల కోసం (సక్షమ్) అనువర్తనం:** దివ్యాంగుల సౌకర్యార్థం సక్షమ్ యాప్ రూపకల్పన.

- **నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్జీఎస్పీ):** ఇది జాతీయ ఫిర్యాదుల సేవా పోర్టల్. దీనికింద https://voters.eci.gov.in లింక్ ద్వారా పౌరులు సేవలను పొందవచ్చు.




- **ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సిస్టమ్ (ఐఈఎంఎస్):** ఇది వినియోగదారు హిత, సురక్షిత ఆన్లైన్ వేదిక. దీనిద్వారా తమకు అందిన విరాళాల నివేదికలు, వార్షిక తనిఖీ ఖాతాలు, ఎన్నికల ఖర్చు సంబంధిత పత్రాలను రాజకీయ పార్టీలు ఆన్లైన్లో సమర్పించే వీలుంటుంది.




- లోక్సభ, శాసనసభల ఎన్నికలలో ఓటింగ్ నమోదు నిమిత్తం ధ్రువీకృత టర్నౌట్ అధికారులు 'ఓటరు టర్నౌట్ యాప్'ను ఉపయోగిస్తారు.

- ఎన్నికల ఫలితాల ధోరణికి సంబంధించి రిటర్నింగ్ అధికారులు నమోదు చేసే ఓట్ల లెక్కింపు సమాచారం ఎన్నికల 'కమిషన్ రిజల్ట్స్ వెబ్సైట్'లో లభ్యమవుతుంది.

### ఎన్నికల జ్ఞాపకాలు

## సియాచిన్ హిమ శిఖరంపై ఐదుగురు ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రం

లదాఖ్లోని మారుమూల ప్రాంతంలో సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి 17 కిలోమీటర్ల దూరంలోగల 'వార్షి'లో ఐదుగురు సభ్యులున్న ఓ కుటుంబం నివసిస్తోంది. ఈ ఐదుగురు ఓటర్ల కోసం అక్కడ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా, ఎంతో ఎత్తునగల సియాచిన్ మంచు కొండల్లోగల అవుట్పోస్టులకు ముందున్న చిట్టచివరి గ్రామమిది! అక్కడ ఓటర్ల ఇల్లు మినహా ఇతర శాశ్వత కట్టడాలేవీ లేనందువల్ల పోలింగ్ కేంద్రాన్ని ఒక గుడారంలో ఏర్పాటు చేశారు.



“

**భవిష్యత్ భారతంలో మీకు లభించే అవకాశాలు ఆ కాలపు దేశ పాలకులపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి, సరైన వ్యక్తులను ఎన్నుకునే బాధ్యత మీపైన... అంటే- యువ ఓటర్ల మీదనే ఉంటుంది. దేశ ఉజ్వల భవిత లక్ష్యంగా మీరంతా ఓటు వేయడం అవశ్యం కాబట్టి, మీ ఒక్క ఓటుతో దేశ ప్రగతి దిశ ముడిపడి ఉంటుందనే వాస్తవాన్ని మరువకండి.**

**-నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

నిర్వహణ సామర్థ్యాన్ని విదేశీ ప్రతినిధులు ఎప్పుడూ ప్రశంసిస్తూనే ఉన్నారు.

### ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం తొలిసారి చట్టానికి రూపకల్పన

ఎన్నికల సంఘానికి కమిషనర్ల నియామకం కోసం- ‘ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) బిల్లు-2023’కు అదే ఏడాది మార్చి 2న ఆమోదం లభించింది. దీనిపై లోగడ చట్టం ఏదీ లేకపోవడంతో తత్కాల వ్యవస్థ ప్రాతిపదికన నియామకాలు సాగేవి. సుప్రీంకోర్టు దీన్ని ప్రస్తావించిన నేపథ్యంలో పార్లమెంటు ఈ చట్టాన్ని రూపొందించింది. అంటే- దేశంలో 73 ఏళ్లుగా ఎన్నికల కమిషనర్ల నియామక నియంత్రణ చట్టమంటూ లేదు. దీంతో 1950 నుంచి 1979 వరకూ ఏకసభ్య సంస్థగా కొనసాగిన ఎన్నికల సంఘానికి కమిషనర్ను ప్రధానమంత్రి నేరుగా నియమించేవారు. ఆ తర్వాతే దీన్ని బహుళ సభ్య సంస్థగా మార్చారు. అంటే- 1950 నుంచి 2023 దాకా ఎన్నికల కమిషనర్ల నియామకానికి చట్టం లేదు. ఈ నేపథ్యంలో ‘అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా’ కేసు సుప్రీంకోర్టు ముందుకు రాగా, కమిషనర్ల నియామకం మరింత పారదర్శకంగా ఉండాలని స్పష్టీకరించింది. అయితే, ఇది ఒక సూచనే తప్ప ఆదేశం కాదు. అయినప్పటికీ, ప్రభుత్వం ఇందుకు అంగీకరించి భాగస్వామ్య వ్యవస్థలన్నిటితో సంప్రదింపుల నిమిత్తం కొంత సమయం పడుతుందని కోర్టుకు తెలిపింది. దీంతో కొత్త చట్టం రూపొందే వరకూ ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించగా, కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. చివరకు పార్లమెంటు 2023లో కొత్త చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం ప్రధానమంత్రి, ఆయన నియమించే మరో మంత్రి, ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా కమిటీని ప్రభుత్వం

## ఎన్నికల ప్రక్రియ

### బహుళ దశ ధ్రువీకరణతో ప్రక్రియను సరళం చేసిన ‘ఈవీఎం’లు.. ‘వీవీప్యాట్’లు

*దేశవ్యాప్తంగా ఇప్పుడు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం), ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీప్యాట్) యంత్రాలు వినియోగంలో ఉన్నాయి. ఏ యంత్రాలను... ఎక్కడ ఉపయోగించాలో నిర్దేశించే ఒక ప్రక్రియ కూడా ఉంది. తదనుగుణంగా వాటిని యాదృచ్ఛిక రీతిలో కేటాయిస్తారు. ‘ఈవీఎం’లలో గుర్తులను లోడ్ చేశాక, వాటిలో 5 శాతం యంత్రాలపై 1000 ఓట్లతో ఒక ప్రయోగాత్మక పోలింగ్ నిర్వహిస్తారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించే హక్కు అభ్యర్థులకు లేదా వారి ప్రతినిధులకు ఉంటుంది...*



## ‘ఈవీఎం’ల కోసం 1989లో చట్టం మార్పు

**1982** కేరళలోని పరవూరు ఉప ఎన్నికలో తొలిసారి ‘ఈవీఎం’లను వినియోగించారు. అయితే, వీటి వాడకంపై కోర్టు కేసు ఫలితంగా 1989 వరకూ మళ్లీ ఉపయోగించలేదు.

**1989** ‘ఈవీఎం’ల వినియోగానికి మార్గం సుగమం చేస్తూ అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 1989 మార్చి 15న చట్టాన్ని సవరించింది.

**1998** అనంతరం 1998 ఎన్నికల సందర్భంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ పరిధిలోని కేవలం 16 శాసనసభ నియోజకవర్గాల్లో వీటిని ప్రయోగాత్మకంగా వినియోగించారు.

**2002** ‘ఈవీఎం’లను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టులో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం చట్టంలో సవరణను సమర్థించింది.

**2004** దేశమంతటా తొలిసారి మొదలైన ‘ఈవీఎం’ల వినియోగం, నేటికీ కొనసాగుతోంది.






## వీవీప్యాట్




*లోక్సభ ఎన్నికల సందర్భంగా 2024లో ‘ఈవీఎం’లు, ‘వీవీప్యాట్’లను ఒక చోట నుంచి మరో చోటకు తరలించడం కోసం ‘జీపీఎస్’ సదుపాయంగల వాహనాలను మాత్రమే వినియోగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు ఎన్నికల సంఘం ఆదేశించింది. అలాగే, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభానికి 90 నిమిషాల ముందు 50 ఓట్లతో ప్రయోగాత్మక పోల్ ద్వారా ఓట్లను లెక్కించి సరిపోల్చారు.*

- ఐదేళ్ల పరిశోధనల అనంతరం ఆరోపణలు-ప్రత్యారోపణల నడుమ ఎన్నికల సంఘం ‘వీవీప్యాట్’ యంత్రాల వినియోగానికి శ్రీకారం చుట్టింది.
- అటుపైన ‘ఈవీఎం’లు, ‘వీవీప్యాట్’ల మధ్య వ్యత్యాసాలున్నట్లు ఆరోపణలు రావడంతో 5 శాతం ఈవీఎం, వీవీప్యాట్ స్లిప్లను సరిపోల్చి చూడాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మేరకు సరిచూడగా, రెండు సందర్భాలలోనూ ఓట్లు సమానంగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ‘ఈవీఎం’లు, ‘వీవీప్యాట్’ల ఫలితాలను నిర్ధారిస్తూ రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతకం చేస్తారు.
- కంట్రోల్ యూనిట్ ద్వారా లెక్కతేలిన ఫలితాల ధ్రువీకరణకు అభ్యర్థి లేదా వారి ప్రతినిధి సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన ‘వీవీప్యాట్’ యంత్రంలోని స్లిప్పులను లెక్కిస్తారు.

నిర్ణయించింది. ఈ కమిటీ సమావేశంలో నిర్ణయం మేరకు ఎన్నికల కమిషనర్ల నియామకం చేపడతారు.

ఈ ఎన్నికల్లో దాదాపు 65 కోట్ల మంది ఓటర్లు తమ హక్కు వినియోగించుకున్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల మొత్తం జనాభా దాదాపు 44 కోట్లు మాత్రమేననే వాస్తవం దృష్ట్యా ఈ సంఖ్య ఎంత పెద్దదో అంచనా వేయవచ్చు. ఈ నేపథ్యంలో భారత్ ఇప్పుడు ‘ఒకే దేశం-ఒకే ఎన్నిక’ వ్యవస్థ దిశగా అడుగులు వేస్తోంది. దీనిపై పూర్వ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ నివేదికను కేంద్ర మంత్రిమండలి 2023 సెప్టెంబరులోనే ఆమోదించింది.

## ఎన్నికల జ్ఞాపకాలు

### హెలికాప్టర్లో కార్గిల్ చేరిన పోలింగ్ బృందం... సామగ్రి

కార్గిల్ జిల్లాలోని జాన్స్కార్ సబ్-డివిజన్ పరిధిలోని రాలకుంగ్, ఫెమా, షాడే పోలింగ్ కేంద్రాలు ఎంతో ఎత్తున, కొండచరియలు విరిగిపడే ముప్పుగల ప్రాంతాల్లో ఉన్నాయి. అక్కడికి రాకపోకలు కష్టం కావడంతో 2024 లోక్సభ ఎన్నికల సందర్భంగా భద్రత సిబ్బంది, సూక్ష్మస్థాయి పరిశీలకులు సహా పోలింగ్ బృందాన్ని వైమానిక దళం, సైన్యం తోడ్పాటుతో హెలికాప్టర్ల ద్వారా తరలించారు. పోలింగ్ ముగిశాక ‘ఈవీఎం’లు, ‘వీవీప్యాట్’ యంత్రాలు సహా మొత్తం యంత్రాంగాన్ని హెలికాప్టర్ల ద్వారానే లెక్కింపు కేంద్రానికి తరలించారు.



“

**అర్హులైన స్త్రీ-పురుష ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా నా యువ మిత్రులందరూ 18 ఏళ్లు పూర్తికాగానే తమంతటతాముగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అభ్యర్థిస్తున్నాను.”**

**-నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

మన ప్రజాస్వామ్య వేడుక జాతీయ ప్రతిష్ఠకు మూలస్తంభంగా మారింది. దీన్ని మరింత ప్రభావశీలం చేయాలని ఎన్నికల సంఘం సంకల్పించింది. ఈ మేరకు విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో పాఠశాల స్థాయిలో ఎన్నికలపై అవగాహనను ఒక పాఠ్యాంశంగా జోడించింది. ప్రజాస్వామ్య భవిష్యత్ సంరక్షకులైన యువతరం ఈ అత్యంత కీలక పౌర కర్తవ్యంపై విద్యార్థి దశలోనే చైతన్యం పొందితే ఈ ప్రయోగం విజయవంతం కాగలదు. కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తున్న భారత ఎన్నికల సంఘంపై దేశంలో పెరుగుతున్న

*ప్రజాస్వామ్య పండుగ వంటి ఈ ఎన్నికలు దేశానికే గర్వకారణంగా మారాయి. దీన్ని మరింత ప్రభావశీలం చేయడం లక్ష్యంగా ఎన్నికల కమిషన్, విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఎన్నికలపై అవగాహనను పాఠ్యాంశాల్లో చేరుస్తోంది. భారత ప్రజాస్వామ్య భవిష్యత్ సంరక్షకులు యువతరమే కాబట్టి, ఈ కీలక పౌర విధిపై విద్యార్థులకు అవగాహన కలిగితే ఈ ప్రయోగం విజయవంతమైనట్లే.*

విశ్వసనీయతకు మన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 2026కు గాను ‘ఐడీఈఏ’ సభ్య దేశాల మండలి చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టడమే నిదర్శనం. భారత ఎన్నికల సంఘానికి ఈ అధ్యక్ష పదవి ఓ కీలక మలుపు. దీనివల్ల ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ, వినూత్న ఎన్నికల నిర్వహణ సంస్థ (ఈఎంబీ)లలో ఒకటిగా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. అంతర్జాతీయ ‘ఐడియా’ మండలిలో వ్యవస్థాపక సభ్యత్వం గల భారత్ ఈ సంస్థ

## ఎస్ఐఆర్

### కచ్చితమైన సమాచారం... విశ్వసనీయతకు భరోసా ఇచ్చే ప్రక్రియ

***ఓటర్ల జాబితా కచ్చితత్వం, దోష రాహిత్యం, విశ్వసనీయత నిర్ధారణే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) లక్ష్యం. ఓటర్ల జాబితాపై పూర్తి స్థాయి పునఃపరిశీలన అవసరమని ఎన్నికల సంఘం భావిస్తే ఈ ప్రక్రియను చేపడుతుంది. స్వతంత్ర భారతంలో 1951-2004 మధ్య 8 సార్లు ‘ఎస్ఐఆర్’ నిర్వహించారు. ఈ మేరకు బీహార్లో నిర్దిష్ట విధివిధానాలు, గడువు సహా దశలవారీగా 2025లో ఈ ప్రక్రియను పటిష్ఠంగా నిర్వహించే దాకా దాదాపు రెండు దశాబ్దాల పాటు అలాంటి కార్యక్రమం చేపట్టిన దాఖలాలు లేవు.***

దేశంలో రెండు దశాబ్దాలుగా ఓటర్ల జాబితాలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రజలు తమ నివాసం మార్చగా, అనేకమంది పేర్లు వేర్వేరు ప్రదేశాల్లో నమోదయ్యాయి. మరణించిన వ్యక్తుల పేర్లు తొలగించకపోగా, అనర్హుల పేర్లను జోడించారు. ఓటర్ల జాబితా నాణ్యతపై అనేకసార్లు సందేహాలు తలెత్తాయి. అందుకే ‘ఎస్ఐఆర్’ అవసరం ఏర్పడింది. ఈ ప్రక్రియలో భాగంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం ఓటరు అర్హతను కచ్చితంగా తనిఖీ చేస్తారు. ప్రతి ఓటరు 18 ఏళ్లు నిండిన భారత పౌరుడై, సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసిగా ఉండటంతోపాటు ఏవైనా ఇతర చట్టాల కింద అనర్హుడు కారాదు.

దేశవ్యాప్తంగా 2025 అక్టోబరు 28న ప్రారంభమైన ‘ఎస్ఐఆర్’ 2026 ఫిబ్రవరి 7కల్లా పూర్తవుతుంది. రెండో దశ కింద ఈ ప్రక్రియను 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహిస్తారు. ఈ ప్రక్రియ కచ్చితమైన, నాణ్యమైన ఓటరు జాబితా తయారీకి దోహదం చేస్తుంది. దేశంలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, విశ్వసనీయ ఎన్నికల పునాదిని ఇది మరింత పటిష్ఠం చేస్తుంది.

‘ఎస్ఐఆర్’ తొలిదశ కింద ఈ ప్రక్రియ బీహార్లో పూర్తి కాగా, ఎలాంటి అప్పీళ్లు దాఖలు కాలేదు. దీంతో ఈ చట్టబద్ధ ప్రక్రియ పూర్తిస్థాయిలో విజయవంతమైనట్లు ఎన్నికల సంఘం విశ్వసిస్తోంది. రెండో దశ కింద

పరిపాలన, ప్రజాస్వామ్య చర్చలు, సంస్థాగత కార్యక్రమాలకు నిరంతరం తోడ్పడుతోంది. తద్వారా తనపై రాజ్యాంగ రూపకర్తల నమ్మకాన్ని, విశ్వాసాన్ని సదా నిలబెట్టుకుంటూ వస్తోంది. ప్రజలకు నోటీసుల జారీ సహా అధికారుల బదిలీ అధికారంగల ఎన్నికల సంఘాలున్న కొన్ని దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనేక ప్రజాస్వామ్య దేశాల ఎన్నికల



అండమాన్-నికోబార్ దీవులు, ఛత్తీస్గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను నిర్వహించారు. ఈ మేరకు 5.33 లక్షల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ద్వారా 'బీఎల్ఓ'లు బాధ్యతలు నిర్వర్తించగా, సుమారు 51 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన పూర్తయింది.

## ఇప్పటిదాకా 8 దఫాలు 'ఎస్ఐఆర్' నిర్వహణ

| | |
|---|---|
| మొదటిది | 1952-56 |
| రెండోది | 1957-61 |
| మూడోది | 1965-66 |
| నాలుగోది | 1983-84 |
| ఐదోది | 1987-89 |
| ఆరోది | 1992-93 |
| ఏడోది | 1995 |
| ఎనిమిదోది | 2002-04 |



## "ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రం బలోపేతం

- ఇప్పటిదాక 'ఎస్ఐఆర్' నిర్వహించిన ప్రతిచోటా కొత్త ఓటర్లను చేర్చగా, మరణించిన వారితోపాటు శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల పేర్లను తొలగించారు.
- దీనివల్ల ఓటర్ల జాబితా మరింత కచ్చితమైనది.. విశ్వసనీయమైనదిగా రూపొందింది.
- ఈ ప్రక్రియ "ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని మరింత బలోపేతం చేస్తూ ఎన్నికలపై ప్రజల్లో విశ్వాసాన్ని ఇనుమడింపజేస్తుంది.

## ఈ ప్రక్రియ విధివిధానాలేమిటి?

- 'బీఎల్ఓ' ప్రతి ఇంటికీ మూడు సార్లు వెళ్లాలి. అవసరమైతే గణన పత్రాలను ఇచ్చి, తిరిగి సేకరించాక వాటిలోని సమాచారాన్ని పాత ఎస్ఐఆర్' రికార్డులతో పోల్చడం ఈ ప్రక్రియలో అత్యంత కీలకాంశం.
- తద్వారా మరణాలు, శాశ్వత వలసలు లేదా పునరావృత నమోదు వంటివాటిని గుర్తించవచ్చు.
- ఈ ప్రక్రియలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ), సహాయ 'ఈఆర్వో', జిల్లా ఎన్నికల అధికారి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు నియమించే బూత్ స్థాయి ఏజెంట్లు పాలుపంచుకుంటారు.
- ఇంటింటికీ వెళ్లి వివరాలు ధ్రువీకరించుకోవడం ఇందులో ప్రధానాంశం. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోని 'బీఎల్ఓ' ఓటర్ల నివాసాలకు వెళ్లి గణన పత్రం అందజేసి, తిరిగి సేకరిస్తారు.
- అనంతరం పాత రికార్డులతో వాటిలోని సమాచారాన్ని సరిపోల్చడం ద్వారా మరణాలు, శాశ్వత వలసలు లేదా పునరావృత నమోదును గుర్తిస్తారు. ఈ సమాచారాన్ని వివిధ దశలలో తనిఖీ చేస్తారు.
- అనంతరం ప్రాథమిక జాబితాను ప్రచురిస్తారు... దీనిమీద అభ్యంతరాలుంటే, జిల్లా మేజిస్ట్రేట్కు తొలి అప్పీల్, ప్రధాన ఎన్నికల అధికారికి రెండో అప్పీల్ దాఖలుకు చట్టపరమైన వెసులుబాటు ఉంది.

సంఘాలకు ఇలాంటి అధికారాలు లేవు. కాబట్టే, భారత ఎన్నికల సంఘం, దాని ఎన్నికల ప్రక్రియ అనేక దేశాలకు ఒక ప్రమాణంగా రూపొందింది. ఈ మేరకు ప్రపంచ ప్రజాస్వామ్య బలోపేతంలో ప్రశంసనీయ కృషికి గుర్తింపుగా, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ 2020 సెప్టెంబరులో ప్రపంచ ఎన్నికల కమిషన్ల సంఘం (అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఎలక్షన్ బాడీస్) చైర్మన్ పదవికి ఎన్నికయ్యారు. అంటే- స్వాతంత్ర్యం పొందిన ఏడు దశాబ్దాల్లోనే ప్రపంచవ్యాప్త ప్రజాస్వామ్య సూత్రాలకు భారత్ అనుసరణీయ అగ్రగామిగా ఆవిర్భవించింది.

**భారత్ అత్యంత భారీ స్థాయిలో ఎన్నికలు నిర్వహించడం యావత్ ప్రపంచ ప్రజానీకాన్ని ఆశ్చర్యపరుస్తోంది. మన ఎన్నికల సంఘానికిగల ఈ అద్భుత సామర్థ్యం సహజంగానే ప్రతి పౌరుడికీ గర్వకారణం అనడంలో సందేహం లేదు. దేశంలో నమోదిత ఓటర్లైన ప్రతి భారత పౌరుడికీ ఓటు వేసే అవకాశం లభించే విధంగా ఎన్నికల సంఘం అన్ని విధాలా కృషి చేస్తుంది.**

**-నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

ఎన్నికల సంఘం నుంచి మారుమూల పల్లెల్లోని గ్రామీణుల దాకా నివసించే పౌరుల వరకూ ప్రతి ఒక్కరి అమూల్య సహకారానికి ఈ విజయం ఒక నిదర్శనం. దేశంలోని ప్రతి రాజ్యాంగ సంస్థ ఎన్నికల సంఘం గౌరవాన్ని నిలబెడుతున్నాయి. పార్టీ రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ సదా ఎన్నికల సంఘం ఆదేశాలను పాటిస్తున్నారు. సుప్రీంకోర్టు సహా మన న్యాయస్థానాల నుంచి, ప్రజానీకం నుంచి తగిన మద్దతు లభిస్తోంది. ఎన్నికల సంఘం ఆదేశాలు, ఎన్నికల ప్రక్రియ అమలులో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్నివైపులా.. అందరూ జాగ్రత్త వహిస్తున్నారు. మునుపటి రోజుల్లో ఎన్నికల సందర్భంగా ప్రతి అభ్యర్థికీ వేర్వేరు రంగు బ్యాలెట్ పెట్టెలుండేవి. వాటిలో తమ అభ్యర్థి లేదా పార్టీ గుర్తుతోపాటు పెట్టె రంగును ప్రజలు గుర్తుంచుకుని, అందులో తమ ఓటు పత్రం (బ్యాలెట్) వేసేవారు. తొలి సార్వత్రిక ఎన్నికలలో ఇలా రంగురంగుల బ్యాలెట్ పెట్టెలు ఉండేవి. అటువంటి కాలం నుంచి, 'ఈవీఎం'లతో ఓటింగ్ నిర్వహించే స్థాయికి భారత్ పురోగమించింది. అంతేకాదు... ఒకప్పుడు పోలింగ్ తర్వాత ఓట్ల లెక్కింపు పూర్తి కావాలంటే రోజులు పట్టేది. కానీ ఇప్పుడు 'ఈవీఎం'ల ద్వారా కేవలం కొన్ని గంటల్లో ఫలితాలు ప్రకటితమవుతున్నాయి.

ఓ గణతంత్ర దేశంలో ఎన్నికల నాడు ఓటు వేయడం ఒక పవిత్ర క్రతువు. అంటే– ఓ యజ్ఞంలో పాల్గొనడంతో సమానం. మాతృభూమి పట్ల మన కర్తవ్యాన్ని ఇది మనకు గుర్తుచేస్తుంది. ప్రతి ఓటూ విలువైనదేనని, ప్రతి వయోజనుడు తప్పక ఓటు వేయాలని

## న్యాయ వ్యవస్థ నిర్ణయాలతో

### పరిణామశీల సంస్కరణలకు బాటలు

*దేశంలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం రాజ్యాంగ సంరక్షక పాత్ర పోషిస్తోంది. అయితే, ఓటు హక్కును బలోపేతంపై రాజ్యాంగం పరిష్కారం చూపలేని కొన్ని అంశాల్లో న్యాయ వ్యవస్థ నిర్ణయాలు అనేక చారిత్రక, పరిణామశీల సంస్కరణలకు బాటలు వేశాయి. ఓటు కేవలం చట్టపరమైన హక్కుకు పరిమితం కాదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛలో కీలకాంశమని కోర్టు స్పష్టం చేసింది...*

## అభ్యర్థుల నేపథ్యం వెల్లడి (ప్రమాణ పత్రం)

ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల నేపథ్యంపై 2002కు ముందు దేశంలోని ఓటర్లకు ఎలాంటి సమాచారం అందుబాటులో ఉండేది కాదు. అలాంటి రోజుల్లో ఓ కేసుపై విచారణ సందర్భంగా– ప్రతి అభ్యర్థి తమ నేర చరిత్ర, విద్యార్హత వివరాలనే కాకుండా తాను, తన జీవిత భాగస్వామి సహా తమపై ఆధారపడిన వారి ఆస్తులు-అప్పుల సమాచారాన్ని వెల్లడిస్తూ ప్రమాణ పత్రం (అఫిడవిట్) దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ తీర్పు వల్ల పార్టీతో అనుబంధం, కులం వంటివాటితో నిమిత్తం లేకుండా అభ్యర్థుల నిజాయితీ, సామర్థ్యంపై సమాచార సహిత వివేచనతో ఓటర్లు నిర్ణయం తీసుకునే వెసులుబాటు లభించింది. తద్వారా పారదర్శకతకు ప్రాధాన్యం పెరగడమే కాకుండా ఎన్నికకు ముందు-పదవీ విరమణ తర్వాత నాయకుల ఆస్తుల అసాధారణ పెరుగుదలపై పర్యవేక్షణకు వీలు కలిగింది.



*స్వాతంత్ర్యానంతరం 1952లో నిర్వహించిన తొలి సార్వత్రిక ఎన్నికలలో మహిళా ఓటర్ల కోసం 27,527 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.*

## 'పై వారెవరూ సమ్మతం కాదు' (నోటా)




ఓటరుకుగల భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కులో అభ్యర్థులందరినీ తిరస్కరించే హక్కు కూడా అంతర్భాగమని 2013లో "పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా" కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ మేరకు 'ఈవీఎం'లో 'నోటా' (పైవారెవరూ సమ్మతం కాదు) బటన్ను ఏర్పరచాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. అంతకుముందు ఎవరికీ ఓటు వేయరాదని భావించే ఓటరు, ఫారం '17ఎ' సమర్పణ ద్వారా ఆ మేరకు ప్రకటించాల్సి వచ్చేది. దీనివల్ల సదరు వ్యక్తి ఎవరన్నది అందరికీ తెలిసిపోయే అవకాశం ఉంటుంది.

## శిక్ష పడిన ప్రజా ప్రతినిధులపై తక్షణం అనర్హత వేటు



"లిల్లీ థామస్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా" (2013) కేసులో ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 8(4)ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అంతకుముందు ఈ నిబంధన ప్రకారం కింది కోర్టులో శిక్ష పడిన ఎంపీ లేదా ఎమ్మెల్యేలు అప్పీళ్ల దాఖలు ద్వారా 3 నెలలపాటు పదవిలో కొనసాగే అవకాశం ఉండేది. అయితే, ప్రస్తుతం రెండేళ్లు లేదా అంతకన్నా ఎక్కువ కాలం కోర్టు శిక్ష విధిస్తే తక్షణమే అనర్హత వేటు పడుతుంది. చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టసభ సభ్యులుగా కొనసాగడం కుదరదని రాజకీయాలు నేరమయం కాకుండా చేపట్టిన ఈ బలమైన చర్య స్పష్టం చేసింది. చట్టం దృష్టిలో సాధారణ పౌరులు, రాజకీయ నాయకులు కూడా సమానమేనని ఈ తీర్పు చాటింది.

స్పష్టం చేస్తుంది. రాజ్యాంగంలో పొందుపరచిన స్వతంత్ర ఎన్నికల సంఘం, స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియ భావన మన ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తూ సమానత్వం, స్వేచ్ఛ హక్కులతో పాటు ప్రతి వ్యక్తి ఓటుకుగల ప్రాధాన్యాన్ని చాటిచెబుతుంది. అందుకే– భారత ప్రజాస్వామ్యం, దాని

## వీవీప్యాట్ వ్యవస్థ

నిష్పక్షపాత ఎన్నికల దిశగా ఓటరు విశ్వాసానికిగల ప్రాధాన్యాన్ని గుర్తించిన సుప్రీంకోర్టు 'ఈవీఎం'లతోపాటు 'వీవీప్యాట్' వ్యవస్థను జతచేయాలని 2013లో ఆదేశించింది. దీంతో ఈ యంత్రంపై 7 సెకన్లపాటు కనిపించే స్లిప్పు ద్వారా ఓటర్లు తామెంచుకున్న అభ్యర్థికే ఓటు వేశామో లేదో ధ్రువీకరించుకునే వీలు కలిగింది.




## ఎన్నికల జ్ఞాపకాలు

### ఒక్క ఓటు కోసం ఎన్నికల బృందం 18 కిలోమీటర్ల నడక

గత లోక్‌సభ ఎన్నికల (2024)లో ఎన్నికల సంఘం 85 ఏళ్లు పైబడిన వారితోపాటు దివ్యాంగులకు 'ఇంటి నుంచే ఓటు' సౌకర్యాన్ని అమలులోకి తెచ్చింది. దీనికింద కేరళలోని ఇడుక్కి లోక్‌సభ నియోజకవర్గం, ఎడమలకుడి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న శివలింగం (92) దరఖాస్తు చేసుకున్నారు. దీంతో బ్యాలెట్ పేపర్ ద్వారా ఆయన తన ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పిస్తూ ముగ్గురు మహిళలు సహా ఒక పోలింగ్ బృందం అడవి దారులలో 5 గంటలపాటు శ్రమించి 18 కిలోమీటర్లు నడిచింది. చివరకు మనవడి సాయంతో శివలింగం తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.



**మన దేశంలో అత్యంత కీలక సంస్థ ఒకటుంది... అది మన ప్రజాస్వామ్యంలో అంతర్భాగం మాత్రమేగాక మన గణతంత్రంకన్నా కూడా ప్రాచీనం- అదే ఎన్నికల సంఘం... జనవరి 25న దీని ఆవిర్భావ దినోత్సవం. దీన్నే మనం 'జాతీయ ఓటర్ల దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నాం. ఈ నేపథ్యంలో మీకందరికీ శుభాకాంక్షలు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం కీలక పాత్రకు మనం శిరసాభివందనం చేస్తున్నాం. ఎన్నికలంటే ప్రజాస్వామ్యానికి ఓ పర్వదినం. అవి ప్రజల సంకల్పాన్ని ప్రకటిస్తాయి... ప్రజాస్వామ్యంలో ఇదే అత్యంత ప్రధానం.**

**-నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

పరిణతి, స్థిరత్వం ప్రపంచ ప్రసిద్ధమయ్యాయి. ఈ ఘనత మొత్తంగా భారత ఓటరుకే దక్కుతుంది. ఇలాంటి విశిష్ట అధికారాన్ని మన రాజ్యాంగం ఓటరుకు ప్రసాదించింది. ఈ వ్యవస్థపై రాజ్యాంగ రూపకర్తలకుగల విశ్వాసాన్ని ప్రతి సార్వత్రిక ఎన్నికలో భారత ఓటర్లు కాలం నుంచి, 'ఈవీఎం'లతో ఓటింగ్ నిర్వహించే స్థాయికి భారత్ పురోగమించింది. అంతేకాదు... ఒకప్పుడు పోలింగ్ తర్వాత ఓట్ల లెక్కింపు పూర్తి కావాలంటే రోజులు పట్టేది. కానీ ఇప్పుడు 'ఈవీఎం'ల ద్వారా కేవలం కొన్ని గంటల్లో ఫలితాలు ప్రకటితమవుతున్నాయి.

ఓ గణతంత్ర దేశంలో ఎన్నికల నాడు ఓటు వేయడం ఒక పవిత్ర క్రతువు. అంటే- ఓ యజ్ఞంలో పాల్గొనడంతో సమానం. మాతృభూమి పట్ల మన కర్తవ్యాన్ని ఇది మనకు గుర్తుచేస్తుంది. ప్రతి ఓటూ విలువైనదేనని, ప్రతి వయోజనుడు తప్పక ఓటు వేయాలని స్పష్టం చేస్తుంది. రాజ్యాంగంలో పొందుపరచిన స్వతంత్ర ఎన్నికల సంఘం, స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియ భావన మన ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తూ సమానత్వం, స్వేచ్ఛ హక్కులతో పాటు ప్రతి వ్యక్తి ఓటుకుగల ప్రాధాన్యాన్ని చాటిచెబుతుంది. అందుకే- భారత ప్రజాస్వామ్యం, దాని పరిణతి, స్థిరత్వం ప్రపంచ ప్రసిద్ధమయ్యాయి. ఈ ఘనత మొత్తంగా భారత ఓటరుకే దక్కుతుంది. ఇలాంటి విశిష్ట అధికారాన్ని మన రాజ్యాంగం

## అపోహ / వాస్తవం

**అపోహ:** హర్యానాలో ఒకే ఇంటి నంబరుతో 501 ఓట్లు పోలయ్యాయి.

**వాస్తవం:** హర్యానాలోని నంబరు: 265 ఇల్లు చిన్నదేమీ కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అక్కడ పూర్వికుల నుంచి సంక్రమించిన ఎకరం స్థలంలో అనేక కుటుంబాలు నివసిస్తున్నాయి. కానీ, ప్రతి కుటుంబానికీ విడిగా ఇంటి నంబరు ఇవ్వలేదు. కాబట్టి, అందరూ అదే నంబరును ఉపయోగించడమే కాకుండా మూడు తరాల వారు ఒకే కుటుంబంగా కలిసి జీవిస్తున్నారు.

**అపోహ:** బీహార్లో ఒక ఓటరుకు 124 సంవత్సరాలు... సుబోధ్ కుమార్ బూత్ స్థాయి ఏజెంట్ పేరు ఓటరు జాబితాలో కనిపించలేదు... రంజు దేవి పేరును నోటీసు జారీ చేసి, బలవంతంగా తొలగించారు.

**వాస్తవం:** బీహార్ కు చెందిన ఓటరు మినతా దేవి వయసు 34 సంవత్సరాలు.. అయితే, ఆమె ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడంలో పొరపాటు వల్ల 124 సంవత్సరాలుగా ముద్రితమైనట్లు ఆమె స్వయంగా పేర్కొన్నారు. ఇక సుబోధ్ కుమార్ పేరు ఓటర్ల జాబితాలో లేదనే సమాచారం తప్పు అని తేలింది. అలాగే, రంజు దేవి తాను తప్పుడు సమాచారం ఇచ్చినట్లు స్వయంగా అంగీకరించింది.



## ఇంటర్నేషనల్ 'ఐడియా' కౌన్సిల్ అధ్యక్ష బాధ్యత స్వీకార ప్రసంగం

***ప్రపంచంలోని ఉత్తమ ప్రజాస్వామ్య దేశాల ప్రముఖులు.....***
***విశిష్ట అతిథులారా!***

- నేను భారతీయుడిని కాబట్టి, ముందుగా భారత దేశం గురించి మీకు వివరిస్తాను.
- భారత్ ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు... ప్రపంచంలో నేడు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కూడా.
- భారత ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగబద్ధ సంస్థ.. ఇది రాజ్యాంగ బాధ్యత కింద రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ-శాసనసభలు, శాసనమండలి ఎన్నికలను నిర్వహిస్తుంది.
- దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలలో 90 కోట్ల మందికిపైగా ఓటర్లతో పారదర్శక ఎన్నికల నిర్వహణ, అర్హత ప్రాతిపదికన కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భారత ఎన్నికల సంఘానికి దాదాపు 75 ఏళ్ల అనుభవం ఉంది.
- లోక్‌సభ ఎన్నికలను 10 లక్షలకుపైగా సిబ్బందితో నిర్వహిస్తున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థగా తననుతాను రుజువు చేసుకుంది.
- మొత్తం 35 ప్రజాస్వామ్య, 2 పరిశీలక దేశాలతో కూడిన ప్రసిద్ధ 'ఇంటర్నేషనల్ ఐడియా' సభ్య దేశాల కౌన్సిల్కు అధ్యక్ష స్థానంలో భారత్ను చూసి ఇవాళ ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడు.
- భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ హోదాగల జ్ఞానేష్ కుమార్ అనే నేను, భారత పౌరుల తరఫున అన్ని దేశాల ప్రతినిధులకూ శుభాకాంక్షలు తెలుపుతూ అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తున్నాను.
- అధ్యక్షుడిగా నా పదవీకాలంలో అన్ని ప్రజాస్వామ్య దేశాల సహకారంతో, ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య ప్రక్రియలలో పారదర్శకతను మరింత పటిష్ఠం చేయడానికి, మెరుగుపరచడానికి ఆదర్శప్రాయంగా కృషి చేస్తామని మీకు హామీ ఇస్తున్నాను.

**జై హింద్.... జై భారత్!**









ఓటరుకు ప్రసాదించింది. ఈ వ్యవస్థపై రాజ్యాంగ రూపకర్తలకుగల విశ్వాసాన్ని ప్రతి సార్వత్రిక ఎన్నికలో భారత ఓటర్లు నిలకడగా బలపరుస్తున్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం అద్భుతంగా పనిచేసింది. అంతేకాకుండా సంస్థ నిర్వహించిన సార్వజనీన కార్యక్రమాలు ఓటింగ్ శాతాన్ని పెంచి, ఓటర్ల విశ్వాసాన్ని మరింత పటిష్ఠం చేశాయి. తద్వారా భారత ఎన్నికల సంఘానికి ప్రపంచవ్యాప్త కీర్తిప్రతిష్ఠలు సముపార్జించి పెట్టాయి. అందువల్ల, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పినట్లు- ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అంకితభావం గల అధికారులు, ఉద్యోగులందరూ జాతీయ సేవకులుగా ప్రస్తుతించదగిన వారు. మన ఎన్నికల ప్రక్రియను మరింత సమర్థంగా రూపొందించడంలో ప్రభుత్వేతర సంస్థల సహకారం కూడా ప్రశంసార్హమే.

*దేశంలో తొలిసారి 1951-52లో ఎన్నికలు నిర్వహించినపుడు భారత్లో ప్రజాస్వామ్యం మనుగడ కష్టసాధ్యమనే భావన వ్యక్తమైంది. అయితే, ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లయిన భారత్ ఇదంతా పూర్తిగా అపోహ మాత్రమేనని నిరూపిస్తూ, ప్రపంచానికే మార్గదర్శిగా మారుతోంది. ఎన్నికల సంఘం ద్వారా నిరంతర ఆవిష్కరణలు, కార్యక్రమాల వల్ల ఎన్నికల సమయంలో వేలిపై వేసే చెరగని సిరా గుర్తు ఒక ఫ్యాషన్ చిహ్నంగా మారింది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓటు వేయడం అత్యంత పవిత్ర కర్తవ్యమని సదా గుర్తుంచుకోవడం ముఖ్యం. భారత ప్రజాస్వామ్యం అంతర్జాతీయ సమాజానికి కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తూనే ఉందనడంలో సందేహం లేదు. ఈ ప్రస్థానంలో భాగస్వామ్య విశిష్టత రీత్యా మన ఓటర్లు, ఎన్నికల సంఘం సదా కొత్త విజయాలు సాధించడ తథ్యం.* ●

గ్రామీణ భారతదేశానికి సరికొత్త ఉపాధి హామీ

# 'ఎంఎన్ఆర్ఇజిఏ' కొత్త రూపం 'వికసిత భారత్-జి రామ్ జి' బిల్లు

*గ్రామీణ ప్రాంతాల ప్రగతి, పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలు. గత దశాబ్దంలో వారికి ఉపాధి-స్వయం ఉపాధి అవకాశాలను పెంచే దిశగా అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఇటీవల 'వికసిత భారత్– జి రామ్ జి' బిల్లుగా వ్యవహరించే "వికసిత భారత్ – ఉపాధి.. జీవనోపాధి మిషన్ (గ్రామీణ) బిల్లు-2025ను పార్లమెంటు ఆమోదించింది. అటుపైన రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఇప్పుడిది చట్టంగా మారింది. ఈ చట్టం గ్రామాల రూపురేఖలను వినూత్నంగా మారుస్తుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రతి పేద కుటుంబానికీ 125 రోజుల ఉపాధి లభించేలా ఈ పథకం హామీ ఇస్తుంది. గ్రామీణ స్వావలంబన, ప్రగతిశీల గ్రామాలపై మహాత్మా గాంధీ దృక్కోణాన్ని ఈ పథకం మరింత బలోపేతం చేస్తుంది...*

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఎంజీఎన్ఆర్ఈజీఏ) కొత్త రూపమిస్తూ ప్రవేశపెట్టిన "వికసిత భారత్–జి రామ్ జి బిల్లు–2025" కేవలం ఉపాధి పథకానికి పరిమితం కాదు. గ్రామీణ భారతాన్ని స్వయం సమృద్ధం చేసేందుకు ఉద్దేశించిన ఒక బృహత్ప్రణాళిక. 'ఎంజీఎన్ఆర్ఈజీఏ' అమలులో అనుభవాల ప్రాతిపదికన ప్రభుత్వం రూపొందించిన ఈ పథకం ఉపాధి కల్పనతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ప్రగతిని, జీవనోపాధి అవకాశాలను బలోపేతం చేసే వ్యవస్థ సృష్టిపై లక్ష్యనిర్దేశం చేసుకుంది. ఎందుకంటే... వికసిత భారత్–2047 గమ్యం చేరాలంటే గ్రామీణ అభివృద్ధి దిశగానూ ఒక పరిణామశీల విధానం అవశ్యం. అందుకే, గ్రామీణ కుటుంబాలకు ఒక ఆర్థిక సంవత్సరంలో వేతన ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారు. గ్రామీణ అభివృద్ధి చట్టాన్ని వికసిత భారత్–2047 జాతీయ దృక్కోణానికి అనుగుణంగా మార్చడం ఈ బిల్లు ప్రధాన లక్ష్యాలలో ఒకటి. పేదరిక నిర్మూలనతోపాటు గ్రామాలలో సుస్థిర మౌలిక సదుపాయాల కల్పనకు ఇదొక నిర్ణయాత్మక పథకంగా రుజువవుతుంది.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లో అమలులోకి వచ్చిన నాటినుంచి వేతన ఉపాధి కల్పన సహా గ్రామీణ ఆదాయ స్థిరీకరణలో, ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనలో కీలక పాత్ర పోషించింది. కాలక్రమంలో గ్రామీణ భారత మౌలిక సదుపాయాలు, ఆకాంక్షలు గణనీయంగా పరిణామం చెందాయి. పెరిగిన ఆదాయాలు, మెరుగైన అనుసంధానం, విస్తృత డిజిటల్ సౌలభ్యం, విభిన్న జీవనోపాధి మార్గాలు వంటివన్నీ గ్రామీణ ఉపాధి అవసరాల స్వభావాన్ని మార్చాయి. అందుకే, కేంద్ర ప్రభుత్వం వికసిత భారత్– ఉపాధి హామీ.. జీవనోపాధి మిషన్ (గ్రామీణ) బిల్లు–2025ను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఇది 'ఎంజీఎన్ఆర్ఈజీఏ' స్థానంలో సమగ్ర చట్టపరమైన మార్పులు తెస్తుంది. ఈ మార్పులు జవాబుదారీతనం, మౌలిక సదుపాయాల ఫలితాలతోపాటు ఆదాయ భద్రతను బలోపేతం చేస్తాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబరు 21న "వీబీ–జి రామ్ జీ బిల్లు–2025"కు ఆమోదం తెలిపారు.



## మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే నాలుగు గ్రామీణ ఉపాధి స్తంభాలు

*"సాధికారత, అభివృద్ధి, సమన్వయం, సంతృప్తత" ప్రాతిపదికగా సుసంపన్న, సమర్థ, స్వయంసమృద్ధ గ్రామీణ భారత పునాదిని 'వికసిత భారత్-జి రామ్ జీ' చట్టం మరింత బలోపేతం చేస్తుంది. ఇది గ్రామీణ కుటుంబాల ఆదాయ భద్రతను పటిష్ఠం చేస్తుంది.. జవాబుదారీతనం, పాలనను ఆధునికీకరిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు దోహదం చేసే నాలుగు ఉపాధి స్తంభాల గురించి కొత్త చట్టం వివరిస్తుంది. సుసంపన్న, సాధికార గ్రామీణ భారత పునాదిని ఇది మరింత శక్తిమంతం చేస్తుంది.*

1



### జలభద్రత.. జల సంబంధిత పనులు

నీటి పారుదల, జల వనరులకు పునరుజ్జీవం, అటవీకరణ, కాలువలు, వరదనీటి పారుదల, భూగర్భ డ్యాములు-కుంటలు-బావుల నిర్మాణం, సామాజిక జల సేకరణ ప్రాంతాల మెరుగుదల, పైకప్పు వర్షజల సేకరణ తదితర జలసంబంధ కార్యక్రమాలు ఇందులో భాగంగా ఉంటాయి.

2




### ప్రాథమిక గ్రామీణ మౌలిక సదుపాయాలు

విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుధ్యం, పునరుత్పాదక ఇంధనం, గ్రామీణ రహదారులు, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో అదనపు గదులు లేదా ప్రాంగణాలు, శ్మశానవాటికలు, గ్రామీణ పార్కింగ్, రవాణా షెడ్లు, జల్ జీవన్ మిషన్ కింద చేపట్టే పనులు వగైరా సామాజిక సౌకర్యాల సంబంధిత మౌలిక సదుపాయాలు దీనికిందకు వస్తాయి.

3



### జీవనోపాధి సంబంధిత మౌలిక సదుపాయాలు

దీనికింద వ్యవసాయం, పశుగణం, మత్స్య సంపద, నైపుణ్యాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి, గ్రామీణ మార్కెట్లు, వారపు సంతలు, ఆహారం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, వృక్ష సంవర్ధన (నర్సరీ) సాగుకు ప్రోత్సాహం నిర్మాణ సామగ్రి తయారీ తదితరాలున్నాయి.

4



### వాతావరణ మార్పు ప్రభావ ఉపశమన పనులు

విపత్తుల ముప్పు తగ్గింపు, వాతావరణ సర్దుబాటు, తుఫాను-వరద బాధిత శిబిరాలు, వరద నిర్వహణ కుంటలు, జల నిల్వ నిర్మాణాలు వంటివి దీనికిందకు వస్తాయి. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఇతరత్రా ప్రజోపయోగ కార్యక్రమాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పారిశుధ్య సంబంధిత పనులు కూడా చేపడతారు.

### ఎంఎన్ఆర్ఇజిఏ తదుపరి దశ: 'వికసిత భారత్-జి రామ్ జి'

'వికసిత భారత్-జి రామ్ జి' పథకం 'ఎంజీఎన్రెగా' తదుపరి దశగా అమలవుతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ ప్రకటించారు. ప్రస్తుతం ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పని లభిస్తుండగా, దాన్ని 125 రోజులకు పెంచుతూ ప్రభుత్వం చట్టపరంగా హామీ ఇచ్చింది. ఉపాధి కల్పనలో విఫలమైతే నిరుద్యోగ భృతి ఇచ్చే నిబంధనను మరింత పటిష్ఠం చేశారు. అలాగే వేతన చెల్లింపు ఆలస్యమైతే అదనపు పరిహారం ఇవ్వాలన్న నిబంధనను కూడా చేర్చారు. దీంతోపాటు పథకం అమలు కోసం ఈ ఏడాది ₹1,51,282 కోట్లకు పైగా భారీ మొత్తాన్ని ప్రతిపాదించారు. వికసిత భారత్ కోసం ప్రగతిశీల, స్వయంసమృద్ధ, పేదరిక రహిత, ఉపాధి సంతృప్త గ్రామాల సృష్టి సహా జల సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి సృష్టి

## చట్టంలోని ప్రధానాంశాలు:

- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద గ్రామీణ కుటుంబాలకు ఏటా 100 రోజులుగా ఉన్న వేతన ఉపాధి హామీ కొత్త చట్టం కింద 125 రోజులకు పెంపు.
- విత్తన, పంట కోత కాలంలో వ్యవసాయ కార్మికుల లభ్యతకు తగినట్లు రాష్ట్రాల్లో ఒక ఆర్థిక సంవత్సరానికి 60 రోజుల విరామ సమయాన్ని ఈ చట్టం అనుమతిస్తుంది. అయితే, 125 రోజుల ఉపాధి అర్హతలో ఎలాంటి మార్పు ఉండదు.
- ఈ చట్టం కింద రూపొందిన పథకం సారాంశాన్ని రాష్ట్రాలు రెండు వార్తాపత్రికలలో ప్రముఖంగా ప్రచురింపజేస్తాయి. అందులో నిబంధనలు-షరతులను కూడా నిర్దేశిస్తాయి.
- ఈ చట్టం కింద కేంద్ర ప్రభుత్వం కొత్త వేతనాలను ప్రకటించేదాకా ప్రస్తుతం చెల్లించే వేతనం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005 నిర్దేశించిన దానికన్నా తక్కువగా ఉండరాదు.
- ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజుల్లోగా పని కల్పించకపోతే, వారు రోజువారీ నిరుద్యోగ భృతికి అర్హులవుతారు. దీనికింద ఎంత చెల్లించాలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి. కానీ, ఆ మొత్తం తొలి 30 రోజులకు వేతన మొత్తంలో 1/4 వంతుకన్నా తగ్గరాదు. ఆర్థిక సంవత్సరంలో మిగిలిన కాలానికి సగంకన్నా తగ్గకూడదు.
- రోజువారీ వేతనాలను వారానికోసారి చెల్లిస్తారు. అయితే, ఎట్టి పరిస్థితుల్లోనైనా పని చేసిన రోజునుంచి 15 రోజుల్లోగా చెల్లించడం తప్పనిసరి.
- ఈ చట్టం కింద చేపట్టే పనులన్నిటినీ గ్రామసభ పర్యవేక్షిస్తుంది. అవసరమైన పత్రాలను పంచాయతీ జారీచేస్తుంది.
- ఈ చట్టం కింద చేపట్టే పనుల వ్యయంలో కేంద్ర, రాష్ట్రాల వాటా నిష్పత్తి... ఈశాన్య-హిమాలయ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలైన ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్లకు 90:10గానూ, ఇతర రాష్ట్రాలు, శాసనసభలుగల కేంద్రపాలిత ప్రాంతాలకు 60:40గానూ ఉంటుంది.
- పనుల పర్యవేక్షణ కోసం బయోమెట్రిక్ ప్రామాణీకరణ, జియో-రిఫరెన్సింగ్, శాటిలైట్ చిత్రాలు, డిజిటల్ మ్యాపింగ్ వంటి విధానాలను ఉపయోగిస్తారు. డిమాండ్, పని, కార్మిక నియామకం, పనుల ప్రగతిపై ప్రత్యక్ష పర్యవేక్షణ కోసం డాష్బోర్డ్ ఆధారిత యంత్రాంగ సహిత మొబైల్ యాప్ను వినియోగిస్తారు.
- సమితులు, జిల్లా స్థాయులలో ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం ఏర్పాటవుతుంది. అలాగే, పరిష్కార ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిస్తుంది.
- ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే రూ.10,000 వరకు జరిమానా విధించే నిబంధన ఉంది.



**బాపూజీ స్వయంగా రామరాజ్యం గురించి ప్రబోధించారు. ఈ దేశం శ్రీరామునితో ముడిపడి ఉంది. కారణమేమిటోగానీ, శ్రీరాముని పేరు ప్రస్తావనకు రాగానే కొందరు కలవరపడ్డారు. అయితే, మహాత్మా గాంధీ స్వయంగా రామరాజ్య స్థాపన గురించి చెప్పారు. ఆయన తుదిశ్వాస విడిచేటప్పుడు కూడా 'హే రామ్' అంటూ శ్రీరాముడిని స్మరించారు. బాపూజీ అంటే మాకు ఎనలేని గౌరవం ఉంది.**

**-శివరాజ్ సింగ్ చౌహాన్**
*కేంద్ర వ్యవసాయ-రైతు సంక్షేమ-గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి*

కార్యకలాపాలు, విపత్తుల ముప్పు తగ్గింపు సంబంధిత ప్రాజెక్టులు చేపడతారు. ఈ చట్టంలో మరొక ప్రత్యేక సదుపాయం కూడా ఉంది... పరిపాలన వ్యయాన్ని 6 నుంచి 9 శాతానికి పెంచారు. ఈ ఏడాది పథకం అమలుకు ప్రతిపాదించిన ₹1,51,282 కోట్ల నిధులలో 9 శాతం... అంటే- సుమారు ₹13,000 కోట్లు. ఈ మొత్తంతో పనుల నిర్వహణలో భాగస్వాములైన పంచాయతీ కార్యదర్శి, ఉపాధి సహాయకులు, సాంకేతిక సిబ్బంది సహా సహోద్యోగులకు సకాలంలో, తగుమేర జీతాలు అందుతాయి. కాబట్టి, వారు పూర్తి సామర్థ్యంతో విధులు నిర్వర్తిస్తారు.

### కొత్త చట్టబద్ధ వ్యవస్థ అవసరం

దేశంలో కీలక సామాజిక-ఆర్థిక మార్పుల దిశగా సంస్కరణలు సదా అవశ్యం. 'ఎంజీఎన్రెగా' 2005లో అమలులోకి వచ్చింది. అయితే, గ్రామీణ భారతం నేడు పరిణామశీలం అవుతోంది. వినియోగంలో



# పార్లమెంటు శీతాకాల సమావేశాలు

## ఉత్పాదకత: లోక్సభ 111 శాతం; రాజ్యసభ 121 శాతం

*పార్లమెంటు శీతాకాల సమావేశాలను 15 రోజుల పాటు నిర్వహించగా లోక్సభ, రాజ్యసభ రెండింటిలోనూ నిర్దేశిత జాబితాను మించి కార్యకలాపాలు సాగాయి. ఈ మేరకు లోక్సభ ప్రణాళిక ప్రకారం చేయాల్సిన పనికన్నా అధికంగా 111 శాతం, రాజ్యసభ 121 శాతం వంతున వ్యవహారాలను పూర్తి చేశాయి. ఈ సమావేశాల్లో భాగంగా 'వీబీ-జీ రామ్ జీ' బిల్లు సహా అనేక కీలక బిల్లులకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. జాతీయ గేయం "వందేమాతరం" 150వ వార్షికోత్సవం నేపథ్యంలో పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా చర్చించాయి.*

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కొన్ని అంతరాయాలు ఎదురైనప్పటికీ ఉభయసభల్లో చర్చలు ఫలవంతంగా సాగాయి. ప్రభుత్వం పలు ప్రధాన బిల్లులను ప్రవేశపెట్టగా, వాటిలో చాలావరకు ఆమోదం పొందాయి. ఈ మేరకు లోక్సభలో 10 బిల్లులకుగాను 8; రాజ్యసభలో 8 చొప్పున మొత్తం 8 బిల్లులను సభ్యులు ఆమోదించారు. ఇక లోక్సభ 92 గంటల 25 నిమిషాలు పనిచేయగా, తొలుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వందేమాతరం'పై చర్చను ప్రారంభించారు. ఇందులో 65 మంది సభ్యులు పాల్గొనగా, దీనిపై సభ 11 గంటల 32 నిమిషాల పాటు చర్చించింది. ఇక రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చర్చకు శ్రీకారం చుట్టగా, 81 మంది సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 12 గంటల 49 నిమిషాల పాటు చర్చ కొనసాగింది.

మరోవైపు ఎన్నికల సంస్కరణలపై లోక్సభలో 2025 డిసెంబరు 9, 10 తేదీలలోనూ... రాజ్యసభలో డిసెంబరు 11, 15, 16, తేదీలలోనూ చర్చించారు. లోకసభలో 62 మంది సభ్యులు పాల్గొన్న ఈ చర్చకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముగింపు పలకగా, రాజ్యసభలో 57 మంది సభ్యులు పాలుపంచుకున్నారు. ఈ అంశంపై లోక్సభలో 10 గంటల 37 నిమిషాల పాటు చర్చ కొనసాగింది.

## పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన బిల్లులు:



- మణిపూర్ వస్తుసేవల పన్ను (రెండో సవరణ) బిల్లు-2025.
- కేంద్ర ఎక్సైజ్ (సవరణ) బిల్లు-2025.
- ఆరోగ్య భద్రత నుంచి జాతీయ భద్రత సెస్ బిల్లు-2025.
- నిధుల వినియోగం (నం.4) బిల్లు-2025.
- రద్దు-సవరణ బిల్లు-2025.
- అందరికీ బీమా.. అందరికీ రక్షణ (బీమా చట్టాల సవరణ) బిల్లు-2025.
- పరిణామశీల భారత్ కోసం అణుశక్తి సుస్థిర వినియోగం-అభివృద్ధి బిల్లు-2025.
- వికసిత భారత్- ఉపాధి.. జీవనోపాధి హామీ కార్యక్రమం (గ్రామీణ): వీబీ-జీ రామ్ జీ బిల్లు-2025.

పెరుగుదల, ఆర్థిక సార్వజనీనత మెరుగుదల, సంక్షేమ పరిధి విస్తరణ తదితరాల కారణంగా పేదరికం స్థాయి దేశంలో 2011-12 నాటి 27.1 శాతం నుంచి 2022-23కల్లా 5.3 శాతానికి తగ్గింది. నేటి గ్రామీణ వాస్తవిక పరిస్థితుల నేపథ్యంలో జీవనోపాధి కార్యక్రమాలు వైవిధ్యంగా మారాయి. దీంతోపాటు డిజిటల్ అనుసంధానం ఫలితంగా విస్తృత, డిమాండ్ ఆధారిత 'ఎం ఎన్ఆర్ఇజిఏ' ఔచిత్యం సరిపోలడం లేదు. ఇకపై 'వికసిత భారత్ జీ రామ్ జీ' చట్టం ఈ అవసరాలను తీరుస్తుంది.

బాలికా శిశు జననం ఒక పండుగ కావాలి

# సాధికార పుత్రిక

## స్వయంసమృద్ధ.... సౌభాగ్య భారత్




*సమాజం, నైతిక విలువలకు రూపమివ్వడంలో, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడంలో దేశమాత పుత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో లింగ నిష్పత్తి క్షీణత సమస్య పరిష్కారం లక్ష్యంగా ప్రారంభించిన 'బేటీ బచావో - బేటీ పఢావో' పథకం జనవరి 22వ తేదీన 12వ ఏడాదిలో ప్రవేశించింది. మరోవైపు జనవరి 24న దేశం జాతీయ బాలికా దినోత్సవం కూడా నిర్వహించుకుంది. బాలికలకు పోషణ, విద్య, గౌరవం లభిస్తే దేశం మరింత శక్తిమంతం కాగలదని ఇది గుర్తు చేస్తుంది. బాలికలు, మహిళల జీవిత చక్రమంతటా భద్రత, రక్షణతోపాటు సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏ విధంగా చేయూతనిస్తున్నాయో ఈ సందర్భంగా తెలుసుకుందాం...*

హర్యానాలోని జింద్ నుంచి 2015 జనవరి 22న ఒక చరిత్రాత్మక కార్యక్రమం శ్రీకారం చుట్టుకుంది. దేశంలో బాలికా లింగ నిష్పత్తి క్షీణత సమస్య పరిష్కారం సహా బాలికలు, మహిళల జీవిత చక్రమంతటా సాధికారత కల్పన లక్ష్యంగా "బేటీ బచావో – బేటీ పఢావో" పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.

ఈ పథకాన్ని 'మిషన్ శక్తి' కింద 15వ ఆర్థిక సంఘం అన్ని జిల్లాలకూ విస్తరింపజేసింది. దీనికి అనుగుణంగా బహుళ రంగ కార్యక్రమాల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభావశీల కార్యకలాపాల కోసం మరిన్ని నిధులు కేటాయించింది. ప్రతి బాలికకు 'జన్మించే హక్కు, సురక్షిత జీవన హక్కు, విద్యా హక్కు, స్వప్న సాకార హక్కు, సారథ్య హక్కు'ల బలోపేతం దిశగా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా "బేటీ బచావో – బేటీ పఢావో, సుకన్య సమృద్ధి ఖాతా, మాతృ వందన యోజన, పీఎం ముద్రా యోజన, స్టాండప్ ఇండియా, పీఎం ఆవాస్ యోజన" సహా అనేక పథకాల ద్వారా మహిళలకు ప్రాధాన్యమిస్తోంది. అంతేకాకుండా వికసిత భారత్లో మహిళల సారథ్యాన ప్రగతిపై దృష్టి సారిస్తోంది. ఈ లక్ష్యనిర్దేశిత చర్యల ఫలితంగా జనన సమయ లింగ నిష్పత్తి స్థిరంగా పెరుగుతోంది.

### 'బేటీ బచావో - బేటీ పఢావో' ద్వారా ప్రవర్తనాత్మక మార్పు

కేంద్ర మహిళా–శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2019–2024 మధ్య అమలు చేసిన వివిధ పథకాల ఫలితాలపై నీతి ఆయోగ్ అధ్యయనం చేపట్టింది. ఈ సందర్భంగా 'బేటీ బచావో – బేటీ పఢావో' (బీబీబీపీ), 'ఒన్ స్టాప్ సెంటర్' కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తేలింది. ముఖ్యంగా 'బీబీబీపీ' ప్రవర్తనాత్మక మార్పును ప్రోత్సహిస్తూ మహిళల భద్రత–సాధికారతను బలోపేతం చేస్తున్నదని స్పష్టమైంది.

బేటీ బచావో – బేటీ పఢావో పథకం దేశంలోని బాలికల జీవితాలను



ప్రగతి

- ఆరోగ్య నిర్వహణ సమాచార వ్యవస్థ గణాంకాల ప్రకారం- దేశవ్యాప్తంగా ఆస్పత్రులలో ప్రసవాలు 2014-15లో 61 శాతం కాగా, 2023-24కల్లా 97.3 శాతానికి పెరిగాయి. గర్భిణుల సంరక్షణకు సంబంధించి తొలి త్రైమాసిక నమోదు కూడా 61 శాతం నుంచి 80.5 శాతానికి చేరింది.
- అలాగే జనన సమయ లింగ నిష్పత్తి 2014-15లో 918 కాగా, 2023-24కల్లా 930కి పెరిగింది.
- దేశంలో 1876 నాటి తొలి జాతీయ జనాభా గణన తర్వాత తొలిసారిగా ప్రతి 1,000 మంది పురుషులకు మహిళల సంఖ్య పెరిగింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (ఎన్ఎఫ్హెచ్ఎస్) ప్రకారం ఇప్పుడు ప్రతి 1,000 మంది పురుషులకు 1,020 మంది మహిళలున్నారు.
- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నివేదిక ప్రకారం... 'ఎన్ఎఫ్హెచ్ఎస్-3'తో పోలిస్తే 18 ఏళ్లలోపు వివాహం చేసుకునే బాలికల సంఖ్య ఇప్పుడు సగానికి తగ్గింది.

## బాలికలను ప్రోత్సహించే దిశగా చర్యలు

- విద్యలో స్థూల నమోదు నిష్పత్తికి సంబంధించి 2024-25లో ప్రాథమిక, సన్నాహక, మధ్య దశల్లో లింగ సమానత్వ సూచీ 1.0 కాగా, మాధ్యమిక దశ 1.1గా నమోదైంది.
- దేశంలోని 97.1 శాతం పాఠశాలల్లో ప్రత్యేక మరుగుదొడ్ల ఏర్పాటు సహా 99.3 శాతం పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం కల్పించారు. పాఠశాల మౌలిక సదుపాయాలు మెరుగు పడటంతో బాలికల నమోదు పెరగడమేగాక బడి మానేసేవారి సంఖ్య తగ్గింది.
- సాంకేతిక విద్యకు సంబంధించి 2014 మొదలు పారిశ్రామిక శిక్షణ సంస్థలలో (ఐటీఐ) చేరే మహిళల సంఖ్య రెట్టింపైంది.
- కేంద్ర ప్రభుత్వ 'ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్, మెరిట్-కమ్-మీన్స్' ఆధారిత విద్యార్థి ఉపకార వేతనాల్లో 30 శాతం బాలికలకు కేటాయించారు.
- ప్రధానమంత్రి ఉన్నత విద్యా ప్రోత్సాహక పథకం (పీఎం-యూఎస్పీ) లో 50 శాతం ఉపకారవేతన స్లాట్లను బాలికలకు కేటాయించారు.
- 'ఖేలో ఇండియా' పథకం కింద 'మహిళల కోసం క్రీడలు' కార్యక్రమం ప్రారంభించగా 29 క్రీడా విభాగాలలో 1.39 లక్షల మంది పాల్గొన్నారు.
- హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, కేరళ, అస్సాం రాష్ట్రాల్లో మహిళా క్రీడాకారుల శిక్షణ కోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 4 ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

## విజయాలు

- కేంద్ర ప్రభుత్వం 2025-26లో లింగ సమానత్వం కోసం రూ.4.49 లక్షల కోట్లు కేటాయించింది. ఇది మొత్తం బడ్జెట్లో 8.86 శాతం.
- 'ఎన్డీఏ' సహా సైనిక పాఠశాలల్లో బాలికలకు ప్రవేశం ప్రారంభం.
- నారీ శక్తి వందన్ చట్టం-2023 ద్వారా లోక్సభ, రాష్ట్ర శాసనసభలలో 33 శాతం సీట్ల రిజర్వేషన్తో మహిళల రాజకీయ సాధికారత చారిత్రక మలుపు తిరిగింది.
- దేశవ్యాప్తంగా 2025 ఆగస్టు వరకు 4.31 కోట్ల 'సుకన్య సమృద్ధి ఖాతా'లు తెరిచారు.
- ఉజ్వల యోజన కింద మహిళల పేరిట 10.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు మంజూరు.
- దాదాపు 90 లక్షల స్వయం సహాయ బృందాల్లోని 10 కోట్ల మంది మహిళలకు సాధికారత ద్వారా గ్రామీణ స్వయం ఉపాధి వినూత్న రూపం సంతరించుకుంటోంది. 'పీఎం ఆవాస్ యోజన' కింద 3కోట్లకు పైగా పక్కా ఇళ్లను మహిళల పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. మహిళల సామర్థ్యంలో ప్రగతికి ఇది ఎంతగానో దోహదం చేస్తోంది.
- 'పీఎం ముద్రా' రుణాల్లో 35.40 కోట్లు మహిళలకు ఇవ్వగా, మొత్తం రుణాలలో ఇవి 68 శాతం కావడం గమనార్హం.
- మహిళల యాజమాన్యంలో 2.21 కోట్ల 'ఎంఎస్ఎంఈ'లు నమోదయ్యాయి.
- దేశంలోని 2.05 లక్షలకు పైగా గుర్తింపు పొందిన అంకుర సంస్థలలో 48 శాతానికి కనీసం ఒక మహిళా డైరెక్టర్ ఉన్నారు.
- భారత అంతరిక్ష శాస్త్రవేత్తలలో దాదాపు 25 శాతం మహిళలే.

**“ మా ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో బాలికలకు సాధికారత, నారీ శక్తి బలోపేతానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. బాలికలకు గౌరవం, అవకాశాలు లభించేలా చూడటంపై మేం నిశితంగా దృష్టి సారించాం.**

-నరేంద్ర మోదీ, *ప్రధానమంత్రి*

మెరుగుపరుస్తోంది. జనన సమయ లింగ నిష్పత్తి మెరుగుదల, విద్యా సౌలభ్యం పెంపు, ఆరోగ్య సంరక్షణ విస్తరణ, మహిళల ఆర్థిక సాధికారతకు ప్రోత్సాహం దిశగా ఈ పథకం ఎంతో మద్దతిచ్చింది. ప్రభుత్వ నిబద్ధత ఫలితంగా ప్రభుత్వ-ప్రభుత్వేతర స్థాయిలలోనూ బాలికలపై ఆలోచన ధోరణిలో ఎంతో మార్పు వచ్చింది. దేశంలో ప్రతి ఆడపిల్లకు గౌరవం, రక్షణ దిశగా బలమైన పునాది పడింది. ఈ పథకం 12వ సంవత్సరంలో ప్రవేశించిన నేపథ్యంలో లింగ సమానత్వం, సాధికారత దిశగా నిరంతర ప్రగతికి భరోసా లభిస్తుంది. ●

**సంప్రదాయ వైద్య విధానాలు**

# తీవ్ర ఆరోగ్య సమస్యలకు సముచిత పరిష్కారాలు




*ప్రపంచంలోని అత్యంత ప్రాచీన సమగ్ర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలలో సంప్రదాయ వైద్య విధానం కూడా ఒకటి. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) పరిధిలోని 170 దేశాలు సంప్రదాయ, అనుబంధ, సమగ్ర వైద్య (టీసీఐఎం) విధానాన్ని అనుసరిస్తున్నాయి. ముఖ్యంగా భారత్, చైనా, జపాన్ వంటి దేశాల్లో సుస్థిర సంప్రదాయ వైద్య వ్యవస్థలున్నాయి. అలాగే ఆఫ్రికా, అమెరికా ఖండాల్లోని దేశాలు కూడా విస్తృతంగా అనుసరిస్తున్నాయి. తీవ్ర ఆరోగ్య సమస్యలకు సంప్రదాయ వైద్య విధానాలను సమగ్ర పరిష్కారంగా పరిగణిస్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ డిసెంబరు 17 నుంచి 19 వరకూ నిర్వహించిన రెండో ప్రపంచ సంప్రదాయ వైద్య సదస్సుకు భారత్ ఆతిథ్యమిచ్చింది. దీని ముగింపు కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు...*

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో "సమతౌల్య పునరుద్ధరణ: ఆరోగ్యం-శ్రేయస్సు విజ్ఞానం.. ఆచరణ" ఇతివృత్తంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ సదస్సును సంయుక్తంగా నిర్వహించాయి. దీన్ని మన దేశంలో నిర్వహించడం ఇది వరుసగా రెండోసారి. విజ్ఞానాధారిత, ప్రజాకేంద్రక, అంతర్జాతీయ సంప్రదాయ వైద్య విధాన రూపకల్పనలో ఇనుమడిస్తున్న భారత్ నాయకత్వం, ఆదర్శప్రాయ కృషితోపాటు ప్రధానమంత్రి మోదీ బలమైన నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలిచింది. శ్రేయస్సు, జీవనశైలి తదితరాలకు మించి తీవ్ర ఆరోగ్య సమస్యలను సంప్రదాయ వైద్యం సమగ్రంగా పరిష్కరించగలదు. ఈ నేపథ్యంలో మూడు రోజులపాటు సాగిన ఈ సదస్సు నిదర్శనాధారిత 'టీసీఐఎం'పై ప్రపంచ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ 'గుజరాత్ డిక్లరేషన్'ను ఆమోదించింది. మెరుగైన సమాచారం-నియంత్రణ చట్రాల ఆవశ్యకత దిశగా ఈ ప్రకటన పిలుపునిచ్చింది. అలాగే సమగ్ర, సాంస్కృతికంగా బలమైన, శాస్త్రీయానుగుణ ప్రపంచ ఆరోగ్య కార్యక్రమం రూపకల్పనలో భారత్ మార్గదర్శకత్వాన్ని ప్రశంసించింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ- గుజరాత్లోని జామ్నగర్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ 'అంతర్జాతీయ సంప్రదాయ వైద్య కేంద్రం' ఏర్పాటు భారత్కు



## ప్రధానమంత్రి మోదీ శ్రీకారం చుట్టిన ఆయుష్ కార్యక్రమాలివే:

- ఆయుష్ రంగ సంబంధిత ప్రధాన డిజిటల్ పోర్టల్ 'మై ఆయుష్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్'ను ప్రారంభించారు. ఇది సంప్రదాయ, అనుబంధ, సమీకృత వైద్యంపై 15 లక్షలకు పైగా రికార్డులతో ప్రపంచంలోనే అత్యంత సమగ్ర డిజిటల్ భాండాగారం.
- ఆయుష్ మార్క్ ఆవిష్కరణ... ఆయుష్ ఉత్పత్తులు, సేవల నాణ్యతకు ఇది ప్రపంచ ప్రమాణంగా నిలుస్తుంది. అలాగే, "రూట్స్ టు గ్లోబల్ రీచ్: 11 ఇయర్స్ ఆఫ్ ట్రాన్స్ఫర్మేషన్ ఇన్ ఆయుష్" పేరిట యోగా శిక్షణపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సాంకేతిక నివేదికతోపాటు పుస్తకావిష్కరణ.
- భారత సంప్రదాయ వైద్య వారసత్వానికి ప్రపంచవ్యాప్త ప్రాధాన్యంలో భాగంగా 'అశ్వగంధ'పై స్మారక తపాలా బిళ్ల ఆవిష్కరణ.
- ఢిల్లీలో కొత్త 'డబ్ల్యూహెచ్ఓ-ఆగ్నేయాసియా' ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవం.. 'డబ్ల్యూహెచ్ఓ-ఇండియా కార్యాలయం కూడా ఇందులోనే ఉంటుంది.
- యోగా ప్రచారం, అభివృద్ధికి సంబంధించి 2021–2025 కాలానికిగాను ప్రధానమంత్రి అవార్డు విజేతలకు సత్కారం.
- ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రధానమంత్రి 'ట్రెడిషనల్ మెడిసిన్ డిస్కవరీ స్పేస్'ను కూడా సందర్శించారు. జాతీయ-అంతర్జాతీయ సంప్రదాయ వైద్య విజ్ఞాన వ్యవస్థల వైవిధ్యం, సుసంపన్నత, సమకాలీన ఔచిత్యాన్ని ఇది చాటిచెప్పింది.

**ట్రెడిషనల్ మెడిసిన్ గ్లోబల్ లైబ్రరీ' పేరిట ఒక ప్రపంచ వేదిక ప్రారంభమైంది. సంప్రదాయ వైద్య సంబంధిత శాస్త్రీయ సమాచారం, విధాన పత్రాలను ఇది ఒకేచోట సురక్షితంగా నిల్వ చేస్తుంది. ఎంతో ఉపయుక్తమైన ఈ సమాచారం ప్రపంచంలో ప్రతి దేశానికీ సమానంగా అందుబాటులో ఉంటుంది. జి20కి భారత్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించిన సందర్భంగా నిర్వహించిన తొలి 'డబ్ల్యూహెచ్ఓ' అంతర్జాతీయ సదస్సులో ఈ లైబ్రరీపై ప్రకటన చేయగా, ఇప్పుడది సాకారమైంది.**

**-నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

*ప్రధానమంత్రి రాసిన వ్యాసం చదవడం కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి*

*భారత్లో 3,844 ఆయుష్ ఆసుపత్రులు, 36,848 డిస్పెన్సరీలు సహా 886 అండర్ గ్రాడ్యుయేట్, 251 పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలు, 7.5 లక్షలకుపైగా నమోదిత వైద్యులు ఉన్నారు. దేశవ్యాప్తంగా ఆయుష్ సేవల విస్తరణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2014లో జాతీయ ఆయుష్ మిషన్ను కూడా ప్రారంభించింది.*

## ప్రపంచ ఆరోగ్య సంస్థ ఢిల్లీ తీర్మానం

*సంప్రదాయ వైద్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఢిల్లీ తీర్మానం ప్రకటితమైంది. సంప్రదాయ వైద్యం సమగ్రతతోపాటు బలపడుతున్న దీని నిదర్శనాధారిత పునాదిని, ఆవిష్కరణలను ఇది స్పష్టం చేసింది. అలాగే, ఆరోగ్యపరమైన వివిధ సవాళ్లకు కొత్త పరిష్కారాలు ఇవ్వగల సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించింది. ఇది ప్రధానంగా కింద పేర్కొన్న 4 రంగాల సంబంధిత తీర్మానాలపై దృష్టి సారించింది:*

- నిదర్శనాధారిత విజ్ఞాన బలోపేతం.
- భద్రత, నాణ్యత, ప్రజల విశ్వాసానికి భరోసా.
- సురక్షిత, ప్రభావశీల సంప్రదాయ వైద్య విధానాల ఏకీకరణ.
- ఆవిష్కరణలు-డిజిటల్ సాంకేతికతల బాధ్యతాయుత వినియోగం.

గర్వకారణమని ప్రకటించారు. అంతేకాకుండా ఇక్కడ నిర్వహించిన ఈ సదస్సు సంప్రదాయ విజ్ఞానం-ఆధునిక పద్ధతుల సమ్మేళనాన్ని ప్రతిబింబించిందని ఆయన పేర్కొన్నారు. వైద్య శాస్త్రం, సంపూర్ణ ఆరోగ్య భవిష్యత్తును మార్చగల అనేక కొత్త కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సంప్రదాయం-సాంకేతికతల సమ్మేళనంతో ప్రపంచ ఆరోగ్య రంగం మరింత ప్రభావశీలం కాగల అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. అంతర్జాతీయ దృక్కోణం రీత్యా ఈ సదస్సు విజయం ఎంతో కీలకం. ఈ సందర్భంగా- ప్రస్తుత 21వ శతాబ్దంలో జీవన సమతౌల్య పరిరక్షణ సవాలు మరింత తీవ్రంగా ఉంటుందని ప్రధానమంత్రి మోదీ వివరించారు. మానవ చరిత్రలో పెనుమార్పును సూచిస్తున్న కృత్రిమ మేధ, రోబోటిక్స్ వంటి నవ సాంకేతిక యుగ ఆవిర్భావం మన భవిష్యత్ జీవన విధానాన్ని అనూహ్య రీతిలో ప్రభావితం చేయగలదు. అందువల్ల- జీవనశైలిలో అటువంటి ఆకస్మిక, భారీ మార్పులతోపాటు శ్రమ రహిత వనరులు-సౌకర్యాల లభ్యత మానవ దేహానికి ఊహించని సవాళ్లను సృష్టిస్తాయని మనం గుర్తుంచుకోవాలి. కాబట్టి, సంప్రదాయ వైద్యానికి సంబంధించి కేవలం ప్రస్తుత అవసరాలపై మాత్రమే కాకుండా భవిష్యత్తుపై ఉమ్మడి బాధ్యత మీదా దృష్టి సారించాలని చెప్పారు. సమతౌల్య పునరుద్ధరణ ఇప్పుడు ప్రపంచ లక్ష్యానికి పరిమితం కాదు... అదొక అంతర్జాతీయ అవసరం. ఈ దిశగా మనం మరింత వేగంగా నిర్దిష్ట చర్యలు తీసుకోవడం అవశ్యం. ●




# అస్సాం, ఈశాన్యం
# భారత అభివృద్ధికి కొత్త ముఖద్వారం

*నేడు అసోం రాష్ట్రంతో పాటు ఈశాన్య భారతం మొత్తం దేశాభివృద్ధికి నూతన చిహ్నాలుగా మారుతున్నాయి. బహుళ విధ అనుసంధానత, ఆయా అభివృద్ధి ప్రాజెక్టులపై ఉన్న నిబద్ధత ఈ ప్రాంతాన్ని ఈ విధంగా రూపాంతరం చెందించింది. అస్సాంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగంతో కలలు సాకారం అవుతున్నాయి. 2025 డిసెంబర్ 20, 21 తేదీల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అసోం రాష్ట్రాన్ని సందర్శించారు. సుమారు రూ. 15,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. దేశ భవిష్యత్తుకు తొలి వెలుగు ఈశాన్య భారతం నుంచే ఉదయిస్తుందని ఈ సందర్భంగా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.*

*ప్రధాన మంత్రి పూర్తి ఆర్టికల్ చదివేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి*

నేడు ప్రపంచం భారత్‌ను చూసే దృష్టికోణం మారింది. దేశ పాత్ర కూడా మారింది. ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి ఇందులో కీలక పాత్ర పోషించింది. భారత ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ, స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే నాటికి అంటే, 2047 దిశగా భారత్ సిద్ధమవుతోంది. దేశంలోని ప్రతి రాష్ట్రం కలసి ముందుకు సాగి, వికసిత్ భారత్ లక్ష్యానికి తమ వంతు సహకారం అందించాలనే దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది. అసోంలోని గువాహటీలో లోక్‌ప్రియ గోపీనాథ్ బోర్డోలాయ్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఈ మిషన్‌కు అసోం, ఈశాన్య భారతం నాయకత్వం వహించడం ఆనందంగా ఉందన్నారు.

గత 10–11 సంవత్సరాల్లో, దశాబ్దాలుగా కొనసాగిన హింసా చక్రానికి ముగింపు పలికే దిశగా దేశం ముందుకు సాగుతోంది. అసోం వనరులు అసోం ప్రజలకే ప్రయోజనం చేకూరేలా ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. హింస ప్రభావిత జిల్లాలు ఇప్పుడు ఆశావహ జిల్లాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. రాబోయే కాలంలో ఈ ప్రాంతాలు పారిశ్రామిక కారిడార్లుగా మారనున్నాయి. నేడు అసోం భారతదేశానికి తూర్పు ద్వారంగా అవతరిస్తున్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అనేక రంగాల్లో వికసిత్ భారత్‌కు అసోం ఇంజిన్‌లా మారనుందని ఆయన పేర్కొన్నారు.

వికసిత్ భారత్ నిర్మాణంలో దేశ రైతులు అత్యంత కీలక పాత్ర పోషించాల్సి ఉంది. అందుకే రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యంగా ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రేయింబవళ్లు కృషి చేస్తోంది. వ్యవసాయ సంక్షేమ పథకాలతో పాటు, రైతులకు ఎరువుల నిరంతర సరఫరా అందటం అత్యంత అవసరం. అసోంలోని నామ్‌రూప్‌లో యూరియా కర్మాగారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, రాబోయే కాలంలో ఈ యూరియా కర్మాగారం రైతులకు ఎరువుల నిరంతర సరఫరాను నిర్ధారిస్తుందని అన్నారు. ఈ ఎరువుల ప్రాజెక్టు సుమారు రూ. 11,000 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇది సంవత్సరానికి 12 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ఎరువులను ఉత్పత్తి చేస్తుంది. నామ్‌రూప్‌లోని ఈ యూనిట్ వేలాది కొత్త ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలను కూడా సృష్టించనుంది.

భారత్ భవిష్యత్తు వృద్ధికి ఈశాన్య భారతమే నాయకత్వం వహిస్తుందని రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు.

## గోపీనాథ్ బోర్డోలాయ్ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం: అభివృద్ధి, వారసత్వాల సమ్మేళనం

*గువాహటీలోని లోక్‌ప్రియ గోపీనాథ్ బోర్డోలాయ్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ టెర్మినల్ భవనం "అభివృద్ధి, వారసత్వం" అనే సూత్రాన్ని ప్రతిబింబిస్తుంది.*

- ఈ టెర్మినల్ అస్సాం అనుసంధానతను, ఆర్థిక విస్తరణను అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మెరుగుపరచడంలో ఒక రూపాంతరాత్మక అడుగు.
- సుమారు 1.4 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ టెర్మినల్, సంవత్సరానికి 1.3 కోట్ల ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యంతో రూపొందించారు.
- రన్‌వే, ఎయిర్‌ఫీల్డ్ వ్యవస్థలు, ఏప్రాన్, టాక్సీవేలలో సేవలను విస్తృతపరచడం ద్వారా దాని సామర్థ్యాలు మరింత పెరిగాయి.
- భారత్‌లో తొలి ప్రకృతి ఇతివృత్తంతో నిర్మించిన విమానాశ్రయ టెర్మినల్‌గా ఇది నిలిచింది. "బాంబూ ఆర్కిడ్స్" అనే ఇతివృత్తం కింద అసోం జీవ వైవిధ్యం, సాంస్కృతిక వారసత్వం నుండి ప్రేరణ పొందిన డిజైన్‌ను కలిగి ఉంది.
- ఈ టెర్మినల్ నిర్మాణంలో ఈశాన్య భారతదేశంలో స్థానికంగా లభ్యమయ్యే సుమారు 140 మెట్రిక్ టన్నుల వెదురును వినూత్నంగా వినియోగించారు.
- దాదాపు లక్షకు పైగా స్థానిక మొక్కలతో అరణ్యాన్ని తలపించే అనుభూతిని అందించే ప్రత్యేకమైన "స్కై ఫారెస్ట్" ప్రయాణికులను ఆహ్వానిస్తుంది.
- పూర్తి శరీర స్కానర్ల ద్వారా వేగవంతమైన భద్రతా తనిఖీలు, ఆటోమేటెడ్ బ్యాగేజ్ హ్యాండ్లింగ్, ఏఐ ఆధారిత విమానాశ్రయ నిర్వహణ వంటి సౌకర్యాలతో ఈ టెర్మినల్ ప్రయాణికుల సౌకర్యాల్లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది.






## కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమోనియా- యూరియా ఎరువుల ప్రాజెక్ట్‌కు భూమిపూజ

- అసోం రాష్ట్రం, దిబ్రూగఢ్ జిల్లా, నామ్‌రూప్‌లోని బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రస్తుత ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమోనియా—యూరియా ఎరువుల ప్రాజెక్ట్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు.
- రైతుల సంక్షేమంపై ప్రధానమంత్రి దృష్టిని ముందుకు తీసుకెళ్తూ, రూ. 10,600 కోట్లకు పైగా అంచనా పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ అసోం, పొరుగు రాష్ట్రాల ఎరువుల అవసరాలను తీర్చనుంది.
- ఈ ప్రాజెక్ట్ దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు, గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించి, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేస్తుంది. ఇది పారిశ్రామిక పునరుజ్జీవనం రైతు సంక్షేమానికి మూలస్తంభంగా నిలుస్తుంది.

“

**అసోం భూమితో నా అనుబంధం, అక్కడి ప్రజల ప్రేమాభిమానాలు, ముఖ్యంగా అస్సాం తల్లులు, సోదరీమణుల ఆత్మీయత నన్ను నిరంతరం ప్రేరేపిస్తూ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి కోసం మా సంకల్పాన్ని మరింత బలపరుస్తున్నాయి.**

నరేంద్ర మోదీ, **ప్రధాన మంత్రి**

## అమరవీరులకు ప్రధానమంత్రి మోదీ నివాళి



చారిత్రక అసోం ఉద్యమంలో అమరవీరులైన వారిని స్మరించుకుంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బోరాగావ్‌లోని అమరవీరుల స్మారక స్థలాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఇది ఆరు సంవత్సరాల పాటు కొనసాగిన మహా ప్రజా ఉద్యమం కాగా, విదేశీయుల రహిత అసోం లక్ష్యంతో పాటు స్వరాష్ట్ర గుర్తింపు రక్షణకు ప్రతీకగా నిలిచింది. అమరవీరుల స్మారకంలో గడిపిన క్షణాలు తనకు ఎంతో భావోద్వేగపూరితమైన అనుభవమని పేర్కొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అసోం అభివృద్ధి, సౌభాగ్యం, సాంస్కృతిక వైభవం కోసం నిరంతరం కృషి చేయాలనే తమ సంకల్పం అచంచలంగా కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## విత్తనం నుంచి మార్కెట్ వరకూ రైతులకు అండగా ప్రభుత్వం

- 2014లో దేశంలో కేవలం 225 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే ఉత్పత్తి అయ్యేది. గత 11 సంవత్సరాలలో యూరియా ఉత్పత్తి సుమారు 306 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది.
- రైతులకు ఒక యూరియా సంచి కేవలం మూడు వందల రూపాయలకే లభిస్తోంది. ఆ ఒక్కో సంచికి భారత ప్రభుత్వం సుమారు రూ. 3,000 ఖర్చు చేస్తోంది.
- ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు సుమారు రూ. 4 లక్షల కోట్లు బదిలీ చేశారు.
- 2025లో రూ. 35,000 కోట్ల విలువైన రెండు కొత్త పథకాలు- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన, దాళ్ళన్ ఆత్మనిర్భర్త మిషన్ ప్రారంభించారు.
- కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా 2025 సంవత్సరంలో రైతులకు రూ. 10 లక్షల కోట్ల పైచిలుకు సహాయం అందించారు.
- పామాయిల్ సహా ఆహార నూనెలకు సంబంధించిన ఒక మిషన్ కూడా ప్రారంభించారు. ఇందులో ఈశాన్య ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది.

దీని కోసం మన కలలను సాకారం చేసుకోవడానికి మనమంతా కలిసి పనిచేయాలి. అసోం అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి. మన సమష్టి కృషి అసోంను కొత్త ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందనే నమ్మకం నాకు ఉంది. అభివృద్ధి చెందిన భారతదేశం అనే కలను మనం తప్పకుండా సాకారం చేస్తాము. అసోం అభివృద్ధి ప్రయాణానికి కొత్త వేగం

బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన వంతెనలు అసోం అనుసంధానానికి కొత్త బలం, ఆత్మవిశ్వాసాన్ని అందించాయి. స్వాతంత్ర్యం తర్వాత ఆరు ఏడు దశాబ్దాల్లో అక్కడ కేవలం మూడు ప్రధాన వంతెనలే నిర్మించబడగా, గత దశాబ్దంలో నాలుగు కొత్త మెగా వంతెనలు పూర్తయ్యాయి. వీటితో పాటు అనేక చారిత్రక ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. బోగిబీల్, ధోలా—సడియా వంటి అత్యంత పొడవైన వంతెనలు అసోంను వ్యూహాత్మకంగా మరింత శక్తివంతం చేశాయి. రైల్వే అనుసంధానంలో కూడా విప్లవాత్మక మార్పు చోటుచేసుకుంది. బోగిబీల్ వంతెన ప్రారంభంతో ఎగువ అసోం, దేశంలోని ఇతర ప్రాంతాల మధ్య దూరం తగ్గింది. గువాహటి నుంచి న్యూ జల్పాయిగూడీ వరకు నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణ సమయాన్ని తగ్గించింది. దేశంలో జలమార్గాల అభివృద్ధి వల్ల అసోం కూడా లాభపడుతోంది. సరుకు రవాణా 140 శాతం పెరిగింది. ఇది బ్రహ్మపుత్ర కేవలం ఒక నది మాత్రమే కాక ఆర్థిక శక్తి ప్రవాహమని నిరూపిస్తోంది. పాండులో తొలి నౌక మరమ్మతు కేంద్రం అభివృద్ధి చెందుతోంది. వారణాసి నుంచి దిబ్రూగఢ్ వరకు నడిచే గంగా విలాస్ క్రూయిజ్‌పై ఉత్సాహం నెలకొంది. దీని ద్వారా ఈశాన్య భారత ప్రాంతం గ్లోబల్ క్రూయిజ్ పర్యాటక పటంలో స్థానం సంపాదించింది ●




కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలు

# ఢిల్లీ మెట్రో విస్తరణ

## మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో ప్రధాన మౌలిక ప్రాజెక్టులకు ఆమోదం

***దేశ అభివృద్ధిలో మౌలిక సదుపాయాలు, అనుసంధానత కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి వేగాన్ని నిరంతరం పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నూతన సంవత్సర కానుకగా ఢిల్లీ మెట్రో విస్తరణకు ఆమోదం లభించింది. దీనితో పాటు మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన ప్రధాన మౌలిక సదుపాయాల ప్రతిపాదనలకు కూడా ఆమోదం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా అనుసంధానత మెరుగుపరచడమే కాకుండా, కోట్లాది మంది ప్రజల రోజువారీ ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుంది.***

**నిర్ణయం: ఢిల్లీ మెట్రో ఫేజ్-వీ (ఏ) ప్రాజెక్ట్‌లో భాగంగా మూడు కొత్త కారిడార్లకు ఆమోదం.**

**ప్రభావం:** మొత్తం 16.076 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్ట్ జాతీయ రాజధానిలో అనుసంధానాన్ని మరింత మెరుగుపరుస్తుంది. ఢిల్లీ మెట్రో ఫేజ్-వీ (ఏ) యొక్క మొత్తం వ్యయం ₹12,014.91 కోట్లు.

**మూడు కొత్త కారిడార్లు:**

1. ఆర్.కె. ఆశ్రమ్ మార్గ్ నుంచి ఇంద్రప్రస్థ వరకు (9.913 కి.మీ)
2. ఏరోసిటీ నుంచి ఐజీఐ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్-1 వరకు (2.263 కి.మీ)
3. తుగ్లకాబాద్ నుంచి కాళింది కుంజ్ వరకు (3.9 కి.మీ)

- ఈ కారిడార్లు సెంట్రల్ విస్టా కారిడార్‌లోని అన్ని ప్రభుత్వ భవనాలకు అనుసంధానాన్ని కల్పించి, అక్కడ పనిచేసే ఉద్యోగులు, సందర్శకులకు మరింత సౌలభ్యతను కలిగిస్తాయి.
- రోజువారీగా సుమారు 60 వేల మంది కార్యాలయ ఉద్యోగులు, 2 లక్షల మంది సందర్శకులు లాభపడే అవకాశం ఉంది.
- ఈ కారిడార్లు కాలుష్యాన్ని, జీవ ఇంధనాల వినియోగాన్ని తగ్గించి, జీవన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.
- ప్రస్తుతం ఢిల్లీ మెట్రో రోజుకు సగటున 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తోంది. నేడు ఢిల్లీ మెట్రో భారత్‌లో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా ఉండటంతో పాటు, ప్రపంచంలోనూ అతిపెద్ద మెట్రో వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది.

**నిర్ణయం: ఒడిశాలోని ఎన్‌హెచ్-326 రహదారిలో కిలోమీటరు 68.600 నుంచి 311.700 వరకు ఉన్న ప్రస్తుత రెండు లైన్ల రహదారిని విస్తరించి బలోపేతం చేయడానికి ఆమోదం లభించింది. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) ప్రాజెక్ట్ డెలివరీ విధానంలో ఈ రహదారిని పేవ్డ్ షోల్డర్లతో కూడిన రెండు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయనున్నారు.**

**ప్రభావం:** ఎన్‌హెచ్-326 అభివృద్ధితో ప్రయాణం మరింత వేగవంతంగా, సురక్షితంగా, నమ్మకంగా మారుతుంది. ఇది దక్షిణ ఒడిశా ప్రాంతం మొత్తం అభివృద్ధికి దోహదపడుతూ, ముఖ్యంగా గజపతి, రాయగడ, కొరాపుట్ జిల్లాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. మెరుగైన రహదారి అనుసంధానతతో స్థానిక ప్రజలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పర్యాటక కేంద్రాలు, మార్కెట్లు, ఆరోగ్య సేవలకు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుంది. అలాగే ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడతాయి. ఇది ప్రాంత సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ ప్రాజెక్ట్‌కు మొత్తం మూలధన వ్యయం రూ. 1,526.21 కోట్లు.

**నిర్ణయం: మహారాష్ట్రలో నాసిక్–సోలాపూర్–అక్కల్‌కోట్ మధ్య 6 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ యాక్సెస్-కంట్రోల్డ్ కారిడార్ నిర్మాణ ప్రాజెక్ట్‌కు బీఓటీ ప్రాతిపదికన ఆమోదం లభించింది.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్ట్ మొత్తం పొడవు 374 కిలోమీటర్లు కాగా, సుమారు రూ. 19,142 కోట్ల పెట్టుబడితో అమలవుతుంది. ఈ కారిడార్ నాసిక్, అహిల్యానగర్, సోలాపూర్ వంటి ముఖ్య ప్రాంతీయ నగరాలను కర్నూలుతో అనుసంధానిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 251.06 లక్షల పని దినాల ప్రత్యక్ష ఉపాధి, 313.83 లక్షల పని దినాల పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయి. అదనంగా, ప్రతిపాదిత కారిడార్ పరిసర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరగడం వల్ల మరిన్ని ఉపాధి అవకాశాలు కూడా సృష్టించబడతాయి. ●





# పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి కొత్త ఊపిరి

***"సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్"ను నిర్ధారించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. దేశంలో దీర్ఘకాలంగా వెనుకబడిన ప్రాంతాలకూ అత్యాధునిక అనుసంధానాన్ని అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 20న పశ్చిమ బెంగాల్‌ను సందర్శించి, సుమారు రూ. 3,200 కోట్ల విలువైన రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను పెంపొందించి పర్యాటకాన్ని ప్రోత్సహించనున్నాయి...***

పశ్చిమ బెంగాల్‌లోని నాడియా నేల ప్రేమ, కరుణ, భక్తి యొక్క సజీవ ప్రతిరూపమైన శ్రీ చైతన్య ప్రభువు అవతరించిన పవిత్ర స్థలం. అదే పశ్చిమ బెంగాల్ భూమి నుంచి, నాడియా జిల్లా రానాఘాట్‌లో రెండు ప్రధాన హైవే ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసి ప్రారంభించి, రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపిరినిచ్చారు. ఈ కొత్త ప్రాజెక్టులు ఈ ప్రాంతం కోల్‌కతా, సిలిగురి మధ్య అనుసంధానాన్ని మరింత మెరుగుపరుస్తాయి. అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాన్ని సాధించడంలో ఆధునిక మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లో ఆధునిక మౌలిక సదుపాయాల్లో భారీగా పెట్టుబడులు పెడుతోంది. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, బరాజ్‌గురి నుంచి కృష్ణనగర్ వరకు నాలుగు లైన్ల రహదారి ఉత్తర 24 పరగణాలు, నాడియా, కృష్ణనగర్, ఇతర ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. దీని వల్ల కోల్‌కతా నుంచి సిలిగురి మధ్య ప్రయాణ సమయం సుమారు రెండు గంటలు తగ్గింది. బరాసత్ నుంచి బరాజ్‌గురి వరకు నాలుగు లైన్ల రహదారి పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ రెండు ప్రాజెక్టులు మొత్తం ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను, పర్యాటకాన్ని విస్తరించనున్నాయి. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి డబ్బు, సంకల్పం లేదా ప్రణాళికలకు ఎలాంటి కొరత లేదు అదనంగా, కేంద్ర ప్రభుత్వం ప్రతి పౌరుడి

ప్రధానమంత్రి రాసిన వ్యాసం చదవడం కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి

## రెండు జాతీయ రహదారి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్‌లో సుమారు రూ. 3,200 కోట్ల విలువైన రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించి శంకుస్థాపన చేశారు.
- నాదియా జిల్లాలోని బరాజగులి–కృష్ణనగర్ మార్గంలో జాతీయ రహదారి-34పై 66.7 కి.మీ పొడవైన నాలుగు లేన్ల విభాగాన్ని ప్రారంభించారు.
- ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్–బరాజగులి మార్గంలో జాతీయ రహదారి-34పై 17.6 కి.మీ పొడవైన నాలుగు లేన్ల విభాగానికి శంకుస్థాపన చేశారు.
- ఈ ప్రాజెక్టులు కోల్‌కతా, సిలిగురి మధ్య కీలక అనుసంధాన మార్గాలుగా పనిచేస్తాయి.
- ఈ ప్రాజెక్టులు ప్రయాణ సమయాన్ని సుమారు 2 గంటలు ఆదా చేస్తాయి. ఇవి వాహనాల వేగవంతమైన, సులభతర ప్రయాణాన్ని నిర్ధారించి, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తాయి.
- వాహన నిర్వహణ ఖర్చులు తగ్గి, కోల్‌కతా, పశ్చిమ బెంగాల్‌లోని ఇతర పొరుగు జిల్లాలతో పాటు పొరుగు దేశాలతో కూడా అనుసంధానం మెరుగుపడుతుంది.



**మీ కలలను నెరవేర్చేందుకు, బెంగాల్ యొక్క దివ్యమైన భవిష్యత్తు కోసం, మీతో భుజం భుజం కలిపి, నా పూర్తి శక్తితో పనిచేస్తాను.**

**నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*

సామర్థ్యాలను పెంపొందించే విధంగా విధానాలను రూపొందిస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "దీనికి ఒక ఉదాహరణ ఇస్తాను. కొంతకాలం క్రితం మనం జీఎస్టీ బచత్ ఉత్సవ్‌ను జరుపుకున్నాం. కేంద్ర ప్రభుత్వం పౌరులకు అత్యవసర వస్తువులను అత్యల్ప ధరలకు అందేలా చూసింది. ఫలితంగా, దుర్గా పూజ, ఇతర పండుగల సమయంలో పశ్చిమ బెంగాల్ ప్రజలు విస్తృతంగా కొనుగోళ్లు చేశారు" అని అన్నారు.

### నాడియా భూమి... ప్రేమ, కరుణ, భక్తికి సజీవ ప్రతిరూపం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ డిసెంబర్ 20 వ తేదీన పశ్చిమ బెంగాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వర్చువల్‌గా ఒక ప్రజా సభను కూడా ఉద్దేశించి ప్రసంగించారు. ప్రేమ, కరుణ, భక్తికి సజీవ ప్రతిరూపమైన చైతన్య మహాప్రభువు అవతరించిన భూమి నాడియా అని పేర్కొన్నారు. నాడియాలోని ప్రతి గ్రామంలో, గంగానదీ తీరంలోని ప్రతి ఘాట్ వద్ద, హరినామ సంకీర్తన ధ్వని ప్రతిధ్వనించినప్పుడు, అది కేవలం భక్తి మాత్రమే కాదు... అది సామాజిక ఐక్యతకు పిలుపు అని ప్రధాని అన్నారు. "హరి నామ్ దియే జగత్ మతాలే... అమర్ ఏక్లా నితాయి!!" అనే భావన... నేటికీ అక్కడి మట్టి, గాలి, నీరు, ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిఉంది.

### వందే మాతరం దేశ నిర్మాణానికి మంత్రంగా మారాలి : ప్రధాని మోదీ పిలుపు

బెంగాల్, బెంగాలీ భాష భారతదేశ చరిత్రను, సంస్కృతిని నిరంతరం సమృద్ధి పరుస్తూ వచ్చాయి. వందే మాతరం అలాంటి ఒక మహత్తర సహకారం. ఈ ఏడాది దేశం 150 ఏళ్ల వందే మాతరం ఉత్సవాన్ని జరుపుకుంటోంది. ఇటీవల భారత పార్లమెంట్ కూడా దాని మహిమకు నివాళులు అర్పించింది. పశ్చిమ బెంగాల్ భూమి అమర గీతమైన వందే మాతరం జన్మస్థలం. ఈ భూమి దేశానికి బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ వంటి మహర్షిని అందించింది. ఋషి బంకిమ్ బాబు వందే మాతరం ద్వారా బానిసత్వంలో ఉన్న భారతదేశంలో ఒక కొత్త చైతన్యాన్ని రేకెత్తించారు. అంతేకాదు, 19వ శతాబ్దంలో వందే మాతరం బానిసత్వం నుంచి విముక్తికి మంత్రంగా మారింది. 21వ శతాబ్దంలో వందే మాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలందరికి పిలుపునిచ్చారు. ఇప్పుడు వందే మాతరాన్ని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించేందుకు ప్రేరణగా మార్చాలి. ఈ గీతం ద్వారా మనమందరం మేల్కొనాలి.



నేతాజీ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పిస్తున్న దేశం

# భారత స్వాతంత్ర్య పోరాటానికి నూతన శక్తినిచ్చిన నేతాజీ ధైర్య సాహసాలు

***ప్రతిభావంతమైన విద్యార్థి, సమర్థవంతమైన పరిపాలకుడు, దృఢ సంకల్పం, పట్టుదల కలిగిన నాయకుడు సుభాష్ చంద్రబోస్ తన సాహసం, వీరత్వంతో భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తిని నింపారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ తన ఆకర్షణీయ నాయకత్వంతో దేశ యువశక్తిని ఏకతాటిపైకి తీసుకొచ్చారు. నేతాజీ దేశానికి చేసిన నిస్వార్థ సేవకు గౌరవంగా, ఆయన జన్మదినమైన జనవరి 23ను ప్రతి సంవత్సరం 'పరాక్రమ్ దివస్' (వీరత్వ దినోత్సవం)గా 2021 నుంచి జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఆయన త్యాగం, అంకితభావం, మాతృభూమి కోసం చేసిన పోరాటం యుగయుగాల పాటు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తాయి....***

సుమారు 35,000 కిలోమీటర్ల దూరాన్ని కారు, జలాంతర్గామి ద్వారా ప్రయాణిస్తూ, వ్యక్తిగత సౌకర్యాలన్నిటినీ త్యజించి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన దేశవాసుల్లో స్వతంత్ర, సార్వభౌమ భారతంపై అపార విశ్వాసాన్ని నాటారు. కలకత్తా నుంచి బెర్లిన్, అక్కడి నుంచి జపాన్ వరకు ప్రయాణిస్తూ భారత విముక్తి కోసం మహత్తర ప్రయత్నం చేసిన నేతాజీ, బ్రిటిష్ అధికారుల ఎదుట అపార గర్వం, ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ఇలా ప్రకటించారు: "నేను స్వేచ్ఛను అడుక్కోను, నేను దాన్ని సాధించి తీరుతాను." భారత భూభాగంపై తొలి స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించిన ఈ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని 2026 జనవరి 23న దేశం ఘనంగా జరుపుకుంటోంది.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ (భారత స్వాతంత్ర్యానికి 75 సంవత్సరాలు) చేపడుతున్న సంకల్పం భారత్ తన స్వరూపాన్ని, తన ప్రేరణలను పునరుద్ధరించుకోవాలన్నదే. ఈ క్రమంలో, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితానికి సంబంధించిన ప్రతి వారసత్వాన్ని దేశం అపార గర్వంతో స్మరిస్తోంది. నేతాజీ ఒకసారి ఇలా అన్నారు: "భారతదేశం పిలుస్తోంది. రక్త సంబంధం పిలుస్తోంది. మేల్కొనండి, మనం కోల్పోవడానికి సమయం లేదు." ఇంత ఉత్సాహభరితమైన పిలుపుని ఇవ్వగలిగింది ఒక్క నేతాజీ మాత్రమే. ఎందుకంటే, అస్తమించని సూర్యుడున్న శక్తినికూడా భారత వీర సంతానం యుద్ధరంగంలో ఓడించగలదని ఆయన నిరూపించారు. స్వేచ్ఛగల భారతదేశానికి స్వేచ్ఛగల ప్రభుత్వ పునాదిని భారత భూభాగంపైనే వేయాలని ఆయన సంకల్పించారు. ఆ వాగ్దానాన్ని నేతాజీ నెరవేర్చారు కూడా. తన సైన్యంతో కలిసి అండమాన్‌కు వచ్చి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

### ప్రజలకు అందుబాటులోకి నేతాజీకి సంబంధించిన ఫైళ్లు

2015లో, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన గోప్యమైన ఫైళ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. తొలి దశగా 33 ఫైళ్లను 2015 డిసెంబర్ 4న విడుదల చేశారు. ఎంతోకాలంగా ఉన్న ప్రజల డిమాండ్‌ను నెరవేర్చుతూ, నేతాజీకి సంబంధించిన 100 ఫైళ్ల డిజిటల్ ప్రతులను 2016 జనవరి 23న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు.



## నేతాజీ వారసత్వాన్ని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు

- 2021 జనవరి 19న, ప్రతి సంవత్సరం జనవరి 23ను 'పరాక్రమ్ దివస్'గా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.
- 2021 జనవరి 23న, నేతాజీ 125వ జయంతి సందర్భంగా, ఈ ఘట్టాన్ని స్మరించేందుకు ఏడాది పాటు కొనసాగే వేడుకలను భారత ప్రభుత్వం ప్రారంభించింది.
- 2015 అక్టోబర్ 14న, ప్రధాని నరేంద్ర మోదీ తన అధికారిక నివాసంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కుటుంబానికి చెందిన 35 మంది సభ్యులను కలిశారు.
- ఆజాద్ హింద్ ప్రభుత్వ స్థాపనకు 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా, 2018 అక్టోబర్ 21న ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జెండా ఆవిష్కరించారు.
- 2019 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆజాద్ హింద్ ఫౌజ్ (ఐఎన్ఏ)కు చెందిన నలుగురు మాజీ సైనికులు రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్నారు.
- 2021 జనవరి 23న, ప్రధాని నరేంద్ర మోదీ కోల్‌కతాలోని నేతాజీ పూర్వీకుల నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నేతాజీ స్మృతిలో ఒక స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేశారు. నేతాజీ లేఖలపై ఒక పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు.
- 2021 జనవరి 23న కోల్‌కతాలో నేతాజీ జీవితంపై ఒక ప్రదర్శన, ప్రొజెక్షన్ మ్యాపింగ్ షో ప్రారంభమయ్యాయి. హౌరా నుంచి నడిచే 'హౌరా–కల్కా మెయిల్' రైలుకు 'నేతాజీ ఎక్స్‌ప్రెస్'గా పేరు మార్చారు.
- కర్తవ్య పథ్‌లో నేతాజీ విగ్రహానికి ప్రముఖ స్థానం కల్పించారు. కర్తవ్య పథ్‌ను సందర్శించే ప్రతి పౌరుడు నేతాజీ కర్తవ్యనిష్ఠను స్మరించుకోవాలన్నదే దీని లక్ష్యం. ఆజాద్ హింద్ ప్రభుత్వం తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అండమాన్ నికోబార్ దీవులకు నేతాజీ ప్రసాదించిన పేర్లు ఇవ్వబడ్డాయి. రాస్ ఐలాండ్‌ను నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్‌గా, హేవ్‌లాక్, నీల్ దీవులను వరుసగా స్వరాజ్ ద్వీప్, షహీద్ ద్వీప్‌లుగా పేరు మార్చారు.
- 2023 జనవరి 23న, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్‌లో నిర్మించబోయే జాతీయ స్మారక చిహ్న నమూనాను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించి, నేతాజీకి అంకితం చేశారు.
- నేతాజీ, ఆజాద్ హింద్ ఫౌజ్ సేవలకు అంకితంగా ఎర్రకోటలో ఒక మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. అలాగే, నేతాజీ పేరుతో తొలిసారిగా 'సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారం' అనే జాతీయ అవార్డును ప్రారంభించారు.

**"నేతాజీ సుభాష్ చంద్రబోస్.. నేను చిన్నప్పటి నుంచి ఈ పేరు విన్నప్పుడల్లా, నా లోపల కొత్త శక్తి ప్రవహించినట్టుగా అనిపించేది. మాటల్లో వివరించలేనంత గొప్ప వ్యక్తిత్వం ఆయనది! ఆయన దూరదృష్టి అంత లోతైనది; దాన్ని పూర్తిగా గ్రహించేందుకు ఎన్నో జన్మలు ఎత్తాల్సి వస్తుంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన చూపిన ధైర్యం, నైతిక బలం అపారమైనవి. ప్రపంచంలోనే అతిపెద్ద సవాళ్లు కూడా ఆయనను వెనక్కి నెట్టలేకపోయాయి. నేను నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు వినమ్రంగా నమస్కరిస్తూ, ఆయనకు వందనం చేస్తున్నాను.**

**నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*

### 'పరాక్రమ్ దివస్' సందర్భంగా యువతతో చర్చా కార్యక్రమం

2025 జనవరి 20న, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని 'పరాక్రమ్ దివస్'గా నిర్వహించిన సందర్భంగా, 'నో యువర్ లీడర్స్' (మీ నాయకులను తెలుసుకోండి) కార్యక్రమం కింద వివిధ పాఠశాలల విద్యార్థులు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంటరీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీస్ (ప్రైడ్) నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ కార్యక్రమంలో పాల్గొన్న యువత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ చేసిన సేవలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆయన జీవన విలువలు, ఆదర్శాలను స్మరించారు.



రాష్ట్ర ప్రేరణ స్థల్

# ఆత్మగౌరవం, ఐక్యత సేవకు ప్రతీక

***డిసెంబర్ 25న, సుపరిపాలనకు కొత్త రూపమిచ్చినవారిగా మాత్రమే కాకుండా పోఖ్రాన్, కార్గిల్ విజయాల ద్వారా వీరగాథను లిఖించిన భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోదీ లక్నోలో 'రాష్ట్ర ప్రేరణ స్థల్'ను ప్రారంభించారు. ఈ సముదాయంలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గారి 65 అడుగుల ఎత్తైన కంచు విగ్రహాలు ఉన్నాయి. ఇవి రాజకీయ ఆలోచన, జాతి నిర్మాణం, ప్రజాజీవితంలో వారి విశిష్ట సేవలను ప్రతిబింబిస్తున్నాయి.***

డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ "ఒక దేశానికి రెండు రాజ్యాంగాలు, రెండు రాష్ట్రాధిపతులు, రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు" అనే మంత్రంతో ఏకీకృత భారతానికి పునాది వేశారు. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ 'అంతర్గత మానవత్వం' అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమం కోసం అంత్యోదయ (అత్యంత పేదల అభ్యున్నతి) లక్ష్యాన్ని నిర్దేశించారు. జాతీయ సంక్షేమానికి సంబంధించిన ఈ ధారను జాతీయవాద ఆలోచనలకు చెందిన మహాకవి, జాతీయ వీరుడు అటల్ బిహారీ వాజపేయి ముందుకు తీసుకెళ్లారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో అటల్ బిహారీ వాజపేయి జీవితానికి, ఆదర్శాలకు నివాళిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, డిసెంబర్ 25 దేశానికి చెందిన ఇద్దరు మహానుభావుల జయంతులు కలిసివచ్చే విశిష్టమైన రోజని అన్నారు. భారతరత్న అటల్ బిహారీ వాజపేయి, భారతరత్న మహామన మదన్ మోహన్ మాలవీయ... ఈ ఇద్దరు మహానుభావులు భారతదేశపు గుర్తింపు, ఐక్యత, గౌరవాన్ని కాపాడుతూ జాతి నిర్మాణంలో చెరగని ముద్ర వేశారు.

డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఐక్యత, సమగ్రత, దృఢమైన జాతి నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన దూరదృష్టి గల నాయకుడు. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ భారతదేశాన్ని స్వావలంబన, సౌభాగ్యం, సాంస్కృతికంగా బలమైన దేశంగా తీర్చిదిద్దేందుకు మూలాలతో అనుసంధానించే మార్గాన్ని చూపించారు. అటల్ బిహారీ వాజపేయి భారతదేశాన్ని ప్రపంచ పటంలో బలమైన అంతర్జాతీయ శక్తిగా నిర్ద్వంద్వంగా స్థాపించారు. ఈ ముగ్గురు మహానుభావుల 65 అడుగుల ఎత్తైన కంచు విగ్రహాలు లక్నోలోని రాష్ట్ర ప్రేరణ స్థల్‌లో ఏర్పాటు చేయబడటం ద్వారా జాతీయవాద ఆదర్శాలు, సూత్రాలకు స్పష్టమైన ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. ఆలోచన, సంస్కృతి, జాతీయ చైతన్యాల ఈ విశిష్ట సంగమం అభివృద్ధి చెందిన భారతదేశం, అభివృద్ధి చెందిన ఉత్తరప్రదేశ్‌కు కొత్త ప్రేరణాత్మక కథనాన్ని సృష్టించేందుకు



ప్రధానమంత్రి రాసిన వ్యాసం చదవడం కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి

## స్వర్ణ భారతానికి దారి చూపుతున్న రాష్ట్రీయ ప్రేరణ స్థల్

- లక్నో అభివృద్ధి ప్రాధికార సంస్థ 65 ఎకరాల విస్తీర్ణంలో కమలాకారంలో రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను అభివృద్ధి చేసింది.
- ఇదే ప్రాంతంలో కొన్ని నెలల క్రితం వరకు 6.5 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తతో కూడిన భారీ కొండ ఉండేది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృఢ సంకల్పంతో ఆ చెత్తను శాస్త్రీయంగా తొలగించి, మొత్తం ప్రాంతాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన సముదాయంగా మార్చారు.
- ఈ సముదాయంలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ల 65 అడుగుల ఎత్తైన కంచు విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఇవి భారత రాజకీయ ఆలోచన, జాతి నిర్మాణం, ప్రజా జీవితంలో వారి చెరగని సేవలను ప్రతిబింబిస్తున్నాయి.
- రూ. 230 కోట్ల వ్యయంతో నిర్మించబడిన ఈ అద్భుత ప్రాంగణంలో ఒకేసారి రెండు లక్షల మంది చేరగల సామర్థ్యం ఉంది. ఇందులో ధ్యాన మందిరం, గ్రంథాలయం, మూడు వేల మందికి సరిపడే విశాలమైన అంఫిథియేటర్, సుందరంగా అలంకరించిన ఉద్యానవనం ఉన్నాయి.
- మ్యూజియంలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి ల మహత్తర జీవితం, తత్వాలు, పోరాటాలు, ఆలోచనలను దృశ్య కథనాల రూపంలో ప్రదర్శిస్తున్నారు.

> **రాష్ట్ర ప్రేరణ స్థల్ భారతదేశానికి ఆత్మగౌరవం, ఐక్యత, సేవ అనే మార్గాన్ని చూపిన సిద్ధాంతానికి ప్రతీక. డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి విగ్రహాలు చాలా ఎత్తులో నిలిచివున్నాయి, అయితే అవి అందించే ప్రేరణ మరింత ఘనమైనది.**
>
> **నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*

సిద్ధంగా ఉంది. డా. ముఖర్జీ, పండిత్ దీన్‌దయాళ్, అటల్ జీ వారి ప్రేరణ, వారి దూరదృష్టి గల కార్యాచరణ, ఈ మహత్తరమైన విగ్రహాలే అభివృద్ధి చెందిన భారతదేశానికి బలమైన పునాదిగా నిలుస్తాయని ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

ఈ రోజు వారి విగ్రహాలు మనలో కొత్త శక్తిని నింపుతున్నాయి. నేడు గర్వంగా చెప్పగలను.. ఉత్తరప్రదేశ్‌లోని కష్టపడే ప్రజలు ఒక కొత్త భవిష్యత్తును రచిస్తున్నారు. ఒకప్పుడు చట్టవ్యవస్థ బలహీనంగా ఉందని గుర్తించబడిన ఉత్తరప్రదేశ్, ఈ రోజు అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ రోజు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం దేశపు పర్యాటక పటంలో వేగంగా ఎదుగుతోంది. అయోధ్యలోని భవ్య రామ మందిరం, కాశీ విశ్వనాథ ధామ్‌లు ప్రపంచానికి కొత్త గుర్తింపులకు ప్రతీకలుగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రేరణ స్థల్ వంటి ఆధునిక నిర్మాణాలు ఉత్తరప్రదేశ్ యొక్క కొత్త ప్రతిచాయను మరింత ప్రకాశింపజేస్తున్నాయి.

### మహారాజా బిజ్లీ పాసీకి ఘన నివాళులు

డిసెంబర్ 25 మహారాజా బిజ్లీ పాసీ జయంతి కూడా. లక్నోలోని ప్రసిద్ధ బిజ్లీ పాసీ కోట రాష్ట్ర ప్రేరణ స్థల్‌కు దగ్గరలోనే ఉంది. వీరత్వం, సుపరిపాలన, సమగ్రత అనే మహారాజా బిజ్లీ పాసీ వారసత్వాన్ని పాసీ సమాజం గర్వంగా ముందుకు తీసుకెళ్లింది. 2000 సంవత్సరంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి మహారాజా బిజ్లీ పాసీ గౌరవార్థం ఒక తపాలా బిళ్లను విడుదల చేయడం కూడా ఒక విశేష సంగతే. ఈ పుణ్యదినాన మహారాజా బిజ్లీ పాసీకి నేను శ్రద్ధాభివందనం చేస్తున్నాను అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు.

వీర బాల పురస్కార్

# అసాధారణ ధైర్యసాహసాలు, ప్రతిభ చూపిన యువతకు సత్కారం

***సాహిబ్జాదాల(వీర కుమారులు) వీరత్వం నుంచి ప్రేరణ పొందిన కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 26ను 'వీర్ బాల్ దివస్'గా జరుపుకోవడం ప్రారంభించింది. నాలుగు సంవత్సరాల్లో ఈ కొత్త సంప్రదాయం సాహిబ్జాదాల స్ఫూర్తిదాయక కథలను కొత్త తరానికి చేరవేయడమే కాకుండా 'ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' ద్వారా ధైర్యవంతమైన, సాహసోపేతమైన, ప్రతిభావంతమైన యువతను ప్రోత్సహించే వేదికను కూడా సృష్టించింది. 2025 డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌లను ప్రదానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్ మండపంలో నిర్వహించిన వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.***

ప్రతి ఏడాది కళలు, ధైర్యం, సామాజిక సేవ, విజ్ఞానం వంటి రంగాల్లో అసాధారణ సేవలు చేసిన పిల్లలకు ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌ను అందజేస్తారు. 20 మంది అవార్డు గ్రహీతల్లో కేవలం ఏడేళ్ల వయసున్న వాకా లక్ష్మీ ప్రగ్య అత్యంత చిన్నవయస్కురాలిగా నిలిచింది. ప్రతిభకు వయస్సుతో సంబంధం లేదని ఇది నిరూపిస్తుంది. ఇటువంటి ప్రతిభావంతమైన పిల్లల వల్లే భారత్ ప్రపంచ వేదికపై చదరంగ శక్తిగా గుర్తింపు పొందుతోంది. పురస్కార గ్రహీతలు అజయ్ రాజ్, మహమ్మద్ సిదాన్ పి చూపిన ధైర్యం ఎంతో ప్రేరణాత్మకం. వారు తమ ధైర్యం, చురుకైన ఆలోచనలతో ఇతరుల ప్రాణాలను కాపాడారు. దురదృష్టవశాత్తు, తొమ్మిది ఏళ్ల వ్యోమ ప్రియ, పదకొండు ఏళ్ల బహదూర్ కమ్లేష్ కుమార్ ఇతరుల ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో వీరమరణం పొందారు. అవార్డు గ్రహీతల్లో పది ఏళ్ల శ్రవణ్ సింగ్ కూడా ఉన్నాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో యుద్ధ ప్రమాదాలు తీవ్రంగా ఉన్నప్పటికీ, తన ఇంటి సమీపంలోని సరిహద్దులో మోహరించిన భారత సైనికులకు క్రమం తప్పకుండా నీరు, పాలు, లస్సీ సరఫరా చేశాడు. దివ్యాంగురాలైన శివాని





దేశ యువత పెద్ద కలలు కనాలని, కలిసంగా పనిచేయాలని, తమ ఆత్మవిశ్వాసం ఎప్పుడూ తగ్గకుండా చూసుకోవాలని నేను ఆశిస్తున్నాను. భారతదేశ భవిష్యత్తు కేవలం మన పిల్లల, యువత భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటేనే ఉజ్వలంగా ఉంటుంది. వారి ధైర్యం, ప్రతిభ, నిబద్ధత దేశ ప్రగతికి మార్గదర్శకమవుతాయి

**నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

## వీర్ బాల్ దివస్ సందర్భంగా అనేక కార్యక్రమాల నిర్వహణ

వీర్ బాల్ దివస్ రోజు, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పిల్లలు, పెద్దలు పాల్గొనే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. పౌరులకు వీర కుమారుల అసాధారణ ధైర్యం, వారి అత్యున్నత త్యాగం గురించి తెలుసుకోడానికి, అవగాహన కలిగించడానికి, అదేవిధంగా దేశానికి చెందిన ఈ యువ వీరుల అజేయమైన ధైర్యాన్ని, త్యాగాన్ని, శౌర్యాన్ని గౌరవించడానికి, స్మరించుకోవడం ఈ కార్యక్రమాల ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాలలో కథల చెప్పడం, కవితా పఠనం, పోస్టర్ తయారీ, వ్యాస రచన పోటీలు ఉన్నాయి. డిసెంబర్ 26ను 'వీర్ బాల్ దివస్'గా నిర్వహించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి 9, 2022న, శ్రీ గురు గోబింద్ సింగ్ వారి ప్రకాష్ పర్వ్ సందర్భంగా ప్రకటించారు. ఇది ఆయన కుమారులైన సాహిబ్‌జాదా బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేహ్ సింగ్ యొక్క త్యాగాన్ని గుర్తుగా నిర్వహించుకుంటారు.

### వీర్ బాల్ దివస్: సాహిబ్‌జాదల ధైర్యాన్ని గౌరవించడం

వీర్ బాల్ దివస్ అనేది పిల్లల ధైర్యాన్ని, భక్తిని స్మరించుకునే రోజు. సాహిబ్జాదా అజిత్ సింగ్, సాహిబ్జాదా జుఝార్ సింగ్, సాహిబ్జాదా జోరావర్ సింగ్ సాహిబ్జాదా ఫతే సింగ్ చాలా చిన్న వయస్సులోనే తమ కాలంలోని అతిపెద్ద శక్తిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆ పోరాటం భారతదేశం యొక్క ప్రాథమిక ఆదర్శాలకు, మత మౌఢ్యానికి మధ్య జరిగింది. అది సత్యానికి, అసత్యానికి మధ్య జరిగిన యుద్ధం. ఆ యుద్ధంలో ఒక వైపు పదవ గురువు, శ్రీ గురు గోవింద్ సింగ్ జీ, మరో వైపు పాలకుడు ఔరంగజేబు ఉన్నారు. ఆ సమయంలో సాహిబ్జాదాలు చాలా చిన్నవారు, కానీ ఇది ఔరంగజేబుకు, అతని క్రూరత్వానికి ఎలాంటి తేడా కలిగించలేదు. మన గురువులు సాధారణ మానవులు కారు. వారు తపస్సుకు, త్యాగానికి ప్రతిరూపాలు. ఆ ధైర్యవంతులైన సాహిబ్జాదాలు ఆ వారసత్వాన్ని వారి నుండి పొందారు. అందుకే ఒక్క సాహిబ్జాదా కూడా వెనుకాడలేదు. సాహిబ్జాదా అజిత్ సింగ్ మాటలు ఇప్పటికీ ఆయన ధైర్యగాథను చాటి చెబుతున్నాయి: "నా పేరు అజిత్ (అజేయుడు), నేను ఓడిపోను; ఒకవేళ ఓడిపోయినా, నేను సజీవంగా తిరిగి రాను!"

హోసూరు ఉప్పర ఆర్థిక, శారీరక అశక్తతను అధిగమించి క్రీడా ప్రపంచంలో అసాధారణ విజయాలు సాధించింది. అదే విధంగా, వైభవ్ సూర్యవంశీ అత్యంత పోటీగల క్రికెట్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకొని అనేక రికార్డులు నెలకొల్పాడు. అవార్డు పొందిన ప్రతి చిన్నారి విశేషమైన విజయాలను సాధించిన వారే.

ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార గ్రహీతల సమక్షంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగించారు. వారిలో కొందరు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని, మరికొందరు సామాజిక సేవ, పర్యావరణ రంగాల్లో ప్రశంసనీయమైన కృషి చేశారని అన్నారు. కొందరు విజ్ఞానం, సాంకేతికతలో కొత్త ఆవిష్కరణలు చేయగా, అనేక మంది యువత క్రీడలు, కళలు, సాంస్కృతిక రంగాలకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ అవార్డు గ్రహీతలకు నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, ఈ గౌరవం కేవలం మీకే కాదు, మీ తల్లిదండ్రులు, మీ గురువులు, మీ మార్గదర్శకులు చేసిన కృషికి కూడా నివాళి అని అన్నారు.

"बालादपि ग्रहीतव्यं युक्तमुक्तं मनीषिभिः," అంటే చిన్నపిల్లలు చెప్పినా అది బుద్ధిమంతమైన మాట అయితే దాన్ని స్వీకరించాలి. అంటే వయస్సు ఎవరు చిన్నవారు, ఎవరు గొప్పవారు అన్నది నిర్ణయించదు. మీ కార్యాచరణలు, మీ సాధనల ద్వారానే మీరు గొప్పవారవుతారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే ఇతరులకు స్ఫూర్తినిచ్చే పనులు చేయవచ్చని, మీరు అది చేసి చూపించారని అన్నారు. ఈ విజయాలను కేవలం ఆరంభంగా మాత్రమే చూడాలి. మీరు ఇంకా ఎంతో ముందుకు వెళ్లాలి. మీ కలలను ఆకాశాన్ని తాకే స్థాయికి తీసుకెళ్లాలి అని అన్నారు.





శాంతి బిల్లు, 2025

# భద్రమైన, పరిశుభ్రమైన, శక్తివంతమైన రేపటికి స్థిరమైన పునాది

## 'భద్రత ముందుగా, ఉత్పత్తి తరువాత'

***భారతదేశం నెట్ జీరో @2070 నిబద్ధతతో ముందుకు సాగుతోంది. ఈ నిబద్ధతను బలోపేతం చేయడానికి, 2047 నాటికి పెరుగుతున్న ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి నిరంతరాయంగా సరఫరాను నిర్ధారించడం కోసం 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించే లక్ష్యంతో కూడా కృషి చేస్తోంది. ఈ దార్శనికతతో, పార్లమెంటు సస్టైనబుల్ హార్నెస్సింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లు-2025 (శాంతి బిల్లు) ను ఆమోదించింది. ఇది ప్రపంచ పరిశుభ్ర ఇంధనాన్ని స్వీకరించడంలో భారతదేశం యొక్క విశ్వాసం, శాస్త్రీయ పరిపక్వత బాధ్యతను స్పష్టంగా ప్రదర్శిస్తుంది...***

శాంతి బిల్లు, 2025, కేవలం బిల్లు మాత్రమే కాదు.. పరిశుభ్ర ఇంధనం ద్వారా జీవితంలో వచ్చిన కొత్త పరివర్తన. భారతదేశ పౌర అణు ఇంధన రంగాన్ని ఆధునీకరించడానికి ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ద్వారా, భారతదేశం తన అణు ఇంధన రంగాన్ని ఆధునీకరించే దిశగా చర్యలు తీసుకుంటుంది. ఈ బిల్లు ప్రకారం, ప్రైవేట్ సంస్థలు అణు విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ ఉత్పత్తి, పరికరాల తయారీ, కొన్ని ఎంపిక చేసిన కార్యకలాపాల నిర్వహణలో పాల్గొంటాయి. అయితే భద్రత, వ్యూహాత్మక నియంత్రణ ప్రభుత్వం వద్దనే ఉంటుంది. ఇంకా, రేడియేషన్ ఎక్స్‌పోజర్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలకు ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఈ బిల్లు అణుశక్తి చట్టం, 1962, అణు నష్టానికి పౌర బాధ్యత (సీఎల్ఎన్‌డీ) చట్టం, 2010 యొక్క నిబంధనలను ఏకీకృతం చేస్తుంది అదేవిధంగా హేతుబద్ధం చేస్తుంది. ఇది అణుశక్తి నియంత్రణ బోర్డుకు చట్టబద్ధమైన హోదాను కూడా ఇస్తుంది.ఈ బిల్లు ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పరిశ్రమ, పరిశోధన, ఇతర శాంతియుత అనువర్తనాల్లో అణు, రేడియేషన్ సాంకేతిక పరిజ్ఞానాల వినియోగానికి నియంత్రణ చట్రాన్ని అందిస్తుంది. ఇది పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణలకు సంబంధించిన పరిమిత కార్యకలాపాలను లైసెన్సింగ్ నుండి మినహాయించింది. నియంత్రణ స్వాతంత్ర్యం, అధికారాన్ని బలోపేతం చేయడానికి అణుశక్తి నియంత్రణ బోర్డు (ఏఈఆర్‌బీ) కు అధికారిక చట్టబద్ధమైన గుర్తింపును కూడా మంజూరు చేస్తుంది.

## అణు భద్రతపై రాజీ లేదు.. బిల్లులో ప్రతిదీ స్పష్టంగా ఉంది

- ఇకపై కేవలం మెరుగైన నిర్వహణ మాత్రమే కాదు.. భద్రత కోసం ఒక చట్టం కూడా ఉంది. భద్రత, కఠినమైన చట్టపరమైన బాధ్యత. అన్ని భద్రతా నిబంధనలు ఇప్పుడు ఒకే, స్పష్టమైన, ఏకీకృత చట్టంలో పొందుపరచబడ్డాయి.
- బలమైన అణు "పర్యవేక్షణ సంస్థ": శాంతి బిల్లు అణుశక్తి నియంత్రణ బోర్డు (ఏఈఆర్‌బీ)కి చట్టబద్ధమైన హోదాను మంజూరు చేస్తుంది. ఏదైనా అణు కర్మాగారాన్ని తనిఖీ చేయడానికి, లోపాలను గుర్తించడానికి, భద్రతా ప్రమాణాలు పాటించకపోతే వెంటనే దాన్ని మూసివేయడానికి దీనికి ఇప్పుడు చట్టపరమైన అధికారం ఉంది.
- అందరికీ సమాన నియమాలు: సైట్‌ను ఎంచుకున్నా, నిర్మించినా లేదా కార్యకలాపాలను ప్రారంభించినా, ప్రైవేట్ కంపెనీలు కూడా కఠినమైన బహుళ-దశల లైసెన్సింగ్ ప్రక్రియ ద్వారా వెళ్ళవలసి ఉంటుంది.
- కొత్త తరం భద్రతపై ప్రాధాన్యత: బిల్లు నిష్క్రియాత్మక భద్రతా వ్యవస్థలను కలిగి ఉన్న చిన్న మాడ్యులర్ రియాక్టర్‌లను (ఎస్ఎంఆర్) ప్రోత్సహిస్తుంది. ఇది మానవ తప్పిదాలను తగ్గిస్తుంది.
- స్పష్టమైన లైసెన్సింగ్ నియమాలు: అణు కర్మాగారాన్ని ఎవరు నిర్మించగలరు, నిర్వహించగలరు ఇప్పుడు స్పష్టంగా నిర్వహించారు. జవాబుదారీతనం పూర్తిగా స్పష్టమవుతుంది.
- అధిక-రిస్క్ విధులు కేంద్ర ప్రభుత్వం పరిధిలోనే: శాంతి బిల్లు కొన్ని రంగాలలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతిస్తుంది, కానీ ఇంధన చక్రం వంటి అత్యంత సున్నితమైన విధులు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయి.
- ప్రతి దశలో భద్రత తప్పనిసరి: ప్లాంట్ సంస్థాపన నుండి తొలగింపు వరకు ప్రతి దశలో భద్రతా తనిఖీలు ఇప్పుడు చట్టబద్ధంగా అవసరం.
- ప్రతి పనికి ముందు అనుమతి అవసరం: రేడియేషన్ ప్రమాదాన్ని కలిగించే ఏదైనా పనికి ముందస్తు ప్రత్యేక భద్రతా అనుమతి అవసరం.



"

**శాంతి బిల్లు ఆమోదం మన సాంకేతిక రంగానికి ఒక కీలకమైన పరివర్తనాత్మక ఘట్టం. దీని ఆమోదానికి మద్దతు ఇచ్చిన పార్లమెంటు సభ్యులకు కృతజ్ఞతలు. కృత్రిమ మేధస్సును సురక్షితంగా నిర్వహించడం నుండి హరిత ఉత్పాదకతను ప్రోత్సహించడం వరకు, ఈ బిల్లు దేశానికి, ప్రపంచానికి స్వచ్ఛమైన ఇంధన భవిష్యత్తు దిశగా నిర్ణయాత్మక ప్రేరణను అందిస్తుంది. ఇది ప్రైవేట్ రంగానికి, మన యువతకు కూడా అనేక అవకాశాలను కల్పిస్తుంది.**

**నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*

### పరిహారంలో ఎలాంటి తగ్గింపు ఉండదు

చిన్న పెట్టుబడిదారుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి బిల్లు గ్రేడెడ్ లయబిలిటీ పరిమితులను ఏర్పాటు చేస్తుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. బాధితులకు పరిహారంలో ఎలాంటి తగ్గింపు ఉండదు. ప్రమాదం వల్ల కలిగే నష్టం ఆపరేటర్ నిర్దేశించిన బాధ్యత పరిమితిని మించి ఉంటే, ప్రభుత్వం న్యూక్లియర్ లయబిలిటీ ఫండ్, అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా పూర్తి, ప్రభావవంతమైన పరిహారాన్ని అందిస్తుంది. ఇంకా, "అణు నష్టం" యొక్క నిర్వచనం పర్యావరణ నష్టాన్ని స్పష్టంగా చేర్చడానికి విస్తరించబడింది.

### జాతీయాభిమానం కోల్పోకుండా, జాతీయ ఆసక్తిని ప్రోత్సహిస్తూ...

భారతదేశం దేశ నిర్దిష్ట పరిస్థితులు, ప్రయోజనాలకు సంబంధించిన అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను మాత్రమే అవలంబిస్తుంది. ఈ ప్రక్రియలో, భారతదేశం యొక్క వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, జాతీయ ప్రయోజనాలు లేదా సాంప్రదాయ బలాలు ఏ విధంగానూ రాజీపడవు. శాంతి బిల్లు పౌర అణుశక్తి వినియోగానికి కచ్చితంగా పరిమితం చేయబడింది. యురేనియం సుసంపన్నత స్థాయిలు రియాక్టర్ అవసరాలకు పరిమితం చేయబడ్డాయి. ఇది ఏ విధంగానూ ఆయుధ-గ్రేడ్ కార్యకలాపాలకు సంబంధించినది కాదు. శాంతి బిల్లు, 2025,

## అపోహ వాస్తవం

**అపోహ: అణుశక్తి విద్యుత్తును ఖరీదైనదిగా చేస్తుంది.**

**వాస్తవం:** అణుశక్తి నమ్మకమైన 24x7 విద్యుత్తును అందిస్తుంది. ఇంధన ఖర్చులు స్థిరంగా ఉంటాయి.

- ప్లాంట్లు 60-80 సంవత్సరాలు పనిచేస్తాయి, అంటే విద్యుత్ బిల్లులు కాలక్రమేణా చౌకగా, స్థిరంగా మారతాయి.

**అపోహ: ఈ సంస్కరణ పెద్ద పారిశ్రామికవేత్తలకు మాత్రమే.**

**వాస్తవం:** శాంతి బిల్లు 2025 నుండి ఎంఎస్ఎంఈలకు, అంకుర సంస్థలకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది.

- వేలాది భాగాల సరఫరాలో పాల్గొనడం, ఏఐ, ఆరోగ్యం, కొత్త పదార్థాలలో ఆవిష్కరణ.
- పరిశోధన కోసం ఖరీదైన ప్లాంట్ల అవసరం లేదు.

**అపోహ: అణుశక్తి ప్రైవేటీకరించబడుతోంది.**

**వాస్తవం:** ప్రైవేటీకరణ కాదు! అణు ఇంధనంపై ప్రభుత్వ నియంత్రణ.

- ఖర్చు చేసిన ఇంధనం యొక్క భద్రత, భద్రత పర్యవేక్షణపై ప్రభుత్వం నియంత్రణను కొనసాగిస్తుంది.
- ప్రైవేట్ కంపెనీలు పెట్టుబడి, ఉపాధిని తెస్తాయి.

**అపోహ: అణుశక్తి భారతదేశ భవిష్యత్తుకు ముప్పు**

**వాస్తవం:** అణుశక్తి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. ఇది బొగ్గు, చమురుపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

- ఇది ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), కృత్రిమ మేధస్సు, గ్రీన్ హైడ్రోజన్ వంటి కొత్త రంగాల అభివృద్ధికి సహాయపడుతుంది.

**అపోహ: అణుశక్తి విద్యుత్ కోసం మాత్రమే**

**వాస్తవం:** క్యాన్సర్ చికిత్స, ఆహార భద్రత, స్వచ్ఛమైన తాగునీరు, వ్యవసాయ మెరుగుదలలలో కూడా అణు సాంకేతికతను ఉపయోగిస్తారు. కొత్త బిల్లుతో, అణుశక్తి విద్యుత్తును ఉత్పత్తి చేయడమే కాకుండా జీవితంలో విస్తృతమైన మార్పులను కూడా తెస్తుంది.

**అపోహ: ప్రైవేట్ కంపెనీలు భద్రత విషయంలో రాజీపడతాయి**

**వాస్తవం:** ప్రభుత్వ లైసెన్స్, భద్రతా క్లియరెన్స్, తప్పనిసరి బీమా లేకుండా ఏ ఆపరేటర్‌ను అనుమతించరు.

- నియమాలను ఉల్లంఘించినట్లయితే, ప్రభుత్వం ప్లాంట్‌ను మూసివేయవచ్చు లేదా నియంత్రణ తీసుకోవచ్చు. భద్రత విషయంలో రాజీపడదు.

> **మోదీ ప్రభుత్వ హయాంలో జరిగిన అతిపెద్ద శాస్త్రీయ సంస్కరణలలో ఒకటిగా శాంతి బిల్లు చరిత్రలో నిలిచిపోతుంది.**
>
> **డాక్టర్ జితేంద్ర సింగ్**
>
> *కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి*



అంతర్జాతీయ సహకారానికి కొత్త అవకాశాలను తెరుస్తుంది. అంతర్జాతీయ సహకారం అణు రియాక్టర్ల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది, అదే సమయంలో ఈ బిల్లు అణుశక్తిని శాంతియుత అవసరాల కోసం ఉపయోగించడంలో అంతర్జాతీయ సహకారానికి స్పష్టమైన నియంత్రణ చట్రాన్ని అందిస్తుంది.

భారతదేశాన్ని పరివర్తన చెందించడానికి అణుశక్తిని సుస్థిరంగా వినియోగించుకోవడం, అభివృద్ధి చేయడం గురించిన (శాంతి) బిల్లు, 2025, భారతదేశ అణుశక్తి ప్రయాణంలో తదుపరి దశ లక్ష్యాలను సాధించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. చట్టపరమైన అంశాలను ఆధునీకరించడం, సంస్థాగత పర్యవేక్షణను బలోపేతం చేయడం ద్వారా, ఇది మరింత సమర్థవంతమైన, దూరదృష్టి గల, వినూత్నమైన, సురక్షితమైన అణుశక్తి వ్యవస్థకు పునాది వేస్తుంది. ఈ బిల్లు 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే భారతదేశ అణుశక్తి మిషన్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తుంది. దేశం ఇంధన స్వావలంబన, సాంకేతిక పురోగతి వైపు పయనిస్తున్న తరుణంలో, ఈ చట్టం భారతదేశ అణుశక్తి, విస్తృత ఇంధన రంగాన్ని వేగవంతం చేయడంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుంది.

ప్రఖ్యాత శిల్పి రామ్ సుతార్ కన్నుమూత

# రాయిలో ప్రాణం పోసిన కళకు వీడ్కోలు



**జననం: 19 ఫిబ్రవరి 1925 | మరణం: 18 డిసెంబర్ 2025**

***గుజరాత్‌లో ఏర్పాటుచేసిన ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యతా విగ్రహ రూపశిల్పి, రూపకర్త, ప్రఖ్యాత శిల్పి రామ్ వంజీ సుతార్ 2025 డిసెంబర్ 18న పరమపదించారు. ఆయన కళ కేవలం రాయికి ఆకారం ఇవ్వడమే కాకుండా, అందులో ప్రాణం పోసింది. చారిత్రక శిల్పాల సృష్టికర్తగా పేరుగాంచిన ఆయన, అజంతా, ఎల్లోరా గుహల శిల్పాల పునరుద్ధరణలో కూడా కీలక పాత్ర పోషించారు. తన అసాధారణ సేవల ద్వారా ఆయన భారతదేశ కళా-సాంస్కృతిక వారసత్వాన్ని సమృద్ధిగా చేయడమే కాకుండా, భవిష్యత్ తరాలకు నిరంతరం ప్రేరణగా నిలిచారు...***

ముంబయిలోని జె.జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్‌లో బంగారు పతక విజేత అయిన రామ్ సుతార్ గారు, 1925లో మహారాష్ట్రలోని ధూలే జిల్లాలో జన్మించారు. ఆయన మరణంపై గౌరవ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా అనేక మంది ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన సేవలను స్మరించారు. రామ్ సుతార్ గారి మరణంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన విషాదాన్ని ఎక్స్ సామాజిక మాధ్యమంలో ప్రజలతో పంచుకున్నారు. "శ్రీ రామ్ సుతార్ జీ మరణం పట్ల తీవ్రంగా విచారం వ్యక్తం చేస్తున్నాను. ఆయన అసాధారణ శిల్పి. కేవడియాలోని ఐక్యతా విగ్రహం సహా భారతదేశానికి అనేక ప్రతీకాత్మక స్మారకాలను ఆయన కళ అందించింది. ఆయన కృతులు భారతదేశ చరిత్ర, సంస్కృతి, సమైక్యతా స్ఫూర్తిని శక్తివంతంగా ప్రతిబింబించే వ్యక్తీకరణలుగా ఎల్లప్పుడూ స్మరణీయంగా నిలిచిపోతాయి. తరతరాలపాటు జాతీయ గర్వాన్ని ఆయన అమరత్వం చేశారు. కళాకారులను, పౌరులను ఆయన నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అలాగే ఆయన అద్భుతమైన జీవితం, కృషి ద్వారా స్ఫూర్తి పొందిన వారందరికీ నా హృదయపూర్వక సంతాపం. ఓం శాంతి." అని ప్రధాని పేర్కొన్నారు

సుతార్ గారికి 1999లో పద్మశ్రీ, 2016లో పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. ఇటీవలి కాలంలో మహారాష్ట్రలో ఆ రాష్ట్ర అత్యున్నత గౌరవమైన మహారాష్ట్ర భూషణ్ పురస్కారంతో కూడా ఆయనను సత్కరించారు. పార్లమెంట్ భవన సముదాయంలో ధ్యానముద్రలో మహాత్మా గాంధీ విగ్రహం, గుర్రంపై ఛత్రపతి శివాజీ మహారాజ్ శిల్పం ఆయన అత్యుత్తమ నిర్మాణాల్లో ముఖ్యమైనవిగా నిలిచాయి. ఆయన మరణ సమయానికి వయస్సు 100 సంవత్సరాలు. భారతీయ కళా ప్రపంచానికి ఆయన మరణం పూడ్చలేని నష్టమని పేర్కొంటూ కేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షా అన్నారు. "దివంగత సుతార్ గారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక, ఈ దుఃఖాన్ని భరించేందుకు ఆయన కుటుంబ సభ్యులకు అభిమానులకు ధైర్యాన్ని ప్రసాదించుగాక." అని అమిత్ షా పేర్కొన్నారు.

